RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :202 బుధవారం , నవంబర్ 12, 2025, పేజీలు -20 వెల :5/-

# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

- పాడెమోసి ప్రేమ చాటుకున్న సిఎం రేవంత్
- హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్య అంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా
- పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి





**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్‌ఎఫ్‌సీ నగర్ లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలా పేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు -మిగతా2లో



# ఎర్రకోట పేలుడుతో భద్రతా సంస్థల అప్రమత్తం

**రైల్వే, ఎయిర్ పోర్టుల్లో భద్రత కట్టుదిట్టం క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీసులు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో బ్లాస్ట్ తర్వాత భద్రతా సంస్థలను అప్రమత్తం చేశారు. ఈ సంఘటన తర్వాత అన్ని సున్నితమైన ప్రాంతాల్లో అధికారులు నిఘా పెంచారు. ప్రధాన రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, బస్ టెర్మినల్స్ వద్ద ఢిల్లీ పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, కేంద్ర భద్రతా సంస్థలు భద్రతను కట్టుదిట్టం చేశాయి. అదనపు సిబ్బందిని మోహరించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా పరిశీలిస్తున్నారు. ప్రయాణికులను, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. రాజధానిలోని ప్రధాన రైల్వే స్టేషన్లు అయిన న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్, హజ్రత్ నిజాముద్దీన్ వద్ద అదనపు పోలీసు దళాలను మోహరించారు. -మిగతా2లో

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల బెదరింపులు

**మహిళ అని కూడా చూడకుండా హేళన**
**ఓటమి భయంతోనే ఆగడాలకు దిగారన్న సునీత**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్‌లో ఓటర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని బెదిరింపులకు దిగుతూ.. మాట వినకపోతే బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అభ్యర్థి అని చూడకుండా బూతులు మాట్లాడతారా అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న రౌడీయిజం భరించలేక మాగంటి సునీత ఉద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దని సూచించారు. విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని మాగంటి సునీత అన్నారు. స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లో తిరుగుతున్నారని తెలిపారు. సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మిగతా2లో

# సునీత వ్యాఖ్యలు సత్యదూరం

**సానుభూతి పొందే ప్రయత్నం తిప్పికొట్టిన మంత్రి పొన్నం**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రశాంతంగా కొనసాగింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 40.20 శాతం నమోదయ్యింది. తమను పోలింగ్ స్టేషన్ల దగ్గరకు రాకుండా అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ఈ క్రమంలో సునీత వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయ సానుభూతి ప్రకటనలు కురిపిస్తున్నారని అన్నారు. సునీత వ్యాఖ్యలు ఎన్నికల కోడ్ ఉల్లంగించినట్లేనని అన్నారు పొన్నం. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు పొన్నం. ప్రజలు తమ ఇష్టానుసారం ఓటు వేసే హక్కు ఉందని.. పోలింగ్ టైంలో స్థానికేతర నేతలు ఉంటే -మిగతా2లో

## 2 సందర్శకులకు ఎర్రకోట మూసివేత

**వెల్లడించిన ఆర్కియాలజీ శాఖ**

## 2 డాక్టర్ ఉమర్ సూత్రధారిగా గుర్తింపు

**పేలుడులో అమోనియం నైట్రేట్ వాడినట్లు అనుమానం**
**ఎలా పేల్చాడన్న దానిపై ఆరా తీస్తున్న భద్రతా బలగాలు**

# నిందితులను కఠినంగా శిక్షస్తాం

**దర్యాప్తు సంస్థలు వేగంగా పనిచేస్తున్నాయి కేంద్ర రక్షనమంత్రి రాజ్‌నాత్ సింగ్ వెల్లడి**




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఢిల్లీలోని ఎర్రకోట కారు పేలుడు ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. పేలుడు ఘటనపై భద్రతా, దర్యాప్తు సంస్థలు సమగ్ర విచారణ చేస్తున్నాయని, నిందితులను కఠినంగా శిక్షిస్తాం అని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. ఈ చర్యను శాంతికి భంగం కలిగించే పిరికి ప్రయత్నంగా పేర్కొన్నారు. ఢిల్లీలో మంగళవారంమీడియా సమావేశంలో రక్షణ శాఖ మంత్రి మాట్లాడారు. 'ఎర్రకోట కారు పేలుడు ఘటనపై దేశంలోని భద్రతా, దర్యాప్తు సంస్థలు -మిగతా2లో

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్




- సాయంత్రం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదు
- క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం
- షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి
- పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ పక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు.దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. -మిగతా2లో

## బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్

**సిట్ విచారణకు హాజరైన విజయ్ దేవరకొండ**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ కేసులో నటుడు విజయ్‌దేవరకొండ సీఐడీ సిట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విజయ్ దేవరకొండను గంటకుపైగా సిట్ అధికారులు ప్రశ్నించారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న పారితోషికం,కమీషన్లపై ఆరా తీసినట్టు -మిగతా2లో

## బాంబు దాడి నిందితులను వదలబోం

**-భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక**
**-బాధాతప్త హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ -మిగతా2లో




# రాజేంద్రనగర్‌లో మొయినుద్దీన అరెస్ట్

**విషప్రయోగంతో ప్రజలను మట్టుపెట్టాలని కుట్ర**
**భారీస్థాయిలో రేసిన్ విషం తయారు చేసినట్లు గుర్తింపు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అరెస్టైన ఉగ్రవాది డాక్టర్ మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గుజరాత్ ఏటీఎస్ బృందం రాజేంద్రనగర్ ప్రాంతంలో సయ్యద్ మొయినుద్దీన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో కీలక సమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, మొయినుద్దీన్ భారీ స్థాయిలో విషప్రయోగం చేసి చంపాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. అతను రెసిన్ అనే ప్రాణాంతక రసాయనాన్ని తయారు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషాన్ని దేవాలయాల నీటి ట్యాంకుల్లో, పబ్లిక్ వాటర్ ట్యాంక్‌లో కలిపి పెద్ద ఎత్తున ప్రజలను చంపాలని కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. మొయినుద్దీన్ నుంచి రెసిన్ తయారీలో ఉపయోగించే పలు రసాయన పదార్థాలనుగుజరాత్ ఏటీఎస్ స్వాధీనం చేసుకుంది. మొయినుద్దీన్ పాకిస్తాన్ నుంచి 2లో

# సునీత వ్యాఖ్యలు సత్యదూరం

**-మొదటిపేజీ తరువాయి:** పోలింగ్ టైంలో స్థానికేతర నేతలు ఉంటే కేసు పెట్టాలని అన్నారు. అయితే.. ఉదయం పోలింగ్ కాస్త నెమ్మదిగా జరిగినా.. గంట గంటకి నెమ్మదిగా ఓటింగ్ శాతం పెరుగుతోంది. మధ్యాహ్నం వచ్చే వరకు పోలింగ్ శాతం క్రమంగా పెరుగుతోంది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి వరకు 40.20 శాతం పోలింగ్ నమోదయ్యింది. చివరి రెండు గంటల్లో సాయంత్రం 4 నుంచి 6 వరకు పోలింగ్ శాతం పెరుగుతుందని అధికారుల అంచనా వేస్తున్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరుగుతోంది. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉండగా.. 58 మంది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. జూబ్లీహిల్స్ లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల బెదరింపులు

**-మొదటిపేజీ తరువాయి:** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు జూబ్లీహిల్స్‌లో ఏం పని అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరగాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ ఏజెంట్లు కూర్చుంటే వాళ్లను కూర్చోనివ్వడం లేదని తెలిపారు.పోలింగ్ బూతుల్లోని టేబుళ్లను బయట పడేస్తున్నారని తెలిపారు. పోలీసులు వారి దగ్గరి టేబుల్స్, చైర్లు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు. బిర్యానీల్లో డబ్బులు పెట్టి ఓటర్లకు ఇస్తున్నారని చెప్పారు. బిర్యానీ ప్యాకెట్లను చూసి కూడా పోలీసులు వదిలేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు వీల్‌చైర్స్ కూడా సరిపడేంతగా పెట్టలేదని తెలిపారు. రజియా అనే అమ్మాయి ఇంటికి వెళ్లి దాడులకు దిగుతున్నారని అన్నారు. ఓటింగ్‌కు ఇంకా నాలుగు గంటల సమయం ఉండగా.. దయచేసి ప్రజలంతా బయటకొచ్చి ఓట్లు వేయాలని మాగంటి సునీత కోరారు. జూబ్లీహిల్స్ ఓటర్లు చైతన్యం ప్రదర్శించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని రౌడీరాజ్యంగా మార్చేశారని తెలిపారు. నవీన్ యాదవ్ మనుషులు వచ్చి రేపు నీ సంగతి చెప్తానని నన్నే బెదిరించారని పేర్కొన్నారు. ఇలాంటి రౌడీ రాజ్యాన్ని అడ్డుకోవాలంటే కేసీఆర్ పార్టీని గెలిపించాలని కోరారు. నా భర్త మాగంటి గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశాడు.. కానీ ఇంత దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని సునీత అన్నారు. 13వ తేదీవరకు ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి.. 14వ తేదీ తర్వాత నేను గెలిచాక అందరి సంగతి చెబుతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# సందర్శకులకు ఎర్రకోట మూసివేత

**-మొదటిపేజీ తరువాయి:** దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఎర్రకోట సమీపంలో సోమవారం రాత్రి ఏడు గంటలకు కారు పేలుడు ఘటన నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేశారు. రాబోయే మూడు రోజుల పాటు సందర్శకులకు ఎర్రకోట బంద్ ఉంటుందని అధికారులు చెప్పారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా దీనిపై ప్రకటన చేసింది. కారు బాంబు పేలుడు జరిగిన ప్రదేశంలో ప్రస్తుతం ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. అయితే ప్రజలు భారీ స్థాయిలో గుమ్మికూడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రకటించింది. కారు పేలుడుకు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు లింకు ఉన్నట్లు ప్రాథమిక విచారణ ద్వారా వెల్లడవుతున్నది. పేలడు కోసం డిటోనేటర్లు వాడినట్లు అనుమానిస్తున్నారు. అమోనియం నైట్రేట్ రసాయనం వాడి ఉంటారని భావిస్తున్నారు. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ మహమ్మద్ పేలుడుకు ముందు తన కారును ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో సుమారు మూడు గంటల పాటు పార్కింగ్ చేశాడు. పేలుడు విచారణ చేపడుతున్న పోలీసులు.. పుల్వామాలో ఉన్న డాక్టర్ ఉమర్ ఫ్యామిలీని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో లింకున్న నలుగుర్ని ఇప్పటి వరకు అరెస్టు చేశారు. రెడ్‌ఫోర్ట్ మెట్రో స్టేషన్‌ను కూడా మూసివేశారు.

# డాక్టర్ ఉమర్ సూత్రధారిగా గుర్తింపు

**-మొదటిపేజీ తరువాయి:** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటనకు చెందిన దర్యాప్తు కొనసాగుతున్నది. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ ఎలా ఆ కారును పేల్చి ఉంటాడని ఆరా తీస్తున్నారు. అయితే అమోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్‌ను వాడడం వల్లే భారీ స్థాయిలో పేలుడు జరిగినట్లు అంచనా వేస్తున్నారు. హై ఇంటెన్సిటీ బ్లాస్ట్‌కు ఏఎన్ఎఫ్‌వోనే కారణం కావొచ్చు అని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే పేలుడు ఘటన జరిగిన సమీపంలో అమోనియం నైట్రేట్ ఆనవాళ్లను ఫోరెన్సిక్ అధికారులు గుర్తించారు. ఫిదాయిన్ తరహాలో ఆత్మహుతి దాడికి పాల్పడ్డాడు. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌లో డాక్టర్ ఉమర్ పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆ సిటీలోని పలు ప్రదేశాల నుంచి సుమారు 2900 కేజీల ఆర్డీఎక్స్‌ను సోమవారం రికవరీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎర్రకోట్ సమీపంలో కారు పేలిన సమయంలో.. దాంట్లో ఉమర్ ఒక్కడే ఉన్నట్లు క్లారిటీ ఇచ్చారు. అమోనియం నైట్రేట్ చాలా శక్తివంతమైన పేలుడు పదార్థం. దీన్ని సాధారణంగా పరిశ్రమ పేలుళ్లకు వినియోగిస్తుంటారు. గతంలో ఉగ్రవాదులు పలుమార్లు ఈ రసాయనాన్ని వాడారు. ఐఈడీల్లో దీన్ని వినియోగించినట్లు తెలుస్తున్నది. శక్తివంతమైన పేలుడు ధాటికి పలు మీటర్ల దూరంలో ఉన్న వాహనాల అద్దాలు కూడా పగిలిపోయాయి. చాలా దూరంలో ఉన్న బిల్డింగ్‌ల్లోనూ ఆ శబ్దం వినిపించింది. టెర్రర్ మాడ్యూల్‌తో లింకున్న ఇద్దరు డాక్టర్లను పట్టుకోవడంతో.. భయాందోళనకు గురైన డాక్టర్ ఉమర్ ఈ పేలుడుకు పాల్పడి ఉంటాడని అంచనా వేస్తున్నారు.

# బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్

**-మొదటిపేజీ తరువాయి:** విచారణ అనంతరం సీఐడీ కార్యాలయం వెనుకగేటు నుంచి విజయ్ దేవరకొండ వెళ్లిపోయారు. విచారణకు హాజరు కావాలని విజయ్ దేవరకొండతో పాటు నటుడు ప్రకాశ్‌రాజ్‌కు కూడా సీఐడీ సిట్ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

# రాజేంద్రనగర్‌లో మొయినుద్దీన్ అరెస్ట్

**-మొదటిపేజీ తరువాయి:** మొయినుద్దీన్ పాకిస్తాన్ నుంచి వచ్చిన హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ విషాన్ని తయారు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దానికి సంబంధించిన డిజిటల్ ఆధారాలు కూడా లభించినట్లు అధికారులు తెలిపారు. సయ్యద్ మొయినుద్దీన్ చైనాలో ఓఃః÷ూ పూర్తి చేసి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి, ఆన్‌లైన్ ట్రీట్‌మెంట్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్నాడు. అతనితో పాటు గుజరాత్ ఏటీఎస్ నలుగురిని అరెస్ట్ చేసింది. మోయినుద్దీన్ నుండి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ప్రత్యేక బృందం విచారణ జరుపుతోంది.

# అశ్రునయనాల మధ్య అందెశ్రీ అంత్యక్రియలు

**-మొదటిపేజీ తరువాయి:** అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# ఎర్రకోట పేలుడుతో భద్రతా సంస్థల అప్రమత్తం

**-మొదటిపేజీ తరువాయి:** ఏదైనా సంఘటన జరిగితే ఎదుర్కొనేందుకు భద్రతా సంస్థలన్నీ అప్రమత్తంగా ఉన్నాయి. కశ్మీర్ గేట్, సారాయ్ కాలే ఖాన్, ఆనంద్ విహార్ ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్స్ వద్ద తనిఖీలను కఠినతరం చేశారు. పోలీసు బృందాలు నిరంతరం ప్రయాణికులను పర్యవేక్షిస్తూ వాహనాల తనిఖీని చేస్తున్నాయి. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే గుర్తించడానికి బస్ టెర్మినల్స్ ఎంట్రీ, ఎగ్జిట్ల వద్ద బాంబు నిర్వీర్య బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను మోహరించారు. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీ, ఓల్డ్ ఢిల్లీ, ఆనంద్ విహార్ టెర్మినల్, హజ్రత్ నిజాముద్దీన్, సారాయ్ రోహిల్లాతో సహా అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు ఉత్తర రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ హిమాన్షు శేఖర్ తెలిపారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, పీఆర్‌పీ అదనపు బృందాలను మోహరించినట్లు పేర్కొన్నారు. ప్లాట్‌ఫారమ్‌లు, స్టేషన్ ఆవరణ, ప్రవేశ ద్వారాలపై తనిఖీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్నారు. మెటల్ డిటెక్టర్లు, బ్యాగేజ్ స్కానర్లతో సోదాలు చేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లలో ఏదైనా అలసత్వాన్ని సహించబోమని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. అయితే, రైల్వేస్టేషన్‌కు వెళ్తున్న సమయంలో వెంట గుర్తింపు కార్డును తీసుకెళ్లాలని.. లేకపోతే ఇబ్బందులు పడే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

**-మొదటిపేజీ తరువాయి:** కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్లు హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్-లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్-లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్లు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిందితులను కఠినంగా శిక్షస్తాం

**-మొదటిపేజీ తరువాయి:** 'ఎర్రకోట కారు పేలుడు ఘటనపై దేశంలోని భద్రతా, దర్యాప్తు సంస్థలు సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నాయి. దర్యాప్తు వివరాలు త్వరలోనే వెల్లడిస్తాము. నా దేశ ప్రజలకు హామీ ఇస్తున్నా.. ఎట్టి పరిస్థితుల్లోనూ పేలుడుకు బాధ్యులను వదిలిపెట్టం. నిందితులను కఠినంగా శిక్షిస్తాం. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది' అని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీతో సహా పలు ఏజెన్సీలు దర్యాప్తులో భాగం కానున్నాయి. దిల్లీ పేలుడు ఘటనపై దేశంలోని దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయని.. త్వరలో ప్రమాదానికి సంబంధించిన వివరాలు వెల్లడిస్తామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. దాడికి కారణమైనవారిని వదిలిపెట్టమని.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఇదిలా ఉంటే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మంగళవారం కీలక సమావేశం జరుగుతోంది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఈ భేటీ ప్రారంభమైంది. హోం కార్యదర్శి గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, జాతీయ దర్యాప్తు సంస్థ డైరెక్టర్ జనరల్, ఢిల్లీ పోలీస్ కమిషనర్, ఇతర సీనియర్ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమ్మూ కాశ్మీర్ డీజీపీ, కేంద్ర పాలిత ప్రాంతం ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఢిల్లీ పేలుడిపై ప్రాథమికంగా అందిన సమాచారం, ఉగ్ర సంస్థల ప్రమేయం, భారీ కుట్రపై సమీక్షిస్తున్నారు.

# బాంబు దాడి నిందితులను వదలబోం

**-మొదటిపేజీ తరువాయి:** దిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# నార్త్ ఈస్ట్ కనెక్ట్ ప్రోగ్రామ్

**ఐమాక్స్‌లో చిత్రాల ప్రదర్శన**

**స్పెషల్ కమిషనర్ ప్రియాంక**

**హైదరాబాద్,నవంబర్11:** నార్త్ ఈస్ట్ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నెల 21,22 తేదీల్లో ఐమాక్స్ థియేటర్ లోని స్క్రీన్ -4, స్క్రీన్ -5 లలో పలు భాషల సినిమాలను ప్రదర్శించనున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 8 సినిమాలతో పాటు 4 తెలుగు సినిమాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఆయా సినిమాల దర్శకులు, ఇతర ప్రముఖులు ఈ ఉత్సవాల్లో పాల్గొననున్నారు. ఐమాక్స్ థియేటర్ ను మంగళవారం స్పెషల్ కమిషనర్ సందర్శించారు. సినిమాల ప్రదర్శనకు, ఆహ్వానితులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకి, థియేటర్ నిర్వాహకులకు సూచించారు. వివిధ వేదికలపై ఐటి, కల్చర్ ప్రోగ్రామ్‌ల తో పాటు సినిమాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఫిలం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో సినిమాలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, రాధా కిషన్, ఉప సంచాలకులు యాసా వెంకటేశ్వర్లు, థియేటర్ జనరల్ మేనేజర్ వెంకట ప్రసాద్, ప్రతినిధి రఘురామ్, ఐఈక్ష ప్రతినిధి సంజయ్, మాచిరాజు సాయి ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.1లక్ష విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**నర్సంపేట నవంబర్ 11 తెలంగాణ పత్రిక**

నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల సాయి కుమార్ అనారోగ్యానికి గురై ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు.అందుకు గాను ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం పథకం ద్వారా సహాయం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రూ.1లక్ష మంజూరు అయ్యింది. కాగా ఎమ్మెల్యే ఆదేశాల



మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో బాధితులు సాయి కుమార్,మొగిలికి రూ.1 లక్ష విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషబోయిన పాపయ్య,మాజీ సర్పంచ్ భాషబోయిన రవి,మాజీ ఉప సర్పంచ్ భాషబోయిన శ్రీను,నాయకులు ఏడేళ్ళి రాజిరెడ్డి,పెద్ది మైపాల్ రెడ్డి,భూషబోయిన కోటి,సల్వాల శ్రీను, ఎగ్గె రమేష్,భాషబోయిన రాజాలు,సింగబోయిన రాజు,పాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు రాయికోడ్ గ్రామంలో పిఆర్ఎ కార్యక్రమం నిర్వహించారు

**జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 11(తెలంగాణ పత్రిక)**

తమ పాఠ్య ప్రణాళికలో భాగంగా గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం (రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రామ్- రావెప్) కింద మల్లారెడ్డి యూనివర్సిటీ హైదరాబాద్‌కు చెందిన నాలుగో సంవత్సరం బి.ఎస్.సి (వ్యవసాయం) విద్యార్థులు సంగారెడ్డి జిల్లా రాయికోడ్ గ్రామంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైసల్- (పిఆర్ఎ) కార్యక్రమం జహీరాబాద్‌లోని డిడిఎస్ కెవికె (దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ- కృషి విజ్ఞాన కేంద్రం) సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. గ్రామీణ వ్యవసాయ వ్యవస్థలు సమస్యలు, అలాగే ప్రజలతో కలిసి పరిష్కార మార్గాలను గుర్తించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డా. పి. సాయి ప్రియాంక (గ్రామీణాభివృద్ధి మరియు వ్యవసాయ విస్తరణ విభాగం) మార్గదర్శకత్వంలో 11 మంది విద్యార్థుల బృందం టి. విష్ణు వర్ధన్, కె. అక్షిత్, పి. యువరాజ్,యన్. ప్రణయ్ కుమార్ ,యం.భాను చందర్, జి. వరుణ్, జి. ధనుష్, ఎం.డి. అనీఫ్, జి. ప్రసన్న, భువన్, అశ్వంత్ పాల్గొన్నారు. ప్రతి విద్యార్థికి ఒక గ్రామ రైతును కేటాయించి, ఆయనతో కలిసి క్షేత్ర పరిస్థితులను పరిశీలించడం, సమస్యలను గుర్తించడం, స్థానిక



పరిష్కారాలను అన్వేషించడం జరిగింది. రోజంతా సాగిన ఈ పిఆర్ఎ కార్యక్రమంలో విద్యార్థులు వనరుల మ్యాపింగ్, సామాజిక మ్యాపింగ్, సమస్య చెట్టు విశ్లేషణ, వెన్ డయాగ్రామ్‌లు, పై చార్ట్‌లు, సీజనల్ క్రాపింగ్ చార్ట్‌లు, సమస్యల ర్యాంకింగ్ వంటి అనేక వ్యాయామాలు నిర్వహించారు. ఈ పద్ధతుల ద్వారా గ్రామంలోని సామాజిక-ఆర్థిక పరిస్థితులు, పర్యావరణ అంశాలు, రైతుల జీవన విధానాలపై లోతైన అవగాహన సాధించారు. రాయికోడ్ గ్రామ రైతులు సైతం చురుకుగా పాల్గొని వాతావరణ మార్పులు, నేల ఆరోగ్యం, పురుగుల సమస్యలు, మరియు పెరుగుతున్న ఇన్‌పుట్ వ్యయాల గురించి తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ చర్చల ద్వారా విద్యార్థులు గ్రామీణ వ్యవసాయంలోని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకున్నారు మరియు ఉత్పాదకత, స్థిరత్వం పెంపుదలకు వ్యూహాలను గుర్తించారు. డా. పి. సాయి ప్రియాంక, ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు: “ఈ పిఆర్ఎ కార్యక్రమం విద్యార్థులకు గ్రామీణ వాస్తవాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడంతో పాటు రైతులను వారి స్వీయాభివృద్ధిలో భాగస్వాములుగా మార్చడం లక్ష్యం. ఇది విద్యా వ్యవస్థ మరియు గ్రామ స్థాయి అనుభవాల మధ్య ఉన్న ఖాళీని పూరిస్తుంది” అని చెప్పారు రైతులతో నేరుగా మాట్లాడటం ఒక విలువైన అనుభవం వినడం నేర్చుకోవడం, కలిసి పనిచేయడం ఎంత ముఖ్యమో మేము తెలుసుకున్నాము అని విద్యార్థి ప్రతినిధి టి విష్ణు వర్ధన్ తెలిపారు యువకులు మాతో నేర్చుకోవడానికి వస్తే మాకు గౌరవంగా ఉంటుంది. ఇలాంటి కార్యక్రమాలు విశ్వవిద్యాలయాలు మరియు గ్రామాల మధ్య బలమైన అనుబంధాన్ని సృష్టిస్తాయి అని స్థానిక రైతు రాచయ్య స్వామి అన్నారు. పిఆర్ఎ కార్యక్రమం చివరగా విద్యార్థులు తమ పరిశీలనలను ప్రదర్శించి భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం నీటి నిర్వహణ పంట వైవిధ్యంపై రైతుల శిక్షణ కార్యక్రమాలను ప్రణాళిక చేయడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి.

# భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి జయంతి

**-సందర్భంగా మంగళవారం సంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు**

**సంగారెడ్డి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక్) (ప్రతినిధి)**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ మాధురి హాజరై, మౌలానా ఆజాద్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ... భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు ,మహా విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 11 ను జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు.







మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మాత్రమే కాకుండా విద్యారంగ అభివృద్ధికి కూడా విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన దూరదృష్టి ఫలితంగానే భారతదేశంలో విద్యా విస్తరణకు పునాదులు వేశారని, దేశ యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి విశాలాక్షి, డి.ఆర్.ఓ పద్మజ రాణి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్,లు కలెక్టరేట్ సిబ్బంది, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాస్ బిన్ జబల్ పాఠశాల లో ఉర్దూ ప్రపంచం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

**తెలంగాణ దినపత్రిక : నవంబర్ 11.**

బోధన్ పట్టణంలో విద్యార్థుల పనితీరును ప్రసగిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉర్దూ ఫ్యాకల్టీ లెక్చరర్ ఎండి ముదస్సి రోద్దీన్ మాట్లాడుతూ ఉర్దూ కేవలం భాష మాత్రమే కాదు సంస్కృతి నైతికతకు ప్రతీక అన్నారు. విద్యార్థుల సమక్షంలో ఉర్దూ పండితులు ఉర్దూ భాష యొక్క ప్రాధాన్యత ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియజేసి పాఠశాలలో ప్రపంచ ఉర్దూ దినోత్సవ ఘనంగా నిర్వహించారు.. నవంబర్ 9వ తేదీన ఉర్దూ కవి డాక్టర్ అల్లామా గారి జయంతి సందర్భంగా బోధన్ లో మాస్ బీన్ జబల్ పాఠశాల విద్యార్థుల ఉర్దూ కవిత్వాలు ఉపన్యాసాల్లో



పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ఉర్దూ భాషపై ఉన్న ప్రతిభను గుర్తించినారు. ఉర్దూ దినోత్సవ వేడుకలోముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉర్దూ ఫ్యాకల్టీ ఎండి ముదస్సిర్ సార్ చేతులు మీదగా ప్రతిభగల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉర్దూ యొక్క చరిత్రక ప్రాముఖ్యత , సాహిత్య సేవలు భారతీయ నాగరికతతో దానిలో లోతైన సంబంధాలను వెలుగులోకి తేవాలా అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ బీన్ జబల్ స్కూల్ కరస్పాండెంట్ మౌలానా అబ్దుల్ హమీద్ సార్ మరియు వైస్ ప్రిన్సిపాల్ అజ్మల్ అహ్మద్,హాఫిజ్ అహ్మద్ ,ముఫ్తి జునేత్ హాఫిజ్ హామజా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోకస్ మన్నూర్ జడ్పీస్ స్కూల్ విద్యార్థులకు సిపిర్ అవగాహన సదస్సు కార్యక్రమం

**-ఇచ్చోడ పీహెచ్ డా. కిరణ్ కుమార్**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 11 :-**

ఇచ్చోడా మండలం లోని ప్రాథమిక విద్యార్థులకు ఆరోగ్య కేంద్రం వైద్యుల డా. కిరణ్ కుమార్ ఆదేశాలతో మంగళవారం రోజునా.. కోకస్ మన్నూర్ గ్రామం లోని జడ్పీస్ స్కూల్ లో సిపిర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అలాగే కార్డీఓ పుల్మనరీ రెసుసైటేషన్, రెస్క్యూ బ్రీతింగ్ (సిపిర్)ను ఏ విధంగా చేయాలో చేసి చూపించడం జరిగింది గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి చాలామంది గుండె జబ్బులు బారిన పడుతున్నారు మరియు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన వారికి సిపిఆర్



చాలా కీలకంగా ఉంటుంది సిపిఆర్ చేసినట్లయితే అటువంటి వారు తొందరగా కోలుకుని అవకాశం ఉంటుందని మరియు మెడికల్ హెల్త్ కంప్లీట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇచ్చోడ పీహెచ్(కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్) బ్రహ్మానంద రెడ్డి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాథోడ్



కైలాస్, (హెల్త్ అసిస్టెంట్) తులసి, అహల్య దేవి ( ఏఎన్ఎం) మరియు ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి..తోటి ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,ఆశ కార్యకర్త విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ. వ్యక్తి మృతి



**కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 11**

కథలాపూర్ మండలం పోశానిపేట లో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన ఘటన పోసానిపేట గ్రామ శివారులో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన జవిడి రఘుపతి రెడ్డి (35) అనే యువకుడు తండ్రియాలలో గల ఓ పెట్రోల్ బంక్ లో పెట్రోల్ ఫిల్ చేసుకొని పోసానిపేట గ్రామం వైపున వెళ్తున్నాడు అదే సమయంలో కోరుట్ల నుండి అతివేగంతో వస్తున్న లారీ గుజరాత్ నుండి విజయవాడ వెళ్తున్న క్రమంలో బైక్ ను ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో జవిడి రఘుపతి రెడ్డి అనే యువకుడు స్పాట్లోనే మృతి చెందాడు మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు మృతుడిది చిన్న వయసు కావడంతో పరిసర ప్రాంతాల్లో బంధువుల నూతనలతో మిన్నంటాయి ప్రమాద స్థలానికి చేరుకున్న ఎస్ఐ నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారుం

## శాంతి భద్రతల పరిరక్షణకు జగిత్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు

**-హై అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తనిఖీలకు ఆదేశించిన ఎస్పీ అశోక్ కుమార్.**



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 11**

జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు,పోలీసు జగిలాలు, బాంబ్ డిస్పోజల్ టీం తో ప్రత్యేక తనిఖీలు.ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లు, జన సమూహం ఎక్కువగా ఉండే పరిసరాల్లో బాంబ్ స్క్వాడ్,పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు నిర్వహించారు ఈ తనిఖీలో భాగంగా అనుమానాస్పద వస్తువులు, ప్యాకేజీలు, సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ లు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మట్లాడుతూ ప్రజల సహకారంతోనే భద్రతా చర్యలు సమర్థవంతంగా కొనసాగుతాయని అన్నారు. హై అలర్ట్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు కనిపించిన సందర్భంలో వెంటనే సమీప పోలీస్ స్టేషన్,లేదా 100 నెంబర్ కి కు సమాచారం అందించాలి అన జిల్లా పోలీస్ శాఖ నిరంతరం ప్రజల రక్షణలో తగిన చర్యలు తీసుకుంటుంది, అని తెలిపారు.

## రోడ్డుపై చెట్లు - ప్రజల ప్రాణాలకు ముప్పు



**ఇల్లంతకుంట, నవంబర్ 11 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండల పరిధిలోని ప్రధాన రహదారుల ఇరువైపులా చెట్లు అధికంగా పెరిగి వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా మూల మలుపుల వద్ద చెట్ల కొమ్మలు రహదారి మధ్యవరకు వాలి ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించడం కష్టమవుతోంది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని స్థానికులు పేర్కొన్నారు. అధికారులు తక్షణమే స్పందించి చెట్ల కొమ్మలను కత్తిరించి రహదారులను సురక్షితంగా మార్చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ం

## తెలంగాణ ఉద్యమకారుడు గుమ్మడి సతీష్ అన్న గారికి జన్మదిన శుభాకాంక్షలు.

**((తెలంగాణ దిన పత్రిక రైకోడు మండల్ :నవంబర్ 11న్యూస్ ప్రతినిధి:))**



తెలంగాణ ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన రైకోడ్ మండలానికి చెందిన గుమ్మడి సతీష్ అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన BRS కార్యకర్తలు. మిత్రులు

## "ప్రజా ఆణిముత్యానికి తెలుగు టీచర్ శైలజ నివాళి"

(తెలంగాణ పత్రిక నవంబర్ 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



పలుగు పారలు పట్టి త్రవ్వి తీసిన నీ అక్షరాలు, ఉద్యమానికి ఊపిరి పోసిన నీ స్వరాలు ఒకనాటి పశువుల కాపరి నుంచి సమాజ మార్పు కోసం కలం పట్టిన ఆశు కవి వరకు అందె శ్రీ ప్రయాణం ఒక ప్రేరణాత్మక గాథ. సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఆ స్వరాలు, ఆ పదాలు మా గుండెల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. జోహార్ అందె శ్రీ జోహార్ జోహార్ జై తెలంగాణ

## మృతుల కుటుంబాలకు మంత్రి పొంగులేటి ప్రగాఢ సంతాపం

(తెలంగాణ పత్రిక నవంబర్ 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



కూసుమంచి మండలంలోని మంగళ్‌తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు బానోత్ మంగ్య నాయక్, ధర్మతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు ధరావత్ రామోజీ నాయక్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. వారి మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఓ ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. పార్టీ తరపున తన తరపున మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన టి.జి.ఐ. ఐ సి చైర్పర్సన్ నిర్మలారెడ్డి



సంగారెడ్డి నవంబర్ 11(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ మైదానంలో టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి మంగళవారం క్రికెట్ పోటీలను ప్రారంభించారు. యువకులకు క్రీడలతో పాటు చదువు కూడా చాలా ముఖ్యమని మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని ఆమె తెలిపారు. యువకులు మాత్రం క్రీడల్లో జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎదుగుదల ప్రాధాన్యత సంపాదించుకోవాలని ఆమె తెలిపారు చదువు ఒకటే కాకుండా క్రీడల్లో కూడా ముందంజలో ఉండాలని ఆమె తెలిపారు ఎప్పటికైనా క్రీడల్లో యువకులు రాణించవలసిన అవసరం ఉంటుందని ఆమె తెలిపారు. ఆరోగ్యం ఒక రకంగా హానికరం కాకుండా ఉంటుంది కాబట్టి అలాగే ఈ యొక్క క్రీడలు అనేటివి మగవారికి గాని ఆడపిల్లల గాని యువకుల్లో క్రీడలు తప్పనిసరి అవసరమని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తో పాజి అనంత కిషన్, తెలంగాణ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ, సందీప్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్లను సీజ్ చేసిన బోధన్ తాసిల్దార్ విటల్

తెలంగాణ పత్రిక. బోధన్. నవంబర్ 11.





నిజాంబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని బోధన్ మండలం రాంపూర్ శివారు నుండి అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లను పట్టుకున్న బోధన్ రెవెన్యూ శాఖ అధికారులు. బోధ నెంబరు విట్టల్ ఆదేశాల అనుసారంగా రెవిన్యూ.సిబ్బంది తనిఖీ నిర్వహించగా తనిఖీలో భాగంగా రెండు టిప్పర్లకు ఎలాంటి వే బిల్లు మరియు ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్లను స్వాధీనం చేసుకుని బోధన్ తాసిల్దార్ కార్యాలయానికి తరలించి వాహనల ను సీజ్ చేసినట్లు ఎమ్మార్వో తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ మొరంరవాణా చేస్తున్న డ్రైవర్ పై మరియు కఠినమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ విట్టల్ హెచ్చరించారు

## తెలంగాణలో తెలుగుదేశంపార్టీ పూర్వ వైభవానికి వనమా వాసు కృషీ

-పార్టీని ముందుకు నడిపించే దిశగా విరాళం అందించిన ఖమ్మం జిల్లా టీడీపీ నేత

-రాష్ట్రంలో పార్టీ అభివృద్ధి చెందాలని తెలుగు తమ్ముళ్ళ ఎదురు చూపులు

(తెలంగాణ పత్రిక నవంబర్ 11 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)



ఖమ్మం జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు వనమా వాసు సోమవారం హైదరాబాద్ లో తెలుగుదేశంపార్టీ తెలంగాణ రాష్ట్ర మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి- పొలిట్ బ్యూరో సభ్యులు, బక్కని నరసింహులు ని మర్యాదపూర్వకంగా కలిసి, రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశంపార్టీని అభివృద్ధి పథంలోకి తీసుకు రావాలని, పార్టీ ఆర్థిక అవసరాల కోసం తన వంతు సాయంగా పార్టీ ఫండ్ గా లక్ష రూపాయలు, స్వయంగా అందజేశారు, పార్టీ అభివృద్ధి తోడ్పాటు కి తెలంగాణ రాష్ట్ర టిడిపి క్యాడర్ నడుం బిగించాలని హితవు పలికారు.

# పేదలకు ఆరోగ్య భరోసా!

-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చొరవ : 83 మందికి రూ. 29 లక్షల సహాయం

(తెలంగాణ పత్రిక నవంబర్ 11 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)



ఖమ్మం : పేద ప్రజల కష్టాలను తీర్చడమే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని నమ్ముతూ..తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వైద్య సహాయం అవసరమైన లబ్ధిదారుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను వేగవంతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి కృషితో పాలేరు నియోజకవర్గానికి ప్రతి నెలా దాదాపు రూ. 1 కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. ఈ నిధులతో నెలకు 400 మందికి పైగా లబ్ధి పొందుతున్నారని వెల్లడించారు. తాజా పంపిణీలో 83 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 29 లక్షల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న పేద ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అందించిన ఈ సహకారం ఎంతో గొప్పదని కృతజ్ఞతలు తెలిపారు.

## సోమేశ్వర దేవాలయంలో టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి ఆధ్వర్యంలో పూజలు

తెలంగాణ పత్రిక నవంబర్ 11 .



సంగారెడ్డి పట్టణం మహబూబ్ సాగర్ చెరువు సమీపంలోని సోమేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్టాపన వేడుకల్లో భాగంగా, ఈజీ ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాలా రోజుల నుండి నీటిలో ఉన్న ఆలయం నీళ్లను తీసేసి మరి శుభ్రం చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు భాగంగా అన్ని విధాల ఆదుకునే నిర్మలారెడ్డిని దేవాలయ కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని నిర్మలారెడ్డి హామీ ఇచ్చారు. ఆలయాన్ని కట్టించింది కూడా ఆమెనేనని అందులో భాగంగా తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని ఎవరు ఆశ్చర్యపడి అవసరం లేదని దేవాలయాలు అనేటివి మనసులు మానవత్వం తో కూడినటువంటి దేవస్థానాలు కాబట్టి వాటిని కాపాడుకునే ఆవశ్యకత మన హిందూ సాంప్రదాయం ప్రకారం ప్రతి ఒక్కరిలో ఉండాలని ఆమె తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ కమిటీ వారు మరియు కూన సంతు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## హనుమకొండ గ్రంథాలయంలో జాతీయ విద్యా దినోత్సవం



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నంబర్ 11

హనుమకొండ గ్రంథాలయంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ చిత్రపటానికి నివాళులర్పించారు. చదువు మనిషి తలరాతను మారుస్తుందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని ఆయన సందేశం ఇచ్చారు.

## హన్మకొండ బస్టాండ్లో ముమ్మర తనిఖీలు



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 11

దేశ రాజధానిలో జరిగిన బాంబు పేలుళ్ల దృష్ట్యా వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు హన్మకొండ బస్టాండ్లో ఇన్స్పెక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో సాయుధ పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులు, వారి బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పదంగా ఏది కనిపించినా వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఇన్స్పెక్టర్ సూచించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 11



కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడి వారికి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న సేకరణ కేంద్రంలో రైతుల నుండి సేకరించిన మొక్కజొన్న నిల్వల నాణ్యతను స్వయంగా పరిశీలించి, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా అనే అంశాన్ని పరిశీలించారు. తేమశాతం యంత్రం సహాయంతో పరీక్షించి, పంట నాణ్యతను అంచనా వేశారు. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం ప్రమాణాలు సరిగ్గా పాటించబడుతున్నాయా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలను సమీప ప్రాంతాల్లో మరింత అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడా అన్ని వసతులను అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతులు మార్కెట్ యార్డుకు తెచ్చిన పంటను నిల్వ చేయడంలో లేదా తరలించడంలో సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, రవాణా వ్యవస్థ సజావుగా సాగేందుకు ట్రాక్టర్ల మరియు లారీలు అందుబాటును సమీక్షించాలని అధికారులు సూచించారు. పంట తేమ శాతం, నాణ్యత ప్రమాణాలపై సిబ్బంది స్పష్టమైన అవగాహనతో పని చేయాలని, రైతులకు తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం వేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపనతో రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్న ఆన్లైన్ వివరాల నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో పారదర్శకతను కాపాడుతూ, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మార్క్ ఫెడ్ అధికారులు తహసీల్దార్ ఇబ్రహీం, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నిర్మల్ డిసిసి అధ్యక్షులు చొరవతో పల్లెకు బస్సు సౌకర్యం

మామడ మండల్ రిపోర్టర్ నవంబర్ 11( తెలంగాణ పత్రిక)

మామడ మండలంలోని నల్దుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ తాండకు బస్సు సౌకర్యం లేకపోవడంతో నిర్మల్ డిసిసి అధ్యక్షులు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇచ్చిన అనంతరం డిసిసి అధ్యక్షులు చొరవ తీసుకొని ఆర్టీసీ బస్సు మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో ఫోన్లో మాట్లాడడంతో మంత్రి గారు స్పందించారు డిసిసి అధ్యక్షులు కూచడి శ్రీహర్రావు సూచన మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల భాగంగా నిర్మల్ ఆర్టీసీ డిఎం గారు ఈరోజు



నిర్మల్ నుండి మామడ పోన్కల్ వయా నందుర్తి వెంకటాపురం తొండ వాసుల ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు ఉచిత బస్సును ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు ఎక్స్ మార్కెట్ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి ఎక్స్ వైస్ ఎంపీపీ పడాల శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి మంగు లింగన్న ఏఎంసి డైరెక్టర్ రాచర్ల వెంకటేష్ వి డి సి అధ్యక్షులు సుతారి రవికుమార్ గారు దావత్ జీవన్ రమేష్ మైపాల్ వెంకట్ రాములు ముత్తన్న గ్రామస్తులందరూ ఈ సందర్భంగా మాట్లాడుతూ మా గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించిన డిసిసి అధ్యక్షులు గారికి కృతజ్ఞతలు తెలుపుతూ యథా విధంగా బస్సును నడపాలని కోరుచున్నారు.

# ఏ పి ఆర్ లక్జురియ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 11 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని APR లక్జురియ కాలనీలో ఈ రోజు ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో సమావేశమై స్థానిక సమస్యలను సమీక్షించారు. కాలనీలో జరుగుతున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, పనులు నాణ్యంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అలాగే కాలనీలోని బహిరంగ వ్యాయామశాల పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన



పిచ్చిమొక్కలు, చెత్తను వెంటనే తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. తరువాత కాలనీవాసులతో కలిసి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ సరదాగా బాడ్మింటన్ ఆడారు. కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, సందీప్ రెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, దిలీప్ కుమార్, హరినాథ్, అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన చారి, జనరల్ సెక్రటరీ రాకేష్ అల్లం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజాకవి,ప్రకృతికవి డా.అందె శ్రీ కి ఘన నివాళులు

-బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ

తుర్కయంజాల్ మున్సిపాలిటీ నవంబర్ 11(తెలంగాణ పత్రిక ):-

బహుజన్ సమాజ్ పార్టీ తూర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ ఉపాధ్యక్షులు లవంగి రాజు అధ్యక్షతన బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు కార్యక్రమంలో అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ ముఖ్య అతిథిగా హాజరై అందె శ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీత రచయిత ప్రజాకవి



ప్రకృతి కవిగా సుప్రసిద్ధులైన డా.అందె శ్రీ గొర్రెల కాపరిగా,భవన నిర్మాణ కార్మికునిగా పని చేస్తూ పాఠశాల చదువు లేకుండానే రచయిత గా కొనసాగారని,తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు అనే పాటతో ప్రజల్లో విశేషమైన పేరును సంపాదించుకున్న ఆయన ప్రజల మధ్య లేకపోవడం బాధాకరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ వార్డు అధ్యక్షులు మీసాల రవి కుమార్,సీనియర్ నాయకులు భూతం రమణ,నరసింహ,వెంకటేష్,మల్లేష్ తదిరులు పాల్గొన్నారు.

# ఏళ్ళు గడుస్తున్నా పూర్తి కాని బాచుపల్లి ఫ్లైఓవర్ పనులు...!

-దుమ్ము, దూళి, ట్రాఫిక్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారు

-అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 11:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి చౌరస్తా వద్ద మూడు సంవత్సరాలుగా నత్త నడకన సాగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం ప్రజలకు శాపంగా మారింది. పనులు ఎప్పుడు మొదలై ఎప్పుడు ముగుస్తాయో ఎవరికీ అర్థం కాని స్థితి. రోజూ వందలాది వాహనదారులు, పాదాచారులు దుమ్ము దూళిలో ఊపిరి ఆడకుండా ప్రయాణిస్తున్నారు. ఫ్లైఓవర్ కింద ఉన్న ప్రధాన రహదారి గుంతలతో నిండిపోయి వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. రాత్రివేళల్లో వెలుతురు లేక ప్రమాదాల ముప్పు మరింత పెరిగింది. వర్షం పడితే మురుగు నీరు చెత్తతో కలసి రోడ్డంతా కప్పేస్తుంది. రోడ్లు గుంతలుగా మారడంతో వాహనదారులు జారిపడుతున్నారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. వేసవిలో అయితే దుమ్ము తుపాన్లు ఎగిసిపడుతుండడంతో ప్రజలకు ఊపిరి పీల్చడమే కష్టంగా మారింది. చిన్న పిల్లలు, వృద్ధులు శ్వాస సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. "ప్రతి రోజు ఇదే దృశ్యం రోడ్డుపైన నడవాలంటే పది సార్లు ఆలోచించాలి. వాహనంతో వెళ్తే దుమ్ములో మునిగి పోతాం. మూడు సంవత్సరాలుగా పనులు



నత్తనడకన సాగుతున్నాయని, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లైఓవర్ పనులు మొదలైనప్పుడు ప్రజల్లో పెద్ద ఆశలు నెలకొన్నాయి. ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, బాచుపల్లి-గండిమైసమ్మ, మియాపూర్ వెళ్ళే మార్గం సౌకర్యవంతంగా మారుతుందని భావించారు. ఫ్లైఓవర్ పనులు ఆలస్యం అవుతుండడంతో, నిర్మాణం నత్తనడకన సాగుతూ, మధ్యలో నెలల తరబడి పనులు ఆగిపోవడంతో ప్రజల్లో తీవ్ర అసహనం పెరిగుతుంది. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో వాహనాల క్యూలు కిలోమీటర్ దూరం వరకూ నిలిచిపోతున్నాయి. ఆఫీసు ఉద్యోగులు ఆలస్యంగా చేరుతున్నారు. స్కూల్ బస్సులు కదలడమే కష్టమైపోతోంది. రద్దీ మధ్య చిన్న ప్రమాదాలు చోటుచేసుకోవడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. కానీ ఈ నిర్లక్ష్యానికి



మూల్యం చెల్లిస్తున్నది మాత్రం స్థానిక ప్రజలే". బాచుపల్లి చౌరస్తా ప్రస్తుతం ట్రాఫిక్ నిత్యం రద్దీగా మారింది. రోడ్డుపై సగం భాగం తవ్వి పనులు ఆపేసిన కారణంగా వాహనాలు ఒకే లేన్‌లో కదలడం గందరగోళానికి దారితీస్తోంది. చుట్టుపక్కల వ్యాపారులు కూడా తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు. "మా దుకాణాల వద్ద కస్టమర్ రావడమే లేదంటున్నారు. దుమ్ము, దూళి కారణంగా తలుపులు మూసేసి కూర్చోవాల్సి వస్తోంది" అంటూ వ్యాపారులు వాపోతున్నారు. పనులు ఇలా సాగితే ఫ్లైఓవర్ ఎప్పుడు పూర్తవుతుందో తెలియదని ప్రజలు వాపోతున్నారు. రోజూ ఈ మార్గం ఉపయోగించే వేలాది వాహనదారులు, పాదచారులు అధికారులు కాస్త శ్రద్ధ చూపాలని కోరుతున్నారు. "మూడు సంవత్సరాలుగా పనులు చూసి విసుగొచ్చిందని, ఇప్పటికైనా ఫ్లైఓవర్ నిర్మాణం పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# తల్లాడ మండలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

– చేసిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ..

తల్లాడ, (తెలంగాణ పత్రిక )నవంబర్11

తల్లాడ మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు ఆదేశాలు ఇచ్చారు అలాగే రైతులను ధాన్యం కొనుగోలు ఏ విధంగా జరుగుతున్నది నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని అమ్ముతున్నారా లేదా ధాన్యాన్ని శుభ్రపరిచే విధానం పైన రైతులను అడిగి తెలుసుకున్నారు మండలంలోని అన్ని కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా రైతులు వద్ద నుండి కొనుగోలు చేసి కేటాయించిన మిల్లులకు పంపాలని బిల్లులనుండి వెంటనే రసీదులు పొంది ట్యాబ్ ఎంట్రీ చేసి రైతులకు 48 గంటల్లో ఆన్లైన్ చేసే విధంగా పని చేయాలని సూచించారు రంగం బంజర ఐకెపి కొనుగోలు



కేంద్రాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా కొనుగోలు చేయాలని మాయిశ్చర్ సరిగా వచ్చిన తర్వాతే రైతుల తరపున హమాలీలకు గన్ని బ్యాగులను ఇచ్చి కాటాలు వేసి మిల్లులకు పంపాలని ఆదేశించారు ఏ రోజు పూర్తయిన రైతుల వివరాలను అదే రోజు పుస్తక



నిర్వహణ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ శ్రీలత జిల్లా సివిల్ సప్లై అధికారి, మండల వ్యవసాయ అధికారులు తాజుద్దీన్ ఏఈఓ త్రివేణి మండల రెవెన్యూ అధికారులు ఏపీఎం రవికుమార్ సిసి సీతా మహాలక్ష్మి సెంటర్ నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు,

# వరంగల్, కాజీపేట మీదుగా ప్రత్యేక రైళ్లు




తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నంబర్ 11

ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వరంగల్, కాజీపేట మీదుగా బెంగళూరు–ముజఫర్పూర్, యశ్వంతపూర్–ముజఫర్పూర్ మధ్య నాలుగు వీక్లీ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు. ఈ నెల 11, 12, 14, 15 తేదీల్లో ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ఈ రైళ్లకు వరంగల్ సహా పలు స్టేషన్లలో స్టాప్లు కల్పించారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి 10 వేల విరాళం

-గ్రామ యువనాయకుడు సభావట్ మల్లేష్ నాయక్...



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 11

కడ్తాల్ మండలం గోవిందాయి పల్లి తండా శ్రీ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి తన వంతు సహాయంగా తాండకు చెందిన సభావాట్ మల్లేష్ నాయక్ 10,000 రూపాయలను దేవాలయ ధర్మకర్తలకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లేష్ నాయక్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి దేవాలయానికి తనకు తోచినంత సహాయం చేయడం జరిగిందని, కల్వకుర్తి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిను ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేస్తున్నానని మల్లేష్ నాయక్ అన్నారు,తండాలోని గ్రామస్తులు ముందుకు వచ్చి తాండా ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి పాలు పంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గౌతమ్ రతన్ హరి గోపి కళ్యాణ్ పర్ణ తదితరులు తాండావాసులు పాల్గొన్నారు.

## పరామర్శించిన బలరాం జాదవ్



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 11 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని తలమడుగు మండల కేంద్రానికి చెందిన సాక్షర దినపత్రిక ఎడిటర్ ఏలుగు లింగన్న గారి అన్న ఏలుగు ఇస్తారి (యువ నాయకుడు ఏలుగు ప్రేమేందర్ గారి తండ్రి) చనిపోయారని విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి స్వగ్రామానకి వెళ్లి బాధలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి చనిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు బలరాం తో పాటు మిత్రులు స్వామి గారు మరియు ధనుంజయ్ గారు తదితరులు ఉన్నారు.

## పేద వైద్య విద్యార్థినికి ఆర్థిక సహాయం

పెద్దపల్లి,ఆర్సి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)



లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలం బందంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వైద్య విద్యార్థి అల్లం శ్రీహర్షిణి కి పుస్తకాల కొరకు రూ.15,000/- లు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా.వెంకటేశ్వర్ రావు మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. బందంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని అల్లం శ్రీ హర్షిణి గత సంవత్సరం నీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రభుత్వ వైద్య కళాశాల,మంచిర్యాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో చేరింది.ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారి కుటుంబం అమ్మాయికి బుక్స్ కొనుగోలు చేయుట కొరకు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి చార్టర్ ప్రసిడెంట్ పూర్వ లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ డా.వెంకటేశ్వర్ రావు ను సహాయం ఆర్థించగా వారు లయన్స్ భవన్ అప్పన్నపేట లో రూ.15,000/- లు అందించారు.ఈ కార్యక్రమంలో రిజియన్ చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక్, క్లబ్ ప్రసిడెంట్ బోడకుంట రాంకిషన్, సెక్రెటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ లయన్ కళాషికం మహేందర్ రావు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## "సూపర్డెంట్ గా బాధ్యతలు స్వీకరించిన గంగా ప్రసాద్"



సదాశివనగర్, నవంబర్11(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండల పరిషత్ ఆఫీస్ సూపర్డెంట్ గంగాప్రసాద్ మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.జిల్లా పరిషత్తు కార్యాలయంలో పని చేసిన అయన పదోన్నతి పొంది సదాశివనగర్ సూపర్డెంట్ పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఘన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రభుత్వం ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు.

## " భక్తుల కొంగు బంగారం... కాలభైరవుడు!

ఎల్లారెడ్డి, నవంబర్11(తెలంగాణ పత్రిక):



రామారెడ్డి మండలం ఇసన్నపల్లి,రామారెడ్డి గ్రామాల మధ్య వెలసిన ఈశాన్య క్షేత్ర పాలకుడిగా సమస్త భక్తుల పూజలు స్వీకరిస్తూ కోరిన కోర్కెలు తీరుస్తూ అనుగ్రహిస్తున్న స్వామి శ్రీకాలభైరవస్వామి.ప్రతి ఏటా శ్రీకాలభైరవస్వామి జన్మదినోత్సవ వేడుకలు ఐదు రోజులపాటు వైభవంగా జరుగుతాయి.శ్రీకాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు 9వ తేదీన ఆదివారం ఉదయం ఆరు గంటలకు గణపతి పూజ, పుణ్యహవాచనం, కంకణధరణ, సంతతధారాభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.10వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు బద్ధి పోశమ్మకు బోనాలను సమర్పించారు. మంగళవారం దీపార్చన,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.12వ తేదీన ఉదయం సంతత ధారాభిషేకం సమాప్తి,ధ్వజా రోహణం, మహాపూజ, సిందూర పూజ, డోలారోహణం,సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన,రాత్రి బద్రకాళి పూజ, పల్లకీ సేవ, రథోత్సవం, ఒగ్గుకథ కాలక్షేపం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాణ అధికారి ప్రభు రామచంద్రం తెలిపారు.కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

## ఢిల్లీలో జరిగిన బాంబు పేలుడికి ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం




పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 11 ( తెలంగాణ పత్రిక )

నిన్న సాయంత్రం ఢిల్లీలో జరిగిన బాంబు బ్లాస్ట్ లకు నిరసిస్తూ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్ మాట్లాడుతూ, ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటన అనేది ఢిల్లీ భారత దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రంది లోన్ చేసినది ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మా ప్రగడ సాంభూతిని తెలియజేస్తున్నామని గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని మేము బిజెపి నుండి ప్రార్థిస్తున్నాం సాయంత్రం ఢిల్లీ ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన భారీ పేలుడు ఘటన కు కారకులు ఉగ్రవాదులే భారతదేశంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న సేవలకు గాను ప్రజలలో బిజెపి ప్రభుత్వానికి మోడీకి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక అలాగే ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జీర్ణించుకోలేని ఉగ్రవాదులు మోడీ వ్యతిరేకులు ఈ కుట్రకు పన్నాగం పన్నారు. ఈ ఘటన మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.ఆ బాంబు బ్లాస్టులో వాడిన కారు కొన్న మొదలు నుండి చేతులు మారుతూ చివరికి బాంబ్ బ్లాస్ట్ అయ్యే వరకు చేతులు మారిన ప్రతి ఒక్కరు కూడా ఒక వర్గానికి చెందిన వ్యక్తులే ఇది పక్కా మోడీ ప్రభుత్వాన్ని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అవాస్పాలు చేయడానికి ఉగ్రవాదులు పడిన కుట్రగా మేము భావిస్తున్నాం. ఉగ్రవాద దేశాలు ఉగ్రవాదులు ఒకటైన ఈ మోడీ నేతృత్వంలోని భారతదేశాన్ని ఏం చేయలేరని ఉగ్రవాదులను హెచ్చరిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శిలారపు పర్వతాలు తంగేడ రాజేశ్వరరావు పోల్సని సంపత్ రావు ఈర్ల శంకర్ వొళ్లే తిరుపతి మేకల శ్రీనివాస్ కావేటి రాజగోపాల్ రాజం మహంతకృష్ణ ఎర్రోల్లా శ్రీకాంత్ పురెళ్ల రాజేశం ఉప్పు కిరణ్ ముంజ రాజేంద్రప్రసాద్ పట్టణ మండల ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్ బోలవేనా సురేందర్ మామిడి ఉమేష్ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్ సబ్బు మల్లయ్య శివయ్య కార్యదర్శులు పోగుల రాజు శ్రీధర్ శిలారపు మహేష్ పడాల శ్రీనివాస్ మధుకరణ్ అంజి వంశీ కుమార్ లక్కీ వినయ్ వంశీ అజయ్ సిద్దు రమేష్ అనుదీప్ శేఖర్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జర్నలిస్టుల రైల్వే పాసులు పునరుద్ధరించాలి

-ఎంపీ అరవింద్ ని కోరిన టీయూడబ్ల్యూజే నాయకులు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 11



జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరుతూ టియుడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎంపీ ధర్మపురి అరవింద్ కు వినతి పత్రం అంద చేశారు. మంగళవారం జగిత్యాల కలెక్టరేట్లో నిర్వహించిన దిశ సమావేశం లో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ ని కలిసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని సౌకర్యాలు కల్పించాయన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో రాయితీతో కూడిన ప్రయాణానికి జర్నలిస్టులకు బస్సు పాసులు అందజేస్తుందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు రాయితీతో కూడిన రైల్వే పాసులను అందజేసేదని వాటిని గత 3 సంవత్సరాల క్రితం రద్దు చేశారన్నారు. వివిధ కారణాలతో రద్దుచేసిన జర్నలిస్టు రైల్వే పాసులను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని ఎంపీ ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ అరవింద్ రైల్వే పాసుల పునరుద్ధరణ విషయం రైల్వే మంత్రి, రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ ని కలిసిన వారిలో జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టులు రాజేందర్ రెడ్డి, ఆనంద్, వంశీకృష్ణ, చింత లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ...!

-కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 11:



ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ నిధి ఎంతో ఉపయోగపడుతుందని కూన శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన కొండా సుజాత, ఎరగాంధండ్ల వంశీ, రెడ్డి సత్యనారాయణ, నీరుడు ఓంప్రకాష్, మర్గం శంకర్, కొట్టె సులోచన గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంగళవారం తన నివాసం వద్ద మూడు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయిన ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి మాజీ కౌన్సిలర్ బైరి శివకుమార్ గౌడ్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బాలప్ప, యాం సాగర్, ఉలిపి శ్యామ్, అరుణ్ కుమార్, రఘు గౌడ్, సంపత్, కృష్ణ, కృష్ణమ నాయుడు, కృష్ణారెడ్డి, మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు మోడల్ హై స్కూల్లో "న్యాయ సేవా సమస్త దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించారు









-బోధన్ ఆదనపు మొదటి శ్రేణి న్యాయ మూర్తి శ్రీ ఈసంపల్లి సాయిశివ ముఖ్య అతిథి పాల్గొన్నారు.

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 11.

బోధన్ పట్టణంలోని మండల లీగల్ సర్వీసు కమిటి ఆధ్వర్యములో, మంగళవారం రోజున ఇందూరు మోడల్ హై స్కూల్లో "న్యాయ సేవా సమస్త దినోత్సవాన్ని" పురష్కరించుకోని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడము జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి బోధన్ ఆదనపు మొదటి శ్రేణి న్యాయ మూర్తి శ్రీ ఈసంపల్లి సాయిశివ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి మాట్లాడుతూ మైనర్ బాలురు, బాలికలకు లైసెన్స్ లేకుండా వాహనములు నడవకోడదని తర్వాత ఫోక్సో చట్టము గురించి అవగాహణ పెంచుకోవాలని అదే విధముగా పాఠశాలలో విద్యార్థులు గురువులను దైవంతో సమానముగా చూడాలని వారితో మర్యాద పూర్వకముగా మెలగాలని, ప్రతి విద్యార్థిలో ఏదో ఒక నైపుణ్యము ఉంటుందని ఒకరితో మరొకరు పోల్చుకోకుండా కేవలము మార్కులు ఉత్తీర్ణత సాదించడము తప్పనిసరి అయినప్పటికీ సమాజములో అన్ని విషయాలలోఅవగాహణతో ఉండాలని అన్నారు. కూడలి వద్ద బిక్షాటన చేసే వారిని మానసిక కేంద్రములో చేర్పించడము ద్వారా వారిపట్ల సహాయము చేసిన వారిమి అవుతాము. అని ప్రతి విద్యార్థి హక్కులతో పాటు విధులను తెలుసుకోవడమై అసలైన విద్యకు నిర్వచనము అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమములో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ జి.శ్యాంరావు, డాక్టర్ పి.సమ్మయ్య, అసిస్టెంట్ గౌవర్నమెంట్ ప్లీడర్ బొగ్గుల రవిందర్, న్యాయ సేవా సంస్థ సభ్యులు సి.హెచ్.వి. హన్మంత్రావు, శ్రీమతి జి. కళ్యాణి, ఎ. అజయ్ కుమార్, న్యాయవాది జమీల్ హైమద్, బోధన్ పట్టణ సబ్-ఇన్స్ పెక్టర్ బాస్కర చారి, ఇందూర్ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్, హెడ్ మాస్టర్ రామారావు, బోధనా సిబ్బంది, పి.యల్.వి. పద్మాసింగ్, న్యాయా సేవా సంస్థ ఉద్యోగులు శ్రీమతి ప్రనాలిని, శ్రీమతి తులసి, బోదన్ కోర్టు పోలీసు లైసనింగ్ అధికారి ప్రభుచరన్, మనోహర్, న్యాయశాఖా ఉద్యోగులు కైలాస్, నవీన్, తదితరులు ఈ యొక్క కార్య క్రమములో పాల్గోన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సహకార సంఘం అధ్యక్షులు సంపత్

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి మండలంలోని సబ్బితం లో శాసన సభ్యులు చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు అప్పన్నపేట వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు చింతపండు సంపత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ, కేంద్రంలో రైతులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశామని నిర్ణయించిన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంట వేసి మిల్లులకు పంపించటం జరుగుతుందని అన్నారు.రైతులు తెచ్చిన ధాన్యపు వివరాలు కొనుగోలు కేంద్రంలో నమోదు చేసుకొని ఆరా పెట్టాలని సూచించారు.సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర "ఎ" గ్రేడుకు రూ.2,389/- కామన్ రకానికి రూ.2369/- పొందాలని అన్నారు.ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ లు చంద శంకర్,చంచు సదయ్య, సహకార సంఘం డైరెక్టర్ లు,గండు వెంకన్న,కొత్త వెంకటమ్మ,మాజీ డైరెక్టర్ మాదాసు రాజయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్,సహకార సంఘం కార్యదర్శి గడ్డి తిరుపతి,కాసర్ల సతీష్,సెంటర్ నిర్వాహకులు చంచు కిష్టయ్య,మాజీ ఉప సర్పంచ్ మాదాసు శ్రీనివాస్,చంచు రాములు రైతులు,హమాలీలు పాల్గొన్నారు.

## గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

-గ్రామీణ నిరుద్యోగ యువత ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి .

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్11( తెలంగాణ పత్రిక )




గ్రామీణ నిరుద్యోగ యువత ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా యూనియన్ బ్యాంక్ (ఆర్ ఎస్ ఈ టీ ఐ )వారి ఆధ్వర్యంలో రంగంపల్లి లో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధి సంస్థ ద్వారా వివిధ కోర్సులలో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని పేద యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడం ద్వారా వారిని వ్యవస్థాపకులుగా, స్వయం ఉపాధి పొందేవారిగా తీర్చిదిద్దడమే ఈ సంస్థ లక్ష్యం అని తెలిపారు టైలరింగ్ ,మగ్గం వర్క్ మొదలగు వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణను అందిస్తున్నామని ఆసక్తి ఉన్న యువకులు దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారుఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, రీసెట్ డైరెక్టర్ రాకేష్ ,లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఆశయాన్ని నెరవేరుద్దాం

-ఇందిరా మహిళా డైరీ అభివృద్ధికి కృషి చేద్దాం.
-జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డిఆర్డిఓ కి మా కృతజ్ఞతలు.
-ఐఎండి నూతన అధ్యక్షురాలు బందెల లలితకుమారి.

నవంబర్ 11 మధిర (తెలంగాణ పత్రిక)





మధిర నియోజకవర్గం లోని 2013 వ సంవత్సరంలో తన స్వయం సహాయక సంఘాల మహిళల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉన్నత ఆశయంతో ఇందిరా మహిళా డైరీ నీ భట్టి విక్రమార్క ఏర్పాటు చేశారు. మధిర నియోజకవర్గ0 ఐదు మండలాల్లో పాలసీతలీకరణ (బిఎమ్ సియు) కేంద్రాలకు భూములు ఇప్పించి, వాటిలో మిషణరీలు తెప్పించి ఏర్పాటు చేపిస్తూ పాలసేకరణ కు గ్రామాల్లో సెంటర్ల ద్వారా సభ్యులకిచ్చిన పాడి గేదెల పాలను సేకరించి వారి కుటుంబాల్లో జీవనోపాదుల పెంపునకు కృషి చేస్తున్నా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆశయ సాధనకు, ఇందిరా మహిళా డైరీ అభివృద్ధికి నూతన అధ్యక్షురాలి గా -మా పాలక వర్గ సభ్యులందరం అందరం సమిష్టిగా కృషి చేస్తాము. ఇందిరా డైరీ కి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బోనకల్ లో 9.24 ఎకరాల భూమిని కేటాయించారని ఆమె తెలిపారు ఐకేపి సెర్ప్ సిబ్బంది తమ విధులను సక్రమంగా పారదర్శకంగా ఐఎండి కి నష్టం జరగకుండా ఐఎమ్ డి, బిఎ మ్ సియు లు లాభాల్లో నడవాలంటే మొదటగా బి ఎమ్ సియు లకు దగ్గర్లోని మిల్క్ రూట్ లోని గ్రామాల్లో అర్హులైన లబ్దిదారుల్ని ఎంపిక చేయాలని సిబ్బంది పాల మిత్రాలు వీఓఏ లు ఫిల్డ్ వర్క్ చేస్తూ గ్రామాల్లో పాల సేకరణను పెంచడానికి పాల రైతులను మొబైలైజ్ చేయాలని, దీనికి సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులు, గ్రామ పెద్దలు అందరూ భట్టికు ఆశయానికి ఆయన కలల్ని సాధించడానికి సహకరించాలని నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు బందెల లలితకుమారి కార్యదర్శి షేక్ చాంద్ బీ ఈరోజు మధిర ఇందిరా మహిళా డైరీ కార్యాలయంలో జరిగిన మొదటి పాలకవర్గ సభ్యుల సమావేశంలో తెలియజేశారు. ఈఇందిరా మహిళా డైరీ ప్రాజెక్ట్ త్వరితగతిన ఏర్పాటుకు ఎంతగానో కృషి చేస్తున్నా జిల్లా కలెక్టర్ కు అడిషనల్ కలెక్టర్ కు, డిఆర్ డిఓ కీ, పరోక్షంగా సహకరిస్తున్న సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరికి ఇందిరా మహిళా డైరీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సమావేశంలో కార్యదర్శి షేక్ చాంద్ బీ పాలకవర్గం సభ్యులు అన్నపూర్ణ,రేణుక రమణ,ఎల్లారిశ్వరి,వీరమ్మ, మహాలక్ష్మి,శారద తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాసరచన, క్విజ్ పోటీలలో సత్తా చాటిన ఉన్నత పాఠశాల విద్యార్థులు

వాంకిడి, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):-



కొమరం భీం జిల్లా కాగజ్నగర్ పట్టణంలో టీ-శ్యాట్ విద్యా ఛానల్ మరియు తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వాంకిడి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. వ్యాసరచన విభాగంలో పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని అడ్డూరి శ్రావణి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించగా, క్విజ్ పోటీలో అదే తరగతి విద్యార్థి జాడే వంశీ ప్రథమ బహుమతి గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా నిర్వాహకులు విద్యార్థులకు ప్రశంస పత్రం మరియు జ్ఞాపికను ప్రధానం చేశారు. విద్యార్థులు వాంకిడి మండలంలోని ఉన్నత పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నటరాజ్ తెలిపారు. విద్యార్థులు మరింత కృషి చేసి భవిష్యత్తులో ఉన్నత విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు ఈ నెల 13, 14 తేదీల్లో హైదరాబాద్ లో జరగనున్నాయి. ఈ పోటీలను టీ-శ్యాట్ విద్యా ఛానల్ మరియు తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులతో నాగరాజు ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

# కోతులను తరిమేందుకు వినూత్న ప్రయోగం

-కోతుల కోసం చింపాంజీ వేషధారణ
- వేషధారణలో రైతన్న

రఘునాధపాలెం (తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం: పాపటపల్లి గ్రామంలో మంగళవారం కోతుల బెడదను అరికట్టేందుకు ఒక వినూత్న ఆలోచనకు చేపట్టింది నిత్యం కోతులతో విసుగు చెందిన ఒక రైతు వాటిని తొలగించుకునేందుకు ఒక వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు కోతుల వల్ల పంట వ్యవసాయ పొలంలో కోతులతో పంట ప్రతి ఏటా భారీ నష్టం వాటిల్లుతుందని తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు గ్రామస్తులు విన్నత ఆలోచనతో ఒక రైతు పోతన బోయిన జగ్గయ్య అనే కొండముచ్చు వేషధారణతో కోతులను తరుముతున్నారు. ఈ వేషధారణను చూసి భయపడిన కోతులు పరుగులు పెడుతున్నాయి. వేషధారణ ధరించిన రైతు ఈ సందర్భంగా మాట్లాడుతూ కోతులు చింపాంజీలకు భయపడతాయి. కాబట్టి చింపాంజీలను పోలిన దుస్తువులను ధరించి చూసిన కోతులు పరిగెడుతున్నాయి. ఎన్నో రోజుల నుంచి కోతుల బెడదతో రైతులు వ్యవసాయదారులు గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ వినూత్న పద్ధతి ద్వారా కోతుల బెడదకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నారు.

# ఆదివాసి ఉద్యమం ను ముందుకు తీసుకెళ్లాలి

-తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఆధ్వర్యంలో పలువురు చేరిక.

హుజురాబాద్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)



ఆదివాసి తోటి సంఘానికి రాష్ట్ర కోశాధికారిగా ఎంపికైన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని గణేష్ నగర్ కు చెందిన చెడుమాకి బిక్షపతిని శాలువాతో సత్కరించి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా రావలసిన ఆదివాసి హక్కుల కోసం ప్రతి ఒక్క ఆదివాసి బిడ్డ ప్రశ్నించే గొంతుగలా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. అందులో ప్రథమంగా తెలంగాణ ఆదివాసి జాగృతి నిర్మాణ దశలో ఉన్నందున ఆదివాసీ నాయకులు విచ్చేసి ఆదివాసి ఉద్యమ పంతాను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. అందుకు ఆదివాసి జాగృతి తమ వెంట నిలుస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఆదివాసి తోటి తెగ విద్యా , ఉద్యోగ, ఉపాధి రంగాల్లో చాలా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తపరచారు. అన్ని రంగాలలో ఆదివాసి తోటి జాతి తో పాటు అన్ని ఆదివాసి తెగలు అంచలంచలుగా ఎదగాలని ప్రతి ఉద్యమంలో జాతి సమస్యలు పరిష్కరించడంలో ముందుండి,ఆదివాసి ఆకలి అరుపులను భావి తరాలకు మరియు సమాజానికి తెలియ చెప్పడంలో పరిష్కరించే దిశగా ప్రతి ఘటిస్తున్న ఉద్యమ నాయకుల వెన్నంటి నడివాలని తమ సమస్యలను పరిష్కరించుకునే దిశలో పోరాటాలు ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి జాగృతి జగిత్యాల జిల్లా అధ్యక్షు కురుసంగి వేణు, ఆదివాసి జాగృతి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఆత్రం పురుషోత్తం, నిజమాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు మడావి మంజుల,ఆదివాసి జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూతాడ శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా జాగృతి నాయకులు కుతాడి కుమార్, తోటి యువజన సంఘం కరీంనగర్ జిల్లా కో కన్వీనర్ శడుమాకి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం రుణాలు వెంటనే మంజూరు చేయాలి

కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు అంకం భూమయ్య

గొల్లపల్లి నవంబర్ 11 తెలంగాణ పత్రిక



రాజీవ్ యువ వికాసం పథకం కింద మంజూరైన రాయితీ రుణాలను ప్రభుత్వం ఇంకా విడుదల చేయకపోవడంపై నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు సమర్పించి ఎనిమిది నెలలు గడిచినా పథకం అమలు లేకపోవడం విచారకరమని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు అంకం భూమయ్య పేర్కొన్నారు. నిరుద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. రుణాలు మంజూరు చేయకపోవడం వల్ల యువత ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. వెంటనే మంజూరైన రుణాలను విడుదల చేసి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# బాధ్యత మరవని కాజీపేట ట్రాఫిక్ పోలీసులు



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 11 :

కాజీపేటలోని ఫాతిమా బ్రిడ్జ్ రోడ్డుపై గుంతల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నా, సంబంధిత అధికారులు స్పందించలేదు. దీంతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో కాజీపేట ట్రాఫిక్ పోలీసులు స్వయంగా గుంతలను సిమెంట్తో పూడ్చి మరమ్మతు చేశారు. పోలీసుల చొరవ పట్ల వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు.

# బీసీ రిజర్వేషన్ల అమలుకై సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్మదీక్ష




సంగారెడ్డి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ చైర్మన్ ప్రభు గౌడ్ ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్మ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ బహుజన సంఘాలు మద్దతు ప్రకటించి పాల్గొన్నాయి కేంద్ర ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్లను అమలు చేయాలని టీజేఏసీ నాయకులు వై అశోక్ కుమార్ అన్నారు. బీసీల ఐక్య పోరాటం ద్వారానే రిజర్వేషన్లను సాధించామని వారి న్యాయమైన డిమాండ్లకు సంపూర్ణ మద్దతు ఉంటుందని భోజన సంఘాల నాయకులు అనంతయ్య, జి మల్లయ్య తెలిపారు. ఈ దీక్షలో భోజన సంఘాల నాయకులు మరియు జేఏసీ నాయకులు అందరూ కలిసికట్టుగా మద్దతు తెలిపారు.

# నా ఊరి అభివృద్ధిలో నేను ముందుంటా

-బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బైన ప్రశాంత్

మల్లాపూర్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండలంలోని వెంకట్రావుపెట్ గ్రామ ముఖ్య సమస్య అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణనికి సంబంధించిన ప్రహరీ గోడ గురించి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్ ఎంపీ ని కలిసి సమస్య గురించి ఎంపీ దృష్టి కి తీసుకెళ్లారు. ఎంపీ ఈ విషయం పై సానుకూలంగా స్పందించారు.. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తర్వాత వచ్చే ఎంపీ నిధుల నుంచి ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయవలసిందిగా వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి కార్యకర్తలు మరియు యువకులు పాల్గొన్నారు.

# కొల్లూరులో ఘనంగా విద్యా ధినోత్సవ వేడుకలు

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 11(తెలంగాణ పత్రిక)



జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలం కొల్లూరు గ్రామం లో "జనని ఫౌండేషన్" అధ్వర్యం లో ఎంపీపీఎస్ పాఠశాల నందు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమాన్నీ నిర్వహించి "జనని ఫౌండేషన్" అధ్వర్యం లో స్కూల్ విద్యార్థులకు ఐడి కార్డులు మరియు పరీక్ష పాడ్ లు పంపిణీ చేసారు, "జననీ ఫౌండేషన్ అధ్యక్షులు చింతలగట్టు శివరాజ్" మట్లాడుతూ జాతీయ విద్యా దినోత్సవాన్నీ మొట్టమొదటిసారిగా నవంబర్ 11- 2008 సంవత్సరంలో ప్రారంబించారు ఈ కార్యక్రమం భారతదేశ ప్రభుత్వం మొదటి విద్యాశాఖమంత్రులుగా ఎన్నుకోబడిన మౌలానా అబ్దుల్ కలాం అజాద్ గారి జయంతి సందర్బంగా నిర్వహించాలని నిర్ణయించాచారు ఇలాంటి కార్యక్రమాలా వల్ల గ్రామాల స్థాయిలో విధార్థులకు విద్యార్థుల తల్లితండ్రులకు విద్యా పైనా అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు ఇట్టి కార్యక్రమానికి ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రాంతి ఎంఈఓ శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు ఈ కార్యక్రమములో మాజీ ఎంపీటీసీ రాజ్కుమార్, పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దప్పూరు సంగమేష్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి సంగ్రామం పాటిల్ మారుతీ రావు పాటిల్ రాజు స్వామి శ్రీకాంత్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు నాయకులు యువకులు గ్రామస్థులు విద్యార్థులు పాలుగొన్నారు

## రవీంద్ర భారతిలో శంకర్ భార్గవిల మిమిక్రీ ప్రదర్శన

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 11, తెలంగాణ పత్రిక



తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగిన మాయా వినోదం మ్యాజిక్ మిమిక్రీ ఘనంగా జరిగింది. ముగింపు వేడుకలలో నిజామాబాద్‌కు చెందిన మిమిక్రీ శంకర్ ఆయన కూతురు భార్గవి మాట్లాడే బొమ్మ ప్రదర్శన నిర్వహించారు.. ఈ ప్రదర్శన ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది.. అనంతరం తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి శంకర్ భార్గవి లను సత్కరించారు.. నిర్వాహకులు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కళాకారులైన తండ్రి కూతురు శంకర్ భార్గవి ఆనందం వ్యక్తం చేశారు.. దేవుడు గురువులు అందించిన మిమిక్రీ ప్రతిభను అందరికీ పంచుతూ తమ వంతుగా అలరిస్తామని వారు తెలంగాణ పత్రికతో తమ అంతరంగాన్ని పంచుకున్నారు.

## మార్కెటింగ్, కొలతాల అధికారులు నిద్ర మత్తును వీడి తనిఖీలు చేపట్టాలి

– సింగల్ విండో చైర్మన్ జబోరె పెంటు





వాంకిడి, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):-

ఈ ఏడాది వాంకిడి మండలంలోని పత్తి రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిపోయిందని ఉందని,సిసిఐ అధికారులు తేమ పేరుతో పత్తిని కొనుగోలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని, సహకార సంఘం సింగల్ విండో చైర్మన్ జబోరె పెంటు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. ప్రైవేట్ వ్యాపారస్తులు తూకాలలో మోసం చేసి అమాయక రైతులను దోచుకుంటున్నరని రైతులు తూకాల విషయంపై అవగాహన లేక మోస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో అనుమతులు లేకుండా పత్తి కాంటాలను ఏర్పాటు చేసిన దళారులు రైతులను దోచుకుంటున్నారని, జిల్లా మార్కెటింగ్ కొలతల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని ఆయన అధికారుల పై ధ్వజమెత్తారు. దీనివల్ల పత్తి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. పలు చోట్ల కాంటాలలో రైతులను మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయని, మండలంలోని అన్ని కాంటాలను పరిశీలించి తప్పు చేసిన వారిని అధికారులు కఠినంగా శిక్షించి, పత్తి కొనుగోలు కేంద్రాలను జప్తు చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

## మేలైన విత్తనాలను రైతులే పండించుకోవాలి

– శాస్త్రవేత్త డాక్టర్ విశ్వతేజ



దేవరుప్పుల, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):

మేలైన విత్తనాలు రైతులే పండించుకోవాలని శాస్త్రవేత్త డాక్టర్ విశ్వతేజ అన్నారు. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నేతృత్వంలో నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తం అనే నినాదంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్వాలిటీ సీడ్ ఎట్ ఎవ్రీ విలేజ్ (క్యూఎస్ఈ వి) అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో శాస్త్ర వేత్తల పర్యవేక్షణలో నూతన వంగడాల విత్తనోత్పత్తి క్షేత్రస్థాయిలో రైతుల పొలాల్లో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. విశ్వతేజ మాట్లాడుతూ ప్రైవేట్ కంపెనీల మాయలో పడి అధిక ధరకు విత్తనాలను కొనకుండా రైతులు నాణ్యమైన విత్తనాన్ని తామే పండించు కోవచ్చని సూచించారు. అనంతరం రైతులు స్వయంగా పండించిన నూతన వంగడాల వరి విత్తనాన్ని ఉత్పత్తి చేసిన క్షేత్రాలను శాస్త్రవేత్తలు డా. శ్రవణ్ కుమార్, డా.మాధవి,మండల వ్యవసాయ అధికారి దివ్య, ఏఈఓ సాయికిరణ్, ఆదర్శ రైతులతో కలిసి పరిశీలించారు.

# విద్యే సమాజ అభివృద్ధికి మూలం" - సౌజన్య జడ్జి గారు

సంగారెడ్డి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......






సంగారెడ్డి: మహాత్మా జ్యోతిబా బాలుర పాఠశాల, సంగారెడ్డిలో ఈ రోజు జాతీయ విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన శిబిరం ప్రధాన జిల్లా మరియు సెషన్స్ జడ్జి- కమ్-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ శ్రీమతి జి. భవాని చంద్ర గారి ఆదేశాల మేరకు నిర్వహించబడింది. కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి-సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి బి. సౌజన్య గారు ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సౌజన్య గారు మాట్లాడుతూ, భారత తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి సేవలను స్మరించి, విద్య ప్రతి వ్యక్తికి మౌలిక హక్కు మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి మార్గదర్శక శక్తి అని వివరించారు. ఆమె విద్యార్థుల కు న్యాయ అవగాహన, పిల్లల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, మహిళా రక్షణ చట్టాలు మరియు సైబర్ నేరాలపై జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. ధన్‌రాజ్ గారు మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యాన్ని, న్యాయ స్ఫూర్తిని పెంపొందిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

– విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్11 ( తెలంగాణ పత్రిక )





విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూస్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వం లోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు .హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని కలెక్టర్ పేర్కొన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్య పై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 78 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు

– సకాలంలో గర్భిణీ స్త్రీ కి ఓ పాజిటివ్ రక్తం అందజేత

కామారెడ్డి ,నవంబర్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలు రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణి స్త్రీకి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవా రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు 78వ సారి కే బి సి రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ఉద్దేశంతో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 25వేల యూనిట్లపైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తాన్ని అందజేయాలని ఉద్దేశంతో 2023 వ సంవత్సరం నుండి మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ 4,500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని అన్నారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు, వారి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

కామారెడ్డి , నవంబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లాతాడ్వాయి మండలంలోని మక్క కొనుగోలు కేంద్రం, కృష్ణాజివాడి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా పాలనాధి కారి ఆశిష్ సాంగ్వాన్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు సజావుగా సాగాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం తాడ్వాయి మండలం లోని మక్కా కొనుగోలు కేంద్రం, కృష్ణాజీవాడి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్శనలో కలెక్టర్ మక్క పంటసాగు చేసిన రైతుతో ముఖాముఖీగా మాట్లాడి పంటల ఉత్పత్తి, ధరలు, ఆదాయ పరిస్థితులను తెలుసుకున్నారు. మక్క పంట వల్ల ఎంత లాభం వస్తుంది, పంటను కోతకు సిద్ధం చేయడానికి ఎంత కాలం పడుతుంది, వరి పంటతో పోలిస్తే మక్క పంట ద్వారా రైతులకు ఎంత అదనపు ఆదాయం వస్తుంది వంటి అంశాలపై చర్చించారు. రైతు మాట్లాడుతూ తమ అనుభవాలను, మార్కెట్ ధరలపై తమ అభిప్రాయాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ప్రతీ సారి మక్క పంట సాగు చేయడం వలన వరి కంటే ఎక్కువ లాభం పొందుతున్నానని, క్రాఫ్ తొందరగా అవుతుందని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని వివరించారు. ఈ సందర్శనలో రైతు తన కొడుకుతో కలిసి కొనుగోలు కేంద్రం వద్ద కనిపించగా, కలెక్టర్ ఆ బాలుడిని పాఠశాలకు ఎందుకు వెళ్ళలేదని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తల్లిదండ్రులకు సూచిస్తూ, "పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత. పిల్లల భవిష్యత్తు కోసం విద్య చాలా ముఖ్యం. చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి," అని తెలిపారు. కలెక్టర్ రైతుల సూచనలు సేకరించి, పంటల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, సమయపాలనతో కొనసాగాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రం వద్ద మాయిచ్చర్ ఎలా చెక్ చేస్తున్నారు అని అధికారులను అడిగి తెలుసుకొని మిషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలనీ ఆన్నారు. హమాలీల కొరత ఏమైన ఉందా, గన్ని సంచులు సరిపడా ఉన్నాయని, ప్రతీ కేంద్రంలో అందుబాటులో ఉంచాలని ఆన్నారు. లోకల్ యాప్ లో ఎంట్రీలు చేయాలనీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయితి సెక్రటరి, ఎంపిడిఓ, తదితర సిబ్బంది అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు కొనుగోలు పై పర్యవేక్షణ జరపాలని తెలిపారు. వానాకాలం 2025 సంవత్సరానికి గాను మొక్కజొన్న ను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయుటకు జిల్లాలో 18 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ప్రస్తుతం 13 కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభించి ఇప్పటివరకు 2149.5 క్వింటాల్లాను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని, రైతులు తమ పంటను నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం 14 లోపు ఉండేటట్లు కొనుగోలు కేంద్రాలకు తెచ్చి కనీస మద్దతు ధర 2400/- రూపాయలు పొందాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు . కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, బియ్యం శ్రీకాంత్, డీఎస్ఓ రామ్మోహన్, తహసిల్దార్ శ్వేత , ఎంపిడిఓ, పంచాయితి సెక్రటరి, ఎంపిఓ, తదితరులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి , నవంబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఇస్రోజీవాడి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. మంగళవారం కామారెడ్డి జిల్లా, ఇస్రోజి వాడి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ విక్టర్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ లతో కలసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మట్లాడి వరి కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం, తూకం విధానం, ధాన్యం నిల్వ సదుపాయాలపై వివరాలు తెలుసు కున్నారు. అలాగే కేంద్రంలో తూకం యంత్రాలు సరిగ్గా పనిచేస్తున్నాయా, తగిన బస్తాల సరఫరా



జరుగుతున్నదా అనే అంశాలను పరిశీలించారు. అధికారులను ద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వరి కొనుగోలు నిర్వహించాలని, తేమ శాతం ఆధారంగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం ఎండబెట్టే ప్రదేశాలను పర్యవేక్షించి అవసరమైన సూచనలు సలహాలు చేశారు. రైతులు సమయానికి చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల్లో పారదర్శకత పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీల పనితీరును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 427 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు రైతుల నుండి కొనుగోలు చేసింది 1, 23, 993 మెట్రిక్ టన్నులు, ఇందులో దొడ్డురకం 59,162, సన్నరకం 64,831. 11,196 మంది రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగి, రైతుల ఖాతాలో 145 కోట్లు జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రామ్మోహన్, ఎంపీడీవో, పంచాయితి సెక్రటరి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి కలెక్టరేట్లో అబ్దుల్ కలాం జయంతిలో పాల్గొన్న కలెక్టర్

కామారెడ్డి, నవంబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మైనారిటీ సంక్షేమ దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ రవితేజ, మైనారిటీ సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి జయరాజ్, డీ.పి.ఆర్.ఓ తిరుమల, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 11న మైనారిటీ సంక్షేమ



దినోత్సవాన్ని జరుపుకుంటారని,ఈ రోజే భారతదేశపు తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం కూడా అని పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు అబుల్ కలాం గులాం ముహియుద్దీన్. ఆయన "మౌలానా ఆజాద్"గా ప్రసిద్ధి చెందారు. భారత స్వాతంత్ర్య సమర యోధుల్లో ఒకరైన ఆయన గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతు ఇచ్చి 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి,1940లో రామ్‌ఘర్ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. 1946 వరకు ఆ పదవిలో కొనసాగారు. స్వాతంత్ర్యం అనంతరం 1947 నుండి 1958 వరకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో విద్యా మంత్రి గా పనిచేసి, భారతదేశ ఆధునిక విద్యా వ్యవస్థకు పునాది వేశారు. ఆయన ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ వంటి ప్రధాన విద్యా, శాస్త్రీయ సంస్థలు ఏర్పాటయ్యాయి. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1992లో మరణానంతరం భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించబడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

చిట్యాల, నవంబర్ 11( తెలంగాణ పత్రిక):

వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం పోలీస్ స్టేషన్ ను డిఎస్పి సంపత్ రావు తనిఖీ చేశారు. డిఎస్పికి ఎస్సై పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..ప్రస్తుతం జరిగే కొత్త రకం నేరాలు, ముఖ్యంగా సైబర్ నేరాలపై సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఆధునిక దర్యాప్తు పద్ధతులను అవలంభించాలి,అని నొక్కి చెప్పారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, వినయంగా



మెదలాలి. ప్రతి ఫిర్యాదుదారుడి పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలి. ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే విధంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి,అని సూచించారు.విధి నిర్వహణలో ఎల్లప్పుడూ కచ్చితమైన క్రమశిక్షణ,అంకితభావం పాటించాలని ఆదేశించారు.చివరగా, పోలీస్ స్టేషన్ మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా పనిచేయడానికి అవసరమైన అన్ని మద్దతు, సహకారాన్ని అందిస్తామని డీఎస్పీ సంపత్ రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లేష్, ఎస్ ఐ శ్రవణ్ కుమార్, హేమలత, సురేందర్, లాల్ సింగ్, నాగరాజు,స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైతు తెస్తే కొర్రి.. వ్యాపారి తెస్తే ఓకే పత్తి కొనుగోళ్లలో మాయాజాలం

– చింతల రజనీకాంత్,

చిట్యాల, నవంబర్ 11( తెలంగాణ పత్రిక) :

కొనుగోలు కేంద్రాలకు రైతులు నేరుగా తీసుకొచ్చిన పత్తిని తేమ, నాణ్యత పేరుతో కొర్రీలు పెట్టి అధికారులు తిరస్కరిస్తున్నారని.. అదే పత్తిని రైతుల పేరుతో వ్యాపారులు తీసుకెళ్తే మాత్రం కండ్లకు అద్దుకుని కొనుగోలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర పత్తి రైతుల సంఘం కో కన్వీనర్ చింతల రజనీకాంత్ అన్నారు. మంగళవారం చిట్యాల మండల పరిధిలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలైన పత్తి మిల్లులను సందర్శించారు. రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని బాధిత రైతుల పిలుపుమేరకు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ..నిబంధనల ప్రకారం 12% తేమ ఉంటేనే పత్తి కొనుగోలు చేస్తామని సీసీఐ అధికారులు రైతులతో తెగేసి చెప్తున్నారనీ.. అదే పత్తిని రైతుల పేర్లతో వ్యాపారులు తీసుకెళ్తే మాత్రం ఎలాంటి కొర్రీలు పెట్టడం లేదన్నారు. సీసీఐ



కొనుగోలుదారులు ఎకరాన 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసేది కాగా ఇప్పుడు 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం బాధాకరమన్నారు. క్వింటాకు 6 నుండి 12 కిలోల పత్తిని కోత పెట్టడం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు కుమ్మక్కై పత్తి రైతులను నిండా ముంచుతు న్నారన్నారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో పత్తి దెబ్బతిన్నదని, నిబంధనల ప్రకారం తేమ, నాణ్యత రావడం గగనంగా మారిందన్నారు. ఇలాంటి ప్రత్యేక పరిస్థితుల్లో రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సడలింపులు ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు ససేమిరా అంటున్నదన్నారు. రైతులు తమ పత్తిని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే.. తేమ 12% కన్నా ఎక్కువగా ఉన్నదని, రంగు మారిందని, గింజ పొడవు లేదంటూ నానా రకాల కొర్రీలు పెడుతూ.. దానిని తీసుకొనేందుకు నిరాకరిస్తున్నారన్నారు. దీంతో రైతులు సీసీఐ నిబంధనలతో వేగలేక.. పత్తిని అలాగే ఉంచుకోలేక ప్రైవేటు వ్యాపారులకు అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులు తీసుకొచ్చిన పత్తిని కొర్రీలు పెట్టకుండా నేరుగా మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలన్నారు. లేనియెడల తెలంగాణ పత్తి రైతుల సంఘం ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

# నర్సింగాపూర్ లో రైతుల సంరక్షణకు రైతు సమన్వయ కమిటీ ఏర్పాటు

– రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు జూనుతుల సంపత్ రెడ్డి...

వీణవంక ప్రతినిధి, నవంబర్ 11 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో రైతు సమన్వయ కమిటీ సభ్యులందరము కలిసి మంగళవారం రైతు సమన్వయ కమిటీ అధ్యక్షునిగా జూనుతుల సంపత్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. అలాగే సమన్వయ కమిటీ సభ్యులుగా 1. కామీడి వెంకటరెడ్డి 2 పోతరావేన శ్రీనివాస్ 3.తాటికంటి తిరుపతి 4 ముద్దం తిరుపతి 5. చింతల సమ్మిరెడ్డి 6. శీలం లింగారెడ్డి 7 సింగిరెడ్డి జగ్గారెడ్డి 8. శివరాత్రి కుమార్ 9 ఎన్ సమ్మిరెడ్డి 10. జున్నుతుల తిరుపతిరెడ్డి 11. వంగల కోమల్ రెడ్డి 12. వంగల వెంకటరెడ్డి 13 వి తిరుపతిరెడ్డి 14. సింగిరెడ్డి వేణు 15. గూటం సమ్మిరెడ్డి ల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రైతు సోదరులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



## సెల్ ఫోన్ ను బాధితుడికి అప్పగించిన ఎస్సై



దేవరుప్పుల, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన మునగాల ఉమాప్రకాష్ సెల్ ఫోన్ గత ఉగాది పండుగ రోజున దొంగిలించబడింది. ఈ నేపథ్యంలో ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాడు. దర్యాప్తు చేసిన పోలీసులు ఆ సెల్ ఫోన్ కోదాడలో ఉన్నట్టు గుర్తించారు. కోదాడ నుండి తీసుకొచ్చిన అట్టి సెల్ ఫోన్ ను మంగళవారం ఎస్సై ఊర సృజన్ కుమార్ బాధితుడు ఉమా ప్రకాష్ కు అప్పగించారు. కార్యక్రమంలో సిబ్బంది యాకుబ్ పాల్గొన్నారు.

## బోధన్ లయన్స్ క్లబ్ ఆఫ్ అయ్యప్పసేవకు అవార్డు అందజేసిన రితిక ఫౌండేషన్



తెలంగాణ దిన పత్రిక : నవంబర్ 11.

హైదరాబాద్ రితిక ఫౌండేషన్ వారు. బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ అయ్యప్ప సేవ సభ్యురాలు కూ డారోజు పద్మ సీడీపీఓ గారి సేవలను గుర్తించి "నంది అవార్డు పురస్కారాన్ని " అందించడం జరిగింది. ఇలాంటి సేవా కార్య క్రమాలు మరెన్నో చేసి పేద ప్రజలకు అండదండగా ఉండాలని పౌండేషన్ వారు డారోజు పద్మ సీడీపీఓ యొక్క సేవలను ప్రశంసిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఐ క్యాంప్ చైర్మన్ సూరాబత్తుని శ్రీనివాసరావు (ఎం.జె.ఎఫ్ ), రితిక ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సంఘటనకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి

–వేముల మహేందర్ గౌడ్

చిట్యాల, నవంబర్ 11(తెలంగాణ పత్రిక):



ఢిల్లీలో జరిగిన బాంబు దాడి తనను కలిచివేసిందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దాడిలో మరణించిన వాళ్లకు సంతాపం తెలియజేస్తూ బాధితుల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని, ఇలాంటి దాడులకు పాల్పడిన దోషులను ఎట్టి పరిస్థితుల్లోను వదిలిపెట్టొద్దని, వారిని కఠినంగా శిక్షించాలన్నారు. దాడి పై సమగ్ర దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని ఆ దేవున్ని వేడుకున్నట్లు మహేందర్ గౌడ్ తెలిపారు.

## వాలీబాల్ అండర్ 14 లో స్టేట్ మీట్ కు ఎంపికైన పూదరి మణిదీప్...

– అభినందించిన ఉపాధ్యాయులు, మల్లారెడ్డిపల్లి గ్రామస్తులు,



వీణవంక ప్రతినిధి, నవంబర్ 11( తెలంగాణ పత్రిక).

పెద్దపల్లి జిల్లాలోని గర్రెపల్లి గ్రామంలో జరిగిన 69వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 14 వాలీబాల్ పోటిల్లో రెండవ స్థానం సాధించిన కరీంనగర్ జట్టు స్టేట్ మీట్ కి ఎంపికైన జెడ్ పి హెచ్ ఎస్ చల్లూరు విద్యార్థి పూదరి మణిదీప్(మల్లారెడ్డిపల్లి గ్రామం)ను చల్లూరు ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు డి సంపత్ కుమార్ చారి, పీడీ రజిని, సీనియర్ క్రీడాకారులు కర్రె నాని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, క్రీడాకారులు మణిదీప్ ని అభినందించారు.

## సబ్ స్టేషన్ పనులు ఆపాలని నిరాహార దీక్ష



కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 11

కథలాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న 220/132 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ పనులను ఆపేయాలని కోరుతూ గ్రామ యువకులు మంగళవారం రీలే నిరాహార దీక్ష చేపట్టారు సబ్ స్టేషన్ నుంచి వచ్చే రేడియేషన్ ప్రభావం వల్ల సమీపం లోని ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు విద్యార్థులకు ఇబ్బంది కలిగించే ఈ పనులు నినాదాలు చేశారు

## ఎస్సై రవీంద్ర నాయక్ కి అభినందనలు తెలియజేసిన బహుజన్ సమాజ్ పార్టీ హుజూర్ నగర్ అధ్యక్షుడు అమరారపు వెంకటేశ్వర్లు.



సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) నవంబర్ 11

నేరేడుచర్ల మండల కేంద్రం నందు ఎస్సై రవీందర్ నాయక్ నీ కలిసి అభినందనలు తెలిపిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో రవీందర్ నాయక్ ని సన్మానించిన పిదప నాయకులు మాట్లాడుతూ సోమారం గ్రామంలో శనివారం న జరిగిన అకస్మాత్తుగా మూసీ నదిలో పడి చనిపోయిన సుస్మిత డెడ్ బాడీని నేడు చర్ల ఎస్సై రవీందర్ నాయక్ గజ ఈతగాళ్ల సహాయంతో శోధించి దగ్గరుండి సుస్మిత డెడ్ బాడీని వారి తల్లిదండ్రులకు అప్పగించినందుకు గాను విధి నిర్వహణలో ఆయన చేసిన కృషికి బహుజన్ సమాజ్ పార్టీ తరపున అభినందించడం జరిగింది అదేవిధంగా సీఐ చరమంద రాజుని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించడం జరిగింది ఈ అభినందన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కొండమీది నరసింహారావు నియోజకవర్గ కార్యదర్శి పెదపంగా సురేష్ బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైతు హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్‌గా బొట్టుపల్లి జయరాం ఎన్నిక



వాంకిడి, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):-

కొమురం భీం జిల్లా కేంద్రంలోని మాలి సంక్షేమ సంఘం కార్యాలయం లో జరిగిన రైతు హక్కుల పోరాట సమితి సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వాంకిడి మండలం మండోకర్ వాడకు చెందిన బొట్టుపల్లి జయరాం జిల్లా కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా నాయకులు, సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రైతుల హక్కుల సాధన కోసం సమితి బలంగా పోరాటం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో జిల్లా స్థాయి నాయకులు, మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్‌గా కొండి సతీష్.



పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్‌గా జిల్లా కేంద్రం రంగంపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, సామాజిక ఉద్యమ కారుడు కొండి సతీష్‌ను నియమించినట్లు జిల్లా చైర్మన్ దాసరి ఉష తెలిపారు. ఈమేరకు మంగళవారం సతీష్‌కు ఉష నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగ బద్ధంగా 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని అన్నారు. జిల్లాలోని వివిధ బీసీ సంఘాలు, కుల సంఘాలు,యువజన సంఘాలను కలుపుకొని సమిష్టిగా పోరాడుతామన్నారు. బీసీలు రాజ్యాధికారం చేపట్టే విధంగా ప్రత్యేక కార్యాచరణతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీలను సంఘటితం చేస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడే విధంగా బీసీ జేఏసీ పనిచేస్తుందని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో జిల్లా వైస్ చైర్మన్‌గా అవకాశం ఇచ్చిన రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ ఛైర్మెన్ జాజుల శ్రీనివాస్, జిల్లా చైర్మన్ దాసరి ఉషలకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల వారసత్వ హక్కు కొనసాగించాలి

- మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించిన
- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ కమిటీ సమావేశం స్థానిక వ్యవసాయ మార్కెట్లో మంగళవారం మహం కాళి సురేష్ అధ్యక్షతనజరిగిన సమావేశం లో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ,మున్సిపాలిటీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు ఉన్న వారసత్వ హక్కును నిర్వీర్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందిస్తున్న కార్మికులకు అనారోగ్యం బారిన పడిన 60 సంవత్సరాలు పూర్తయిన, అకాల మరణం చెందిన వారి కుటుంబ సభ్యులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో ఉద్యోగం కల్పించే విధానం



ఇప్పటివరకు కొనసాగిందని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఆ విధానాన్ని రద్దు చేస్తూ కొత్తగా కార్మికుని విధుల్లోకి తీసుకోవాలంటే ప్రభుత్వ అనుమతి పొందాలని ఉత్తర్వులు ఇచ్చింది, దీనితో అనేకమంది కార్మికుల వారసత్వ హక్కు ప్రశ్నార్థకంగా మారింది, గత మూడు నెలల కాలంలో పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి సుల్తానాబాద్ రామగుండం మునిసిపాలిటీల లో పనిచేస్తున్న 5 మంది మున్సిపల్ కార్మికులు అనారోగ్యంతో చనిపోయారు, వారి స్థానంలో కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తులు చేసిన ప్రభుత్వ నిబంధనలు అడ్డుగా ఉన్నాయని అధికారులు విధిలోకి తీసుకోవడం లేదు, దీనితో ఆ పేద మున్సిపల్ కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును ఉపసంహరించు కొని గతంలో మాదిరిగా మున్సిపల్ కార్మికుల వారసత్వ హక్కును కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశం లో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి,పెద్దపల్లి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి బొంకూరి సాగర్, నాయకులు మద్దెల రాజయ్య, బొంకురి శంకర్,చింతల మరియా,ఆరేపల్లి ప్రమీల,భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చెరుపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

- మద్దతు ధరతో రైతులకు లాభం చేకూరుతుంది
- సొసైటీ చైర్మన్ తోట రమేష్

ములుగు, మంగపేట, నవంబరు11(తెలంగాణ పత్రిక) :

ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏ గ్రేడు రకానికి రూ.2389,కామన్ రకానికి రూ.2369 మద్దతు ధరతో రైతులకు లాభం చేకూరుతుందని సొసైటీ చైర్మన్ తోట రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని చెరుపల్లి, తిమ్మంపేట, బాలన్నగూడెం, కొత్తపే, కత్తిగూడెం, రామచంద్రుని పేట, వాగొడ్డుగూడెం పంచాయతీల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీఈవో అల్లి గౌరమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ తోట



రమేష్ మాట్లాడుతూ రైతులు ఆయా పంచాయతీల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.నిర్దేశించిన మాయిశ్చర్ తో ధాన్యం కాంటాలు వేసి నిర్వాహకులకు సహకరించాలన్నారు. నిర్వాహకులు సైతం ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్, తాగునీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి రైతులకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, అయోరి యానయ్య,పూజారి సురేదర్, బరపాటి నర్సింహారావు,వడ్డారపు లక్ష్మి నారాయణ, నారెడ్ల పురుషోత్తం, ముక్కెర నర్సయ్య, పూజారి నరేందర్, పూజారి వెంకన్న, రైతులు చిలకమర్రి శ్రీనివాస్, అచ్చే వెంకన్న , సాధనపల్లి చాదర్రావు మరియు సెటర్ల ఇంచార్జ్ చెట్టుపెల్లి ముకుందాం పాల్గొన్నారు.

# అభివృద్ధికి విద్య ఒక్కటే మార్గం

- మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి
- జిల్లా కలెక్టర్ తేజేస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా బ్యూరో (తెలంగాణ పత్రిక): నవంబర్ 11

విద్య ద్వారా ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి చేశారు. జిల్లా కలెక్టర్ తేజేస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మౌలానా అబుల్ కాలం ఆజాద్ ఆశయాల కనుగుణంగా ఉన్నత విద్య ను అభ్యసించే వారి సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా మంగళవారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా, స్వతంత్ర సమరయోధుడుగా సేవలందించారని కలెక్టర్ అన్నారు. ఆనాటి పరిస్థితుల దృష్ట్యా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా, బెంగాల్ కరువును దృష్టిలో ఉంచుకొని దేశానికి స్వాతంత్రం వస్తే తప్ప దేశ ప్రజలకు స్వేచ్ఛదక్కదని స్వతంత్రం కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బెంగాలీ, అరబ్బీ పర్షియా, ఉర్దూ, ఇంగ్లీష్ వంటి ఎన్నో భాషలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రావీన్యుడని, మైనార్టీ వర్గాల వారి సంక్షేమం కోసం ప్రత్యేకించి ఉర్దూ వార్తాపత్రికలను సైతం తెప్పించారని అన్నారు. ముస్లిం కమ్యూనిటీలో సాంఘిక సంస్కరణల కోసం కృషి చేశారని, అన్ని





రంగాలలో ముస్లింలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుకున్నారని, ఐఐటీలు , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, జామియా ఇస్లామీయ యూనివర్సిటీ తో పాటు, ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేశారని, ప్రజల్లో విద్య ద్వారా చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేశారని, అభివృద్ధికి విద్య ఒక్కటే మార్గమని ఆయన ప్రగాఢంగా విశ్వసించారని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చరిత్రను పాఠశాల విద్యార్థులకు పాఠశాల విద్యలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా సూర్యాపేట జిల్లాలో విద్యలో నాణ్యత తో పాటు, అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు అన్ని స్థాయిలలో జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నదని, కేజీబీవీలు ,మోడల్ పాఠశాలలు అన్ని విద్యాసంస్థల్లో మార్పుల కోసం కృషి చేస్తున్నామన్నారు. అయితే పాఠశాల విద్య తర్వాత మధ్యలో బడిమాని వేసే వారి సంఖ్య పెరిగిపోతున్నదని, అందులో ప్రత్యేకించి ముస్లిం మైనార్టీల సంఖ్య ఎక్కువగా ఉందని, ఉన్నత విద్యలో మైనార్టీ విద్యార్థుల శాతం తక్కువగా ఉందని, దీనిని పెంచాల్సిన అవసరం ఉందని ,చదివితేనే భవిష్యత్తు బాగుంటుందన్న విషయాన్ని అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందని, జిల్లాలో ఎంతో మంది ఇంకా ఉన్నత స్థాయి చదువులకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు మైనార్టీసంస్థలు సైతం విద్యాపరంగా అధునాతన సౌకర్యాలు, అలాగే అందరిని చదివించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహించి ముందుకు తీసుకు వెళ్ళడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని, సూర్యాపేట జిల్లాను అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ ,పలువురు మైనార్టీ పెద్దలు కలీం అహ్మద్,అబూబాకర్ సిద్ధికి, అంజద్ అలీ, టిఎన్జీవో సెక్రటరీ శ్యామ్ తదితరులు మాట్లాడారు. మత పెద్ద అక్తర్ మౌలానా, ముస్లిం మైనారిటీ లీడర్ , అంజద్ అలీ, తెలంగాణ మైనారిటీస్ ఎంప్లాయీస్ ప్రెసిడెంట్ షేక్ బడే సాబ్, స్కూల్ అసిస్టెంట్ జాఫర్ షేక్, అడ్వకేట్,ఉర్దూ జర్నలిస్ట్ ఖలీల్ అహ్మద్, వక్ఫ్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ అబూబాకర్ సిద్ధఖి, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ షేక్ గౌస్,ఉర్దూ జర్నలిస్ట్ ఖలీల్ అహ్మద్ అఫిజ్,ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, డి టి ఓ రవి కుమార్,డి డబ్ల్యూ ఓ నరసింహ రావు, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ఏ డి ఎస్ ఎల్ ఆర్ శ్రీనివాసరెడ్డి,డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి ముధోల్ కేజీబీవి పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

ముధోల్: 11 నవంబర్ (తెలంగాణ పత్రిక)



పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని జిల్లా విద్యాధికారి భోజన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ చదువుకోని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలన్నారు. ముధోల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మంచి ఫలితాలను సాధిస్తుందని అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయడం ను అభినందించారు. రాబోయే పదోతరగతి ఫలితాల్లో ముందంజలో ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఫరత్ బేగం కు పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఆయన వెంట ఏ ఎస్ పీ సమన్వయ కోఆర్డినేటర్ లింబాద్రి తో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు

# కేఎస్‌పీపీలో విద్యా షా ‘రంగ్ సుఫియానా’తో మంత్రముగ్ధులు చేసిన ప్రేక్షకులు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 11 తెలంగాణ పత్రిక

ప్రఖ్యాత గాయని, స్వరకర్త, రచయిత్రి విద్యా షా సూఫీ సంగీత ప్రదర్శన రంగ్ సుఫియానాతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం – కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్‌పీపీ)లో మంగళవారం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు . ‘సంస్కృతి’ పేరిట కేఎస్‌పీపీ నిర్వహించిన తొలి సాంస్కృతిక కార్యక్రమం ఇది. ప్రదర్శనలో విద్యా షా తన మధుర గాత్రంతో, భావవ్యక్తీకరణతో ప్రేక్షకుల హృదయాలను కదిలించారు.దక్షిణ భారత కుటుంబం లో జన్మించి, కర్ణాటక సంగీతంలో శిక్షణ పొందిన ఆమె హిందుస్తానీ, తుమ్రీ, దాద్రా, సూఫీ సంగీతాల ను సమాన అభిరుచితో సాధన చేశారు. “సంగీతం హృదయాలను తాకినప్పుడే దాని సారాంశం ప్రతి ఫలిస్తుంది” అని ఆమె ప్రదర్శనలో చెప్పిన ఆలోచన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సారంగి పై కమల్ అహ్మద్, తబలాపై సర్దార్ ఖాన్, కీబోర్డుపై ఉమర్ ఖాన్, ప్యాడ్‌పై మానస్ దాస్ గుప్తా విద్యా షాకు సంగీత సహకారం అందించారు.





ప్రముఖ గాయని విద్యా షా గురించి: న్యూఢిల్లీకి చెందిన విద్యా షా ఉత్తర భారత శాస్త్రీయ సంగీతం లో శుభ ముద్గల్, ముజాహిద్ హుస్సేన్ ఖాన్, శాంతి హిరానంద్ ల వద్ద శిక్షణ పొందే ముందు కర్ణాటక సంగీతాన్ని నేర్చుకున్నారు. ఆమె గ్వాలియర్‌లోని తాన్సేన్ సమరోహ్, వాషింగ్టన్ డీసీ లోని కెన్నెడీ సెంటర్, న్యూయార్క్‌లోని ఆసియా సొసైటీ, బెర్లిన లోని బోడే మ్యూజియం వంటి ప్రతిష్ఠాత్మక వేదికల పై ప్రదర్శనలు ఇచ్చారు. ‘ఉమెన్ ఆన్ రికార్డ్’ ప్రాజెక్ట్‌కు చార్లెస్ వాలెస్ అవార్డు లభించింది. భారత ప్రభుత్వ సీనియర్ ఫెలోషిప్తో పాటు,భక్తి కవయిత్రుల పై చేసిన పరిశోధనకు ఠాగూర్ స్కాలర్‌షిప్ (2023) అందుకున్నారు. ‘జల్సా: ఇండియన్ ఉమెన్స్ జర్నీ ఫ్రమ్ ది సలోన్ టు ది స్టూడియో’ (తులిక బుక్స్) రచయిత్రిగా ఆమె ప్రసిద్ధి పొందారు. గోవా విశ్వ విద్యాలయంలో (2016–20) నానా షిర్గావ్కర్ చైర్ ప్రొఫెసర్గా భారతీయ సంగీత విభాగంలో సేవలందిం చారు. ‘మాంటో’ చిత్రంలో ‘బోల్ కే లబ్ ఆజాద్ హై తేరే’ పాటతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమె ప్రస్తుతం భారతీయ అస్పృశ్య సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు అంకితమైన భూమా ట్రస్టు డైరెక్టర్‌గా ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ ప్రారంభం

**– పోలింగ్ సరళిని పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 11.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ఈ రోజు షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని పోలింగ్ బూత్ నంబర్ 12, 14, 16, 17, 18, 23 కేంద్రాలను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ప్రతి బూత్ వద్ద పోలింగ్ శాంతియుతంగా జరుగుతున్న విధానాన్ని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమని, ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించడం



ద్వారా మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవచ్చని తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ శాతం మందకొడిగా కొనసాగినప్పటికీ, ప్రజలు పెద్ద ఎత్తున బయటకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఓటు వేయాలని, ఇది ప్రజాస్వామ్య బలాన్ని పెంచుతుందని అన్నారు.పోలింగ్ కేంద్రాల లో వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలను, పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ప్రజల సౌకర్యార్థం అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు ప్రతి పౌరుడి గౌరవ చిహ్నమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా తమ ఓటు హక్కును వినియోగించాలని గంగాధర్ రెడ్డి పిలుపునిచ్చారు. మొత్తానికి ప్రజాస్వామ్య పండుగగా భావించే ఈ ఎన్నికల్లో అందరూ చురుకుగా పాల్గొని అధిక శాతంలో పోలింగ్ నమోదు చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# గంజాయి రహిత సమాజం కోసం కృషి చేద్దాం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 11:

జగద్గిరిగుట్టలో గంజాయి వ్యసనం నిర్మూలన దిశగా ప్రజలు, రాజకీయ నాయకులు, బస్తీ కమిటీలు ఒకే వేదికపైకి వచ్చి గళమెత్తారు. “గంజాయిలేని సమాజం నిర్మిద్దాం” అనే పిలుపుతో ప్రారంభమైన ఈ ఉద్యమం స్థానికంగా విస్తృత చైతన్యాన్ని కలిగించింది. జగద్గిరిగుట్ట కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గంజాయి వ్యతిరేక సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బస్తీ కమిటీ ప్రతినిధులు పాల్గొని పలు కీలక తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ గంజాయి అమ్మకాలు చేసే వారికీ, సేవించేవారికీ ఇళ్లు కిరాయికి ఇవ్వకూడదని,



గంజాయి కేసుల్లో పట్టుబడినవారిని బస్తీలనుండి బహిష్కరించాలని నిర్ణయించారు. ప్రతి బస్తీలో గంజాయి వ్యతిరేక కమిటీలను ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని తీర్మానం చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14న జగద్గిరిగుట్టలో వేలాదిమంది పాల్గొనే మానవహారం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. గంజాయి రహిత సమాజం నిర్మాణం కోసం ఇది ఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యేసు రత్నం, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్, రాములు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు గణేష్, యువజన నాయకులు సాయి పంతుల, పవన్ రెడ్డి, జనసేన సతీష్, బిజెపి హనుమంతు చారి, ప్రజానాట్య మండలి బాబు, ఏఐటీయూసీ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు తొండ వెంకట్, త్రివేణి, మనోహర్ చారి, సందీప్, విజయ్, నరసింహారెడ్డి, సుంకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కుసంగి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం

**– గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశువులకు టీకాలు ఇప్పించాలి**

**– జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా,,ఎస్ వెంకటయ్య**

టేక్మాల్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు టీకాల మరియు మెగా పశువైద్య శిబిరము మంగళవారం నాడు టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. జాతీయ పశువైద్య నియంత్రణ పథకంలో భాగంగా అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వ తేదీ వరకు జిల్లా లోని అన్ని మండలలో గల జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యం లో 1, 52, 534 పాడి రైతులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



ఇవ్వడం జరుగుతుంది అని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్. వెంకటయ్య గారు తెలిపారు. గాలికుంటు వ్యాధి యొక్క ప్రాముఖ్యతను వివరించారు.గాలికుంటు వ్యాధి పశువులలో వచ్చే అంటువ్యాధి.ఈ వ్యాధి వచ్చిన పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుంది, ఉత్పాదక శక్తి తగ్గిపోతుంది. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సౌజన్యం తో పాడి రైతులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. 3నెలల పైబడిన పశువులకు మరియు చూడి పశువులకు కూడా కచ్చితంగా టీకాలు ఇప్పించాలని పేర్కొన్నారు.వ్యాధి వచ్చిన తరువాత చికిత్స కన్నా నివారణ ముఖ్యం కాబట్టి పశు పోషకులు కచ్చితంగా టీకాలు ఇప్పించాలని పేర్కొన్నారు. పాడి రైతులకు మేలు జాతి పశు సంపద అభివృద్ధి మరియు పశు గ్రాసాల సాగు ప్రాముఖ్యత,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పశుపాకల పరిశుభ్రత గురించి, దూడలలో నట్టల నివారణ మందులు త్రాగించడం వలన కలుగు ప్రయోజనాల గురించి పశు పోషకులకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారులు డా,,నాగరాజు, డా,,సౌమ్య డా,,నాగార్జున పాటిల్, డా,,ప్రవీణ్, డా,,నిస్సీ జాయిస్ మరియు జూనియర్ వెటరినరీ ఆఫీసర్ ఏం.హన్మంతు, ఎం.సతీష్ కుమార్ మరియు సిబ్బంది కృష్ణ,పరమయ్య గోపాలమిత్ర రవి గ్రామ పశుపోషకులు పాల్గొన్నారు.

## సమాజంలో ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామల దేవి

వీణవంక ప్రతినిధి, నవంబర్ 11 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్నేహిత రెండవ దశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకి సంబంధించిన సేఫ్ టచ్, అన్ సేప్ టచ్, చైల్డ్ మ్యారేజ్, ఫోన్ అడిక్ట్, డ్రగ్ అడిక్ట్,పోషకాహారం, ఆరోగ్యం తదితర అంశాలపై వివరించారు.ఈ కార్యక్రమంలో చల్లూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామలాదేవి మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత అని,ఆడపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై తల్లులు అవగాహనను కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సురేందర్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామలాదేవి, హెల్త్ ఆఫీసర్ సుచరిత, పాఠశాల హెడ్మాస్టర్ శ్రీకాంత్, ఎంపీపీ ఎస్ హెడ్మాస్టర్ ప్రకాషామ్మ, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, విద్యార్థులు, అంగన్వాడి పిల్లలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## అందెశ్రీ పాటలు సజీవంగా ఉంటాయి

**– ప్రజా కవి, గాయకుడు, మహాజన గళం వ్యవస్థాపకులు సురేష్**

దేవరుప్పుల, నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ ప్రజా కవి, ప్రకృతి కవి డాక్టర్ అందెశ్రీ భౌతికంగా మనకు దూరమ య్యాడే తప్ప ఆయన పాటలు చిరకాలం సజీవంగా ఉంటాయని ప్రజా కవి, గాయకుడు మహాజన గళం వ్యవస్థాపక అధ్యక్షులు సురేష్ అన్నారు. మంగళవారం అందెశ్రీ అంత్యక్రియలకు హాజరై నివాళు లర్పించిన అనంతరం మండలంలోని సింగరాజు పల్లిలో ఆయన మాట్లాడుతూ పాఠశాల చదువు లేకుండానే రచయితగా గొప్ప కవిగా ఎదిగిన వ్యక్తి అని కొనియా డారు. ఆయన మరణం తెలంగాణ ప్రజలకు తీరనిలోటు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అందెశ్రీ పోషించాడని గుర్తు చేశారు. మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు అనే పాటతో ప్రజల్లో విశేషమైన పేరును సంపాదించుకున్న అందెశ్రీ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన పాటలు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మ రణీయంగా ఉంటాయన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 18 మందికి 26 వేల జరిమానా

ఇల్లంతకుంట, నవంబర్ 11 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో 18 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని కోర్టు కానిస్టేబుళ్లు తిరుపతి, జీవన్‌లు రెండవ తరగతి మేజిస్ట్రేట్ జయశ్రీ ఎదుట హాజరుపర్చగా, కోర్టు వారిపై మొత్తం 26వేల రూపాయలు జరిమానా విధించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిబంధనలు కఠినంగా అమలవుతాయని ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయం

**– టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హైదరాబాద్ గాంధీభవన్‌లో స్వాతంత్ర్య సమర యోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావు ,టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన కీలక భూమికను వివరించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన త్యాగాలను, పోరాట పటిమను నవ సమాజానికి తెలిసేలా చాటి చెప్పాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడండి

**–తెలంగాణ భూముల పరిరక్షణ సమితి నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య**



ఇబ్రహీంపట్నం నవంబర్ 11(తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ భూములను కొందరు భూ బకాసురులు కబ్జా చేస్తున్నారని, పరిరక్షించాలని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య తహసిల్దార్ సునీత రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. అధ్యక్షులు మచ్చ జంగయ్య మాట్లాడుతూ మంగళ్పల్లి, చింతపల్లి గూడ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 56,57,58,60 ప్రభుత్వ భూమిలలో అక్రమంగా ఇంటి నిర్మాణాలు జరుపుతున్నారని అన్నారు.ఈ యొక్క సర్వే నెంబర్ల మీదుగా పోయే పులంద్రీ వాగులో కూడా రాళ్లు,రప్పలు మట్టి పోసి వాగును పూడుచుతున్నారని అన్నారు.మోకాపైకి సంబంధిత అధికారులను పంపించి అక్రమ ఇండ్ల నిర్మాణాలను నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకొని సర్వే చేయించి అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్ పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## రచయిత అందెశ్రీ కి నివాళులు అర్పించిన దమ్మపేట బార్ అసోసియేషన్

- ఢిల్లీలో బాంబు పేలుడుకు కారణమైన తీవ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మృతులకు సంతాపం



తెలంగాణ పత్రిక/దమ్మపేట(నవంబర్ 11):

తెలంగాణ రాష్ట్ర కవి అందెశ్రీ మరణమునకు మరియు ఢిల్లీలో బాంబు పేలుడు ఘటనలో మరణించిన మృతులకు మంగళవారం దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ సభ్యులు మాట్లాడుతూ ఢిల్లీ పేలుడు ఘటనకు కారణమైన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్ బాబు, లాయర్లు గొంది మురళి మోహన్, లక్కినేని నరేంద్రబాబు, ముప్పిడి శ్యామ్ సుధాకర్, నల్లపు ఉదయ్, దర్గావళి బాలరాజు, అరుణ కుమారి, భవాని కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

- సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎస్.కె సాబీర్ పాషా



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరు కలసికట్టుగా కృషి చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. మంగళవారం చైతన్యం, డ్రగ్స్ పై యుద్ధం పేరిట సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, చుంచుపల్లి మండల సిపిఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి,సుజాత నగర్ మండల సిపిఐ కార్యదర్శి హనుమంత్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వాడకంతో చాలా మంది యువత పెడదోవ పడుతున్నారని, మత్తులో నేరాలు చేస్తూ జైలుకు వెళుతున్నారన్నారు. డ్రగ్స్‌ను అరికట్టడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు.

## పోడు భూముల కుంభకోణం 22 మంది అరెస్టు.



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 11

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిని 12 మంది నకిలీ రైతుల పేర్లతో కాజేస్తున్న 22 మంది ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1.07 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో ఇద్దరు వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఉన్నారని డీసీపీ అంకిత్ కుమార్ తెలిపారు.

## టీబీ బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు పంపిణీ




తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 11

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హన్మకొండ (హెచ్ఎన్కే) జిల్లా శాఖ ఆధ్వర్యంలో 30 మంది టీబీ (క్షయ) వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. 'ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జులై నుంచి ప్రతి నెల ఈ పంపిణీ కొనసాగు తుందని ఛైర్మన్ డా.పి. విజయచందర్ రెడ్డి తెలిపారు.

# సిఐటీయూ మండల కన్వీనర్ గా నిమ్మల మధు ఏకగ్రీవంగా ఎన్నిక

ములకలపల్లి నవంబర్ 11 తెలంగాణ పత్రిక

ములకలపల్లి మండల కేంద్రంలోని సోమవారం రాయల్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన సిఐటియు మండల మహాసభ లో మరో సారి సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో 22 మందిని మండల కమిటీ సభ్యులుగా దుబ్బా ధనలక్ష్మి,బుగ్గా వెంకట నర్సమ్మ, ఓరుగంటి శ్రీను,చిక్కుల శ్రీను, గంటా శ్రీనివాసరావు, వర్క రుక్మధరావు, వగ్గేల దారయ్య,కీసరి జయ, గుగలోతు శంకర్,నల్లి సుజాత, ఎస్కే మస్తాన్,సూరం పుల్లారావు, సంగం అంజమ్మ, ముదిగొండ సావిత్రి, నిమ్మల వెంకటేశ్వర్లు, ఉమా, తేజవత్ క్రాంతి, మారగాని గిరి, చిక్కుల అంజి, బోమ్మ వెంకటేశ్, వీరితో పాటు మరో ఇద్దరిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్మికుల పట్ల బిజెపి



ప్రభుత్వం చులకన భావంతో వ్యవహరిస్తుందని కార్మికులు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తోక్కలని చూస్తే కార్మికులందరిని ఏకం చేసి కార్మిక వర్గ పోరాటాలు నిర్వహిస్తామనిహెచ్చరించారు. కార్మికుల౦దరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తు లో సిఐటియు ఉద్యమాన్ని కార్మికుల వద్దకు తీసుకువెళ్ళి అన్ని రంగాల కార్మికులను చైతన్య పరిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.మండలంలో కార్మికుల సమస్యల పై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చిన కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. మండలంలో అన్ని రంగాల కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి, బుగ్గా వెంకట నర్సమ్మ, ఓరుగంటి శ్రీను, చిక్కుల శ్రీను,వర్క రుక్మధరావు, మేకల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి ప్రాణం ఖరీదు

- మద్యం మత్తులో ప్రమాదం చేసి మహిళ మరణానికి కారణం అయిన వ్యక్తి అరెస్టు
- నిందితుడి అరెస్టు రిమాండ్ కు తరలింపు.
- చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే
- బోథ్ సీఐ గురు స్వామి

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- నవంబర్ 11:-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలోని బజార్హత్నూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ ఒకరు దుర్మరణం చెందిన ఘటనలో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.

వివరాల్లోకి వెళ్తే

నవంబర్ 9, 2025 సాయంత్రం సుమారు 6:30 గంటలకు బజార్హత్నూర్ గ్రామానికి చెందిన చేవుల




రత్నమాల (48 సం) తన కుమారుడు చేవుల లక్ష్మణ్ (22సం)తో కలిసి వ్యవసాయ పనులు ముగించుకొని ఎద్దుల బండి పై గ్రామానికి వెళ్తుండగా, అదే సమయంలో నిందితుడు తరడపు ప్రదీప్ కుమార్ , తన వాహనం కారు నంబర్ 23బిహెచ్5470జి ను మద్యం మత్తులో అత్యంత నిర్లక్ష్యంగా, వేగంగా నడుపుతూ, బజార్హత్నూర్ గ్రామ శివారులో ఎద్దుల బండిని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో బాధితురాలు చేవుల రత్నమాలగాయాలతో అక్కడికక్కడే మరణించగా, కుమారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. దర్యాప్తు ద్వారా నిందితుడు మద్యం సేవించి వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపినట్లు నిర్ధారణ కావడంతో, బోథ్ పోలీసు సీఐ గురు స్వామి పర్యవేక్షణలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వాహనం నడిపే ముందు మద్యం సేవించడం తప్పించుకోవాలని, అలాంటి నిర్లక్ష్య చర్యలు ప్రాణాంతకమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎస్ఐ సాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామినేని హంతకుల అరెస్టు చేయాలి

- డీజీపీకి సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకుల వినతి
- రాజకీయ కక్ష్యలతోనే హత్య
- ఘటన జరిగి 12 రోజులైనా కేసును ఛేదించటంలో నిర్లక్ష్యం

(తెలంగాణ పత్రిక నవంబర్ 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హంతకులను అరెస్ట్ చేయాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెసరకాయల జంగారెడ్డి.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి.శివధర్ రెడ్డికి హైదరాబాదులో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. పార్టీకి చెందిన సామినేని రామారావును అక్టోబర్ 31వ తేదీన పాతర్లపాడు గ్రామంలో ఉదయం 5:30గంటల సమయంలో అతి కిరాతకంగా హత్య చేశారని. ఈ ఘటన జరిగి ఇప్పటికీ 12



రోజులు అవుతున్నా నిందితులను అరెస్టు చేయటంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు. పాతర్లపాడు గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వరరావు, కండ్రా పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లుతో పాటు మరికొందరు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. రాజకీయ కక్షతోనే హత్య రామారావు బతికి ఉంటే సీపీఐ (ఎం)ను ఓడించటం సాధ్యం కాదని భావించి రాజకీయ కక్షలతోనే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని హత్య చేశారని ఆరోపించారు. హంతకులను నేను స్వయంగా చూశాను.. అని వారి పేర్లతో సహా రామారావు భార్య స్వరాజ్యం పోలీసులకు పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితుల ను అరెస్టు చేయకపోవటాన్ని తప్పు పట్టారు. రామారావు నిస్వార్ధ నాయకుడు, వారి స్వగ్రామానికి రెండుసార్లు ఆయన ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యారని తెలిపారు. రామారావు సతీమణి ఒకసారి గ్రామ సర్పంచ్ గా పనిచేసినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు తమ సొంత భూమిని ఇండ్ల స్థలాల కోసం పంచిన చరిత్ర రామారావు కుటుంబానికి ఉందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిగా రామారావు సేవలు అందించారని, సీపీఐ (ఎం)లో దాదాపు 50ఏళ్లుగా కొనసాగు తున్నారని వివరించారు. గత కొంతకాలంగా తన స్వగ్రామం పాతర్లపాడులో ఉంటూ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఇది సహించలేని కాంగ్రెస్ నాయకులు ఆయన ఉంటే రాజకీయంగా తమ మనుగడ సాగదని భావించి, కుట్ర చేసి హత్య చేశారని ఆరోపించారు. ఈ హత్యకు కారణమైన వారందరినీ అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీజీపీకి వినతిపత్రం అందజేశారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక )



కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రతి సంవత్సరం జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన విశిష్ట పాత్రను స్మరించు కుంటూ, స్వాతంత్రం అనంతరం భారత తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి నిరంతరం శ్రమించి, అనేక సంస్కరణలను తీసుకు వచ్చారని పేర్కొన్నారు. మైనారిటీల విద్యా అభివృద్ధి, మహిళా విద్యా ప్రోత్సాహానికి ఆయన చూపిన కృషి ఎంతో విలువైనదని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆలోచనలను, విలువలను అనుసరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# జోగులాంబ అమ్మ ఆశీస్సులతో న్యాయవాదుల రక్షణ చట్టం కోసం ఛలో హైదరాబాద్ పాదయాత్ర

**-మూడవ రోజు పెబ్బేరుకు చేరుకున్న న్యాయవాదుల పాదయాత్ర**

**-అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.శ్రీనివాస్**

వనపర్తి జిల్లా నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)





పెబ్బేరు పట్టణ: న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఈ చట్టం వచ్చే వరకు పోరాటం ఆగదని గద్వాల జిల్లా అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.శ్రీనివాస్ స్పష్టం చేశారు.మంగళవారం ఆయన నేతృత్వంలో ప్రారంభమైన "ఛలో హైదరాబాద్" పాదయాత్ర పెబ్బేరు చేరుకుంది. ఈ సందర్భంగా సుభాష్ చౌక్ వద్ద న్యాయవాదులు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ, "జోగులాంబ అమ్మ వారి ఆశీర్వాదాలతో ఈ పాదయాత్ర ప్రారంభించాం. గత రెండు రోజుల క్రితం అలంపూర్ కోర్టు వద్ద నుండి బయలుదేరి, హైదరాబాద్ వరకు పాదయాత్ర కొనసాగుతుంది. న్యాయవాదులు ఎవరి పక్షంలోనూ ఉండరు, వారు న్యాయం కోసం మాత్రమే పనిచేస్తారు. అయినప్పటికీ, న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయి, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయం" అని పేర్కొన్నారు. దాడులు జరిగిన ప్రతిసారీ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించాల్సిన పరిస్థితి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "న్యాయవాదుల రక్షణ చట్టం అమలు అయ్యే వరకు మా పోరాటం ఆగదు. ఈ పాదయాత్ర ద్వారా ప్రభుత్వ దృష్టికి మా డిమాండ్‌ను తీసుకెళ్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అడ్వకేట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అనంతరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, కొల్లాపూర్ అధ్యక్షుడు నాగరాజు, అలంపూర్ న్యాయవాదులు నరసింహ, నాగరాజు యాదవ్, శ్రీధర్ రెడ్డి, యాకూబ్, నాగయ్య, ఆంజనేయులు, గజేంద్ర గౌడ్, వనపర్తి న్యాయవాదులు గోపాల్ రెడ్డి, మోహన్‌కుమార్, దినేష్ రెడ్డి, తిరుపతయ్య గౌడ్, వెంకటరమణ, కొల్లాపూర్ న్యాయవాదులు రాజేష్, ఉపేందర్, జె.సి. కుర్మయ్య, తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలి

**-యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్.**

హుజురాబాద్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలను అధికారులతో కలిసి యువజన కాంగ్రెస్ నాయకులు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంఈఓ అధికారులకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలసత్వానికి అధికారులు తావు ఇవ్వవద్దని సూచించారు. విద్యాధికారులు తరచూ పాఠశాలలు తనిఖీ చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే అధికారులు,సిబ్బందిపై ప్రభుత్వ చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని విధుల నుంచి తొలగించేందుకు ప్రభుత్వం వెనకాడదని అన్నారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో, వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా బుడిగె శ్రీకాంత్ గుర్తు చేశారు. విద్యార్థుల విషయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ, కొందరి సిబ్బంది నిర్లక్ష్యం వల్ల అప్రతిష్టపాలుకు దారితీస్తుందని, అటువంటి శక్తుల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, బాధ్యులైన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు బండి పవన్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి అజయ్, నాయకులు లక్ష్మణ్, గణేష్, ఆయుబ్, అఫ్రోజ్ తదితరులు ఉన్నారు.

# మిరప పంటను సందర్శించిన కె.వి కే శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 11:



ఏనుకూరు మండలంలో మిరప పంటను సందర్శించిన డా వి. చైతన్య ఉద్యాన శాస్త్రవేత్త, శ్రీమతి ఫణి శ్రీ, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త, విజ్ఞాన కేంద్రం వైరా, ఏన్కూరు వ్యవసాయ అధికారి ఏ నరసింహారావు, ప్రస్తుతం మిరప నాశించే చీడ పీడలలో ప్రధానమైనవి ఎండు తెగులు మరియు నల్ల తామర పురుగు. ఎండు తెగులు లక్షణాలు: తెగులు సోకిన మొక్క పై భాగంలోని ఆకులు లేత పసుపు రంగుకి మారి ఎండిపోతాయి. తర్వాత చెట్టు మొత్తం ఎండిపోతుంది. ఎండిన మొక్కలను పీకి కాండము మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు నిలువు చారలు కాండం మొదలు భాగంలోనూ, వేర్లలోనూ కనిపిస్తాయి. నివారణ: 3గ్రా కాపర్ ఆక్సి క్లోరైడ్ , కాపర్ హైడ్రాక్సైడ్ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్క మొదళ్లలో పోయాలి. రెండు కేజీల ట్రైకోడెర్మా విరిడి ని 90 కిలోల పశువుల ఎరువు మరియు 10 కిలోల వేప పిండి తో కలిపి నీరు చల్లి గోన సంచులతో కప్పాలి. 15 రోజుల తర్వాత తెల్లని, ఆకుపచ్చ శిలీంద్రం పెరుగుదల కనిపించగానే మిరప మొక్కల సాళ్లలో చల్లాలి. తామర పురుగులు: తామర పురుగుల యొక్క పిల్ల మరియు తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో, పూలల్లో, కాయలపై ఆశించి రసాన్ని పీలుస్తాయి. దీనివల్ల పూలు వాడిపోయి, కాయ అభివృద్ధి చెందదు. కాయలపై ఆశించి రసాన్ని పీల్చడం కారణంగా కాయలు పొట్టిగా తయారవుతాయి మరియు వంకర్లు తిరుగుతాయి. నివారణ: నీలిరంగు జిగురు అట్టలను 25-35 / ఎకరానికి చొప్పున ఏర్పాటు చేసుకోవాలి. జీవ నియంత్రకాలైన బవేరియా బాసియానా 5 మి లీ లేదా లెకాని సేలియం లెకాని లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. రసాయనక పురుగు మందులైన ఫిప్రోనిల్ 5% ఎస్ సి 2 మి లీ, ఇమిడా క్లోప్రిడ్ 17.80 % ఎస్ ఎల్ 0.3 మి లీ లేదా స్పైనోషాడ్ 45% ఎస్ సి 0.3 గ్రాములు, స్పైరో టెట్రా మ్యాట్ 15.31% డబ్ల్యూ/డబ్ల్యూ ఓ డి 0.8 గ్రా, ఇమామెక్టిన్ బెంజోయేట్ 1.50%o ఫిప్రోనిల్ 03.50% ఎస్. సి 1 మి లీ, టోల్ఫెన్ పైరాయిడ్ 15% ఈ సి 2 మి లీ, హెగ్జీ తయజాక్స్ 3.5%oబీ డైపెన్థియూరాన్ 42% డబ్ల్యూ డి జి 1.3 గా లీటర్ నీటికి కలుపుకొని వారం రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

# స్వకృషి ఉద్యమానికి రామారెడ్డి సేవలు మరువలేనివి

**-సిడిఎఫ్ అధ్యక్షురాలు కాసర్ల జయప్రద**

**-ఘనంగా రామారెడ్డి సంతాప సభ**

నర్సంపేట నవంబర్ 11 తెలంగాణ పత్రిక



సహకార వికాస సంస్థ వ్యవస్థాపకులు,స్వకృషి సహకార ఉద్యమం ప్రథమ కార్యకర్త మామిడి రామారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా ఆయన సంతాప సభ నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ రిసార్ట్ లో మంగళవారం జరిగింది.సిడీఎఫ్ ఆధ్వర్యంలో నర్సంపేట క్లస్టర్ పరిధిలోని దుగ్గొండి,నర్సంపేట,మందపల్లి, ముగ్దుంపురం,ఊకల్ మహిళా, పురుషుల పొదుపు సమితీల పరిధిలోని సంఘాల ప్రతినిధులతో కలిసి సంతాప సభ ఏర్పాటు చేశారు.ముందుగా రామారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.స్వకృషి సహకార ఉద్యమంలో రామారెడ్డి చేసిన సేవలు,సహకార వికాస సంస్థ ఏర్పాటు చేసి సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన మహిళా,పురుషుల పొదుపు సంఘాల ప్రజలకు అందుతున్న సమాచారం ఫలాల పట్ల పలు సంఘాల ప్రతినిధులు గుర్తుకు చేశారు.సహకార వికాస సంస్థ అధ్యక్షురాలు కాసర్ల జయప్రద మాట్లాడుతూ మామిడి రామారెడ్డి హైదారాబాద్ లో జన్మించిన ఆయన గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు,ప్రజలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో నిస్వార్థంగా సీడీఎఫ్ ను వరంగల్ జిల్లా కేంద్రంలో ఆనాడు ఏర్పాటు చేయగా నేడు ఆ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి స్థానం లాంటి హోదా వచ్చిన నేపథ్యంలో స్వకృషి సహకార ఉద్యమాన్ని మారుమూల గ్రామాల్లోని తీసుకచ్చారని ఆమె తెలియజేశారు.రామారెడ్డి ఆశయ సాధనే ధ్యేయంగా సంఘాల ప్రతినిధులు,ఉద్యోగులు పాటుపడాలని ఈ సందర్భంగా కోరారు.ఈ సంతాప సభలో సిడీఎఫ్ మేనేజర్ లక్ష్మణ్ ,కోశాధికారి రేవతి,వికాస,సహా వికాస అధికారులు రవీందర్,భాస్కర్,స్రవంతి,కవిత,సమితిల అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్,కుమారస్వామి,రాజు,రత్నాకర్ రెడ్డి, శ్రీదేవి లక్ష్మీ లక్ష్మీ యాదమ్మ లావణ్య సవిత,దాన్య విత్తన సంఘం అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి,నామాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మార్చాలలో ఉచిత వైద్య శిబిరం....



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)నవంబర్ 11

కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో మహిత హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శివరాం ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది.మహిత హాస్పిటల్ కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ కె.యశోద బాయి మరియు డా.సురేష్ , డా.రాజు, 400 మందికి ఉచితంగా బిపి, షుగర్,టెస్టులు చేసిన అనంతరం ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆరోగ్యం మెరుగు పరుచుకోవడానికి క్యాంపు నిర్వహించడం జరిగింది అన్నారు.హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది ఏజస్, కిరణ్,స్టాఫ్ మెంబర్స్ గీత, అజహర్, రఘు,ప్రశాంత్, హరి, అశోక్, నరేష్, బిందు ,ప్రియాంక, లక్ష్మమ్మ, సందీప్, వెంకటేశ్, రాజశేఖర్, సాయి, మార్చాల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య , మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కడల మల్లేష్ సంతోష్ , మాజీ ఉప సర్పంచ్ మదన్మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం,దున్న భాస్కర్ , కల్వకుర్తి మండల బీ ఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు వట్టేపు కిషోర్, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు నిజాం సర్కార్, వజ్ర లింగం, పల్స జంగయ్య గౌడ్, తాండ్ర తిరుపతి మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# చింత వెంకన్నకు పరామర్శ

**-మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**



డోర్నకల్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాలి బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న ను పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు , ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని,వైద్యుల సూచనల ప్రకారం సమయానుసారం మందులు వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని తగు సూచనలు తెలిపారు, వారి వెంట మరిపెడ మున్సిపల్ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ రేఖ లలిత వెంకటేశ్వర్లు, వీరబోయిన మురళి, కొక్కు సునీల్, చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారి బాధ్యతలు స్వీకరించిన చైతన్య జైని

(తెలంగాణ పత్రిక నవంబర్ 11 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



జిల్లా విద్యాశాఖ అధికారి (DEO)గా ఇటీవల నియమితులైన చైతన్య జైని, మంగళవారం తన బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్తీక మాస ఉసిరి వన భోజన మహోత్సవం

వనపర్తి జిల్లా నవంబర్ 11 (తెలంగాణ పత్రిక) పెబ్బేరు:



కార్తీక మాసం సందర్భంగా పురస్కరించుకొని కార్తీకమాసంలో భక్తులు ఉసిరి వనభోజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పెబ్బేరు పట్టణంలో కార్తీకమాసంలో కార్తీకమాస దీక్షలు చేపట్టిన మహిళలు కుటుంబ సమేతంగా మంగళవారం బీచుపల్లి, రంగాపురం ఆంజనేయస్వామి వనంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు, ఉసిరి చెట్టుకు ద్వారా బంధనం చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అందరు మహిళలు కలిసి వనంలోనే వనభోజన కార్యక్రమాన్ని ఆచరించారు. కార్తీక మాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉసిరి చెట్టు పూజలు నిర్వహించి వన భోజనాలు చేశారు. కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయి ఆలయ సేవా సమితి సభ్యులు, అయ్యప్ప స్వాములు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 137వ డా"మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



**వనపర్తి జిల్లా నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ఉర్దూ మీడియం స్కూల్ నందు స్వాతంత్ర సమరయోధులు భారత రత్న తొలి విద్య శాఖ మంత్రి డా"మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి.ఆఫ్రోజ్ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యశాఖ మంత్రిగా విద్య అభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప మహానుభావుడు స్వాతంత్ర్య సమరయోధుడు,డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధన కోసం వారి స్ఫూర్తిగా పని చేయాలని ప్రతి ఒక్కరికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఐఎం జనరల్ సెక్రెటరీ అమెర్, జాయింట్ సెక్రటరీ మస్తాన్, హాజీ, ఉర్దూ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు ఫిరోజ్,తదితరులు పాల్గొన్నారు.

## యంగంపల్లి గ్రామంలో కరెంటు కోతకు శాశ్వత పరిష్కారం

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు..

-నాగర్ కర్నూల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వంశీ

**నవంబర్ 11 (తెలంగాణ పత్రిక):** కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామానికి కరెంటు కోతతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో వెల్దండ మండలం రాచూరు సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా ఉండేది,వర్షాల కారణంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉండడంతో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా యంగంపల్లి గ్రామానికి మూడు ఫేసుల కరెంటు 24 గంటల తో పాటు ఉండేటట్టు సమస్యను పరిష్కరించినందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి యంగంపల్లి గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



## మౌలానా అబుల్ కలాం జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న

-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి




**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,11 (తెలంగాణ పత్రిక):** మెదక్ జిల్లా కేంద్రంలో గల మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాతీయ విద్య దినోత్సవ వేడుకల్లో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు పలు బహుమతులు అందజేశారు. అనంతరం సుహాసిని రెడ్డి మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జరుపుకునే జాతీయ విద్య దినోత్సవం వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. అందరూ కలిసిమెలిసిగా ఉండాలని పాఠశాలలో విద్యకు అందరూ సమానమే అని అన్నారు.




# లోక్ అదాలత్ - ప్రజలకు త్వరగా న్యాయం అందించడానికి విలువైన అవకాశం

-స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి రాజీయే రాజమార్గం.

-మెదక్ జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు

**వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,11 (తెలంగాణ పత్రిక):** మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు, ఈ నెల 15వ తేదీన జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, తక్కువ ఖర్చుతో, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం - కుటుంబ



సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు అని వివరించారు.

**మెదక్ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచిస్తూ**

చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని, రాజీ అంటే విజయం వైపు దారితీసే నిజమైన మార్గమాని పేర్కొన్నారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అదే విధంగా జిల్లా పోలీసు అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, కోర్టు విధులు నిర్వర్తించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తమ కేసులు లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవాలనుకునే వారు సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులను సంప్రదించాలని ఎస్పీ గారు సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందుతుందని ఎస్పీ అన్నారు.

# సీఎం సహాయనిధి పథకం పేద ప్రజలకు వరం

-టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం నవంబర్ 11(తెలంగాణ పత్రిక ):-** పేద ప్రజలకు సీఎం సహాయనిది పథకం వరం లాంటిదని టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్ పల్లి పటేల్ గూడా గ్రామానికి చెందిన బోడిగే బుగ్గమ్మ 60 వేల రూపాయలు,మంచాల మండలం దాద్ పల్లి అనుబంధ గ్రామం వెంకటేశ్వర తండా కు చెందిన పలియా కళావతి 60 వేల రూపాయల సీఎం



సహాయనిధి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం వల్ల పేదలకు ఎంతో ఆర్థిక మేలు జరుగుతుందన్నారు.అనారోగ్యంతో వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం ఎంతో



సహాయపడుతుందని అన్నారు.ఆపద సమయంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని పరిశీలించిన ఎంపీడీవో

**ఊరుకొండ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో మంగళవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పరిశీలన నిమిత్తం ఊర్కొండపేట, జకినాలపల్లి గ్రామాలను ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించడం జరిగింది. మంజూరు అయిన ప్రతి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పరిశీలించగా,ఇప్పటి వరకు ఊర్కొండపేట గ్రామంలో మొత్తం 24 ఇండ్లు మంజూరు కాగా అందులో బేస్మెంట్ పూర్తి అయినవి 7 ఇండ్లు,రూఫ్ లెవెల్ వరకు పూర్తి అయినవి 5 ఇండ్లు, స్లాబ్ వేయబడినవి 9 ఇండ్లు,పాత బెనిఫిషరీ గా ఒకరు,స్థలం ఇబ్బందితో 2 ఇండ్లు నిర్మాణం కాబడలేదు. ఈ ఊర్కొండపేట గ్రామానికి మొత్తం రూ.24 లక్షలు విడుదల అయ్యాయని అన్నారు.అలాగే జకినాలపల్లి గ్రామంలో మొత్తం 18 ఇండ్లకు గాను బిలో



బేస్మెంట్ లెవెల్ 3 ఇండ్లు,బేస్మెంట్ పూర్తి అయినవి 7 ఇండ్లు,రూఫ్ లెవెల్ పూర్తి అయినవి 3 ఇండ్లు,స్లాబ్ పూర్తి అయినవి 2 ఇండ్లు,ఇంకా ప్రారంభించనివి ముగ్గురు లబ్ధిదారులు ఉన్నారని అన్నారు.జకినాలపల్లి గ్రామానికి ఇప్పటి వరకు మొత్తం రూ.12 లక్షలు విడుదల అయ్యాయని.వివిధ దశల్లో ప్రగతిలో ఉన్న లబ్ధిదారులు త్వరగా పనులు పూర్తి చేసుకొనుటకు ఎంపీడీవో సూచనలు చేయడం



జరిగింది.ఈ రెండు గ్రామాల్లో పారిశుధ్య పనుల్లో భాగంగా ఇండ్ల మధ్యలో ఖాళీ స్థలంలో పెరిగిన పిచ్చిమొక్కలు, కంప చెట్లు తొలగించుటకు సంబంధిత ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయుటకు పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భనలో ఎంపీడీవో కృష్ణయ్యతో పాటు ఇబ్రహీం, ముస్తఫా పంచాయతీ కార్యదర్శులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## తనకు కనీసం సమాచారం లేకుండా కమిటీలు ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించిన

-మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్, వనమా వెంకటేశ్వరరావు

**కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కొత్తగూడెం నియోజకవర్గం లో చుంచుపల్లి,మండలం-1,చుంచుపల్లి మండలం - 2 శాఖలకు మండల అధ్యక్షులను మరియు సుజాత నగర్ మండలం కు నూతన అధ్యక్షులను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు కనీసం తనను సంప్రదించ కుండా తను కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జీ గా ఉన్న తనకు కనీసం సమాచారం లేకుండా కమిటీలు ప్రకటించడాన్ని వనమా వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. తన రాజకీయ జీవితం లో వార్డ్ మెంబర్ నుండి



మంత్రి గా పనిచేసి, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రి గా పని చేసిన తను ఎప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడలేదని, పార్టీ లో గ్రూప్ రాజకీయలు చేసి పార్టీ లో చిలిక తెచ్చే పనులు చేయలేదని పార్టీ క్యాడర్ ను అయోమయం కు గురి చేయలేదని, తెలంగాణ బాపు బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలు తుచాతప్పకుండా పాటిస్తు కొత్తగూడెంకు నియోజకవర్గం లో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేశానని, ఇలా తనను సంప్రదించ కుండా జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పదవులు ఈయడం సరైన సంస్కృతి కాదని జిల్లా అధ్యక్షుడు చేసిన ఈ పని తన తీవ్రంగా ఖండిస్తున్నాను, అని వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. పార్టీ అధిష్టానం దృష్టి కి ఈ విషయం తీస్కో వెళ్తానని ఈ కమిటీలు రద్దు చేయించి, పార్టీ క్యాడర్ అభిష్టం మేరకు నూతన కమిటీలు వేస్తామని వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. సోషల్ మీడియాలో లో ఈ పదవుల వార్త చూసి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు కు ఫోన్ చేయగా రేగ కాంతారావు ఫోన్ లీఫ్ట్ చేయడం లేదని జిల్లా అధ్యక్షుడు ఇలా ఒంటెద్దు పోకడలకు పోయి పార్టీ క్యాడర్ లో చీలికలు తెస్తే పార్టీకి నష్టం జరిగుతుందని వనమా ఆవేదన వ్యక్తం చేశారు. .

# సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు...

-ఎస్సై ఎం శ్రీధర్ రెడ్డి

**భీమారం నవంబర్ 11 ( తెలంగాణ పత్రిక):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. భీమారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భరోసా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జగిత్యాల జిల్లా భరోసా వారిచే పిల్లలు మరియు మహిళలపై జరుగు అత్యాచారాల గురించి మరియు పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సోషల్ మీడియా ద్వారా జరుగు నేరాలు, సైబర్ నేరాలు, గంజాయి, మూఢనమ్మకాలు, విద్యార్థుల యొక్క క్రమశిక్షణ మరియు ఫోక్సో చట్టం,ట్రాఫిక్ రూల్స్, ఉన్నత చదువుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్ వాడటం సర్వసాధారణమైందని అన్నారు. స్మార్ట్ ఫోన్ల వల్ల లాభం ఎంత ఉందో నష్టం కూడా అంతే ఉందని తెలియజేశారు. చరవాణులకు అపరిచితుల నుంచి వచ్చే ఏపీకె ఫైళ్లను తెరిచి చూడొద్దని సూచించారు. అదేవిధంగా వన్ టైం పాస్వర్డ్ లను ఎవరితో పడితే వారితో పంచుకోవద్దని, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కినట్లయితే తక్షణమే 1930 కి గానీ, డయల్ 100 కు గానీ సమాచారం ఇవ్వాలని అన్నారు. మహిళలు, ఆడపిల్లలు వేధింపులకు గురైతే వెంటనే షీ టీమ్లను సంప్రదించాలని తెలియజేశారు. అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ నిర్వాహకులు ప్రతిభ, అనూష ప్రధాన ఉపాధ్యాయులు జవ్వాజి అశోక్ ,ద్యావనాపెల్లి సరోజ,చెక్కపెల్లి రఘు,బస్వరాజుల రాజు,సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డు కట

**-రోడ్డు భద్రతపై విద్యార్థులకు పిలుపు**
**-యువత రోడ్డు భద్రతలో భాగస్వాములు కావాలి అవగాహన కార్యక్రమంలో అధికారులు**
**-స్టంట్లు, ట్రిబుల్ రైడింగ్, అతివేగం ప్రాణాలు ప్రమాదంలోకి నెట్టే అలవాట్లు**
**-వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్-11 (తెలంగాణ పత్రిక): జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం (ఐ.డి.ఒ.సి) సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, కలిసి వనపర్తి పట్టణంలోని కళాశాల, పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్, రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు ఎట్టిపరిస్థితిలో నడపవద్దని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలన్నారు. ట్రిబుల్ రైడింగ్ చేయడం, వాహనాన్ని వేగంగా నడిపి అకస్మాత్తుగా బ్రేకులు వేయడం, యువత స్టంట్'లు చేయడం వల్ల




నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల భారత దేశంలో ప్రతి నాలుగు నిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని తెలియజేశారు. వాహనాలు అతివేగంగా నడపవద్దని, యూటర్న్ ఎక్కడ తీసుకోవాలి, జీబ్రా క్రాసింగ్, డివైడర్ టర్న్ తదితర రోడ్డు నిబంధనల పై యువత అవగాహన కలిగి వుండాలని సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు తెలియకపోవడం, తెలిసిన వాటిని పాటించకుండా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయని తెలిపారు. మన దేశంలో సంవత్సరానికి 1.73 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని వెల్లడించారు.



తల్లిదండ్రులు, భాగస్వామి మన రాకకోసం ఎదురు చూస్తుంటారని, ఎదురుచూపు విశాకరంగా మారిపోవద్దని యువతను హెచ్చరించారు. ప్రమాదాలు జరుగకుండా నివారించేందుకు యువత ముందుకు రావాలని, ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తెలుసుకొని వాటినిపాటించాలన్నారు. యువత ట్రాఫిక్ నిబంధనల పై శిక్షణ పొందటమే కాకుండా తమ జూనియర్లకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జేలెందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్సై, సురేందర్, పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలు, పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా దినోత్సవము

**- ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 11. ఈరోజు జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోగల గచ్చిబౌలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర భారతావని తొలి విద్యాశాఖామాత్యులు, భారతరత్న అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని రిహానా బేగం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డిపార్టుమెంటుకు చెందిన ఆచార్య తాళ్ళ సుమాలిని విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ " దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి మరియు విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ " అని కొనియాడారు. " ఆజాద్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు. స్వాతంత్రోద్యమంలో పది సంవత్సరముల కారాగార శిక్షను అనుభవించిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆజాద్ పండితుడు, కవి, సంపాదకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు " అని అన్నారు. " ఆయన బహుభాషా కోవిదుడు (అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ). ఆయన స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వములో 11 సంవత్సరముల పాటు విద్యా శాఖామాత్యులుగా కొనసాగి విద్యా సంస్కరణలకు విశేష కృషి చేశారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే విద్యలో ప్రగతి సాధించాలని భావించి 1948లో ప్రాథమిక, ఉన్నత విద్యకు అలాగే 1952 వ సంవత్సరములో సెకండరీ విద్యకోసం ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేశారు. విద్యా శాఖమాత్యులుగా పనిచేసిన తొలి అయిదేళ్ళ కాలంలోనే యూజీసీ, ఐసీసీఆర్, ఏఐసిటియు,



సిఐఎస్ఆర్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు ఖరగ్ పూర్ లో తొలి ఐఐటీ ఏర్పాటు చేశారు. వీటితో పాటు సంగీత, సాహిత్య, లలితకళల సర్వతోముఖాభివృద్ధికి అకాడమీలను నెలకొల్పారు. స్వయం ప్రతిపత్తి సంస్థలైన భారతీయ సాంస్కృతిక సంబంధాల మండలి, సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ, ఆరట్స్ అకాడమీలను స్థాపించారు. చిన్నపిల్లలకు 6 సంవత్సరముల నుండి 14 సంవత్సరముల వరకు ఉచిత నిర్బంధవిద్య ఉండాలని, అలానే ముఖ్యంగా బాలికలు విధిగా పాఠశాలలకు వెళ్ళాలని ప్రణాళికలను సిద్ధం చేశారు. ఆయన హిందూ ముస్లింల ఐక్యతకు కూడా కృషి చేశారు. ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో మన దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న తో గౌరవించి ఆయన జన్మదినమైన నవంబరు 11ను 2008వ సంవత్సరము నుండి జాతీయ విద్యా దినోత్సవముగా ప్రకటించి అమలుచేయడం జరుగుతుంది. విద్య వలన జ్ఞానము, ధైర్యము, సంస్కారముల వంటి సుగుణములు అలవడటంతో పాటు ఆరోగ్యం, జీవనోపాధి, సామాజిక స్థిరత్వం పెరగడం, దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి కలగటం, పేదరికం నుండి బయటపడటం, సమాజ శ్రేయస్సు, దేశాభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవడం, మంచి ఆలోచనా విధానాన్ని పెంపొందించుకునేందుకు, మెరుగైన నిర్ణయాలను తీసుకోవడం వంటి అనేక ప్రయోజనాలు విద్య వలన కలుగుతాయి" అని అన్నారు. "నేటి విద్యా విధానంలో అనేక మార్పులు



చోటుచేసుకుంటున్నాయి. "అంతర్జాతీయంగా అంతర్జాలం అభివృద్ధి చెందిన ప్రస్తుత తరుణంలో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారింది. విద్యా విధానంలో వస్తున్న నూతన సాంకేతికతను ఆకళింపు చేసుకొని ప్రపంచస్థాయి విద్యార్థులతో ధీటుగా మన విద్యార్థులు కూడా°చిరాణించాలంటే కృషి, పట్టుదల, ఏకాగ్రతలతో పాటు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందిపుచ్చుకోవాలి. నేటి విద్యార్థులు అంతర్జాలానికి ఆకర్షితులై వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. అవసరమైనంత వరకే అంతర్జాలాన్ని ఉపయోగించుకోవాలి" అని సూచించారు. " చెడు అలవాట్లకు (ధూమపానం, మద్య పానం , మాదకద్రవ్యాల వినియోగం) దూరంగా ఉండాలి. పౌష్టికాహారం తీసుకుంటూ నిత్య వ్యాయామం, ధ్యానం ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. నిత్యము పుస్తక పఠనం చేయాలి. చక్కని చేతి వ్రాత కలిగి ఉండాలి. అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అంది పుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశాభివృద్ధికి పాటు పడటంతో పాటు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయడమే మనము ఆయనకు అర్పించే నిజమైన నివాళి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి రిటైర్డ్ ఐ ఆర్ ఎస్ ఆఫీసరు,అధ్యాపకులు జి, రాములు జి హన్మంతు, కె మోహన్, మహేష్ గౌడ్, జగదీష్, విద్యార్థినీ, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ వాహనాల్లో పరిమితికి మించి పిల్లలను తరలిస్తే కేసులు

**-వాహనాల టాక్స్ ను క్రమం తప్పకుండా చెల్లించాలి**
**-పన్ను చెల్లించని వాహనాలకు భారీ జరిమానా**
**-నిరంతరం రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు**
**-మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్**

వేములవాడ, నవంబర్, 11, తెలంగాణ పత్రిక. స్కూల్స్ వాహనాల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తే, అట్టి వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ) వంశీధర్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో సిరిసిల్ల మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ) వంశీధర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంవిఐ వంశీధర్ మాట్లాడుతూ పన్నులు చెల్లించని, ఫిట్నెస్ లేని, ఓవర్ లోడ్ ఉన్న వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. జిల్లాలో వాహన తనిఖీలు నిరంతరం సాగుతాయని, పన్నులు చెల్లించకుండా, ఫిట్నెస్ లేకుండా రహదారులపైకి వస్తే వాహనాలను సీజ్



చేయడంతోపాటు భారీ జరిమానా తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రవాణా శాఖ ఎఎంవిఐ పృధ్విరాజ్ వర్మ, కానిస్టేబుల్స్ సౌమ్య, రమ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

## కామారెడ్డిలోఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



కామారెడ్డి టౌన్, నవంబర్ 11 ( తెలంగాణ పత్రిక ) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి మేధావి స్వాతంత్ర సమరయోధుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని ఆర్టిఐ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆర్టిఐ కు సంబంధించిన అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు, డైరెక్టర్ సలీం లు కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు, తదనంతరం రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థిని విద్యార్థులకు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ స్టేట్ డైరెక్టర్ సలీం, జిల్లా అడ్వైజర్ బి రాజేశ్వర్, మహిళా కార్యదర్శి సట్ల జమున, అన్వర్ గౌరీ, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎంబీ భాస్కర్, వి భాగ్యలక్ష్మి జిల్లా సెక్రటరీ, పాఠశాల హెడ్మాస్టర్ గంగా కిషన్, ఉపాధ్యాయులు జంగం శ్రీశైలం, అశోక్ కుమార్, సుష్మ మానస నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కవి అంత్యక్రిలో పాల్గొని ప్యాడే మోసిన సీఎంకు కృతజ్ఞతలు గుండేటి



ఓదెల నవంబర్ 11 (తెలంగాణ పత్రిక) మంగళవారం హైదరాబాదులో కవి రచయిత సీనియర్ ఉద్యమకారుడు తెలంగాణ గీతాన్ని రచించిన కవి రచయిత అందెశ్రీ మృతి చెందిన విషయం తెలిసిందే మంగళవారం అంత్యక్రియలు పాల్గొని ప్యాడే మోసిన తెలంగాణ సీఎం ఎన్వుల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు.తెలంగాణ ప్రజలు కవులు కళాకారులు ఉద్యమకారులు అందరు కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి మనోధైర్యం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి పాడేమోసి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి తెలంగాణ సమాజం కోసం పనిచేసిన సేవలు వెల కట్టలేనివి అందుకే ఉద్యమకారులను గుర్తించడానికి ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారుల అంశాన్ని చేర్చడం జరిగింది గతంలో ఏ ఉద్యమకారుడు చనిపోయిన ఏ సీఎం పట్టించుకున్న పాపాన పోలేదు ముఖ్యమంత్రి ఆ కవి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది ఉద్యమకారుల పోరాటాల వల్లనే తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కందులసదాశివ్, కుంచం మల్లయ్య కర్ర లక్ష్మారెడ్డి,పల్లపు కొమురయ్య బొమ్మ కంటిరవి,దేవుడి రాజిరెడ్డి,బండారి చంద్రయ్య,కనుకుంట్ల కనకయ్య, కలవని మహేష్ , మేరాశంకరయ్య, కర్మమోహన్ రెడ్డి, సదాకర్ రెడ్డి, గాజుల శివ శంకర్ ,తుంగాని అశోక్, తదితరులు పాల్గొన్నారు

## పంతులుపల్లి పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు




నల్లబెల్లి, నవంబర్ 11 తెలంగాణ పత్రిక నల్లబెల్లి మండలం నాగరాజు పల్లి గ్రామం పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ (ఆర్ బి ఎస్ కే) కార్యక్రమంలో సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ వి.భవిత, డాక్టర్ డి.స్వర్ణలత ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు ఆరోగ్యపరంగా పలు సూచనలు చేసి, మారుతున్న వాతావరణ పరిస్థితులలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటి వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి.భవిత మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే చదువులో రాణించగలడానికి అవకాశం ఉంటుందని, చిన్నతనం నుండే పరిశుభ్రత పాటిస్తూ పోషకాహారం తీసుకోవడం వల్ల పిల్లలు ఎదుగుదలతో పాటు జ్ఞాన సముపార్జనకు ఆరోగ్యం సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంతులుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణ కంటి రామ్మూర్తి, సహోపాధ్యాయులు కూనమళ్ల రాజన్ బాబు, ఆర్ బి ఎస్ కే ఫార్మసిస్టు స్మిత, ఏఎన్ఎం జులేఖ పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ, ఏప్రిల్, 11, తెలంగాణ పత్రిక.

శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తుల రద్దీ మొదలైంది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

- నగదు పట్టివేత
- ఆత్మకూర్ సిఐ సంతోష్



ఆత్మకూరు నవంబర్ 11, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలంలోని గూడేప్పాడు గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సంతోష్ తెలిపారు. ఆత్మకూర్ సిఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు ఆత్మకూరు పోలీస్ సిబ్బంది గాలించగా గుడెప్పాడు గ్రామంలోని వంగర రాజీవ్ ఇంటి ముందు ఉన్న తెలంగాణ రాష్ట్ర నిషేధిత (ముదుముక్కల అట) ఆడుతున్న చోటులో దాడి చేసామని. ఈ దాడిలో, బలబద్ర చిరంజీవి, అంబటి రాజు, కందగట్ల అశోక్, ఎండి .హుస్సేన్ నలుగురిని పట్టుకొనిఅరెస్టు చేసామని ,వారి వద్ద నుండి రూ. 8,160 అదేవిధంగా ప్లేకార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా పంచనామా నిర్వహించి, వారిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి, నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జమ్మికుంటలో డాగ్ స్కాడ్ లతో తనిఖీలు

-కరీంనగర్ సి పి గౌస్ ఆలం ఆదేశాల మేరకు తనిఖీలు.



హుజురాబాద్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

ఢిల్లీ సంఘటనతో అప్రమత్తమైన పోలీసులు కరీంనగర్ సి పి గౌస్ ఆలం ఆదేశాల మేరకు జమ్మికుంటలో నార్కోటిక్ సి ఐ పుల్లయ్య సి ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో డాగ్ స్కాడ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ భద్రత దృశ్య ప్రజలకు ఎలాంటి ధన మనీ ప్రాణహాని కలగకుండా ప్రజలు ఎక్కువగా సంచరించే స్థలాలు రైల్వేస్టేషన్లో బస్టాండ్ లలో బ్యాగులను చెక్ చేయడం జరిగింది. ఢిల్లీలో జరిగిన సంఘటనను ఉద్దేశించుకుని ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుంది. ప్రజలకు ఎలాంటి అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులపైన అనుమానం వచ్చిన పోలీసులకు సమాచారం అందజేయాల్సిందిగా తెలిపారు. తనిఖీలలో ఎస్సైలు సతీష్ నాగరాజ్ పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి.

- మైనార్టీ జిల్లా కార్యదర్శి వహీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో...

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 11.



కోటగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కార్యదర్శి వహీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137 వ. జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి పూరస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ.... మైనార్టీల విద్య అభివృద్ధికి మహిళా విద్య ప్రోత్సవానికి ఆయన చూపిన కృషి మరువలేనిది అని కొనియాడారు. ఆయన విద్య అభివృద్ధికి నిరంతరం శ్రమించి అనేక సంస్కరణ తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ పోచిరాం మహమ్మద్ ఖాన్ నాయక్ హుస్సేన్ యాదుల్ మహమ్మద్ అయూబ్ ఏయాఖాన్ సోషల్ మీడియా అశోక్ సుల్తాన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేటలో గంజాయి మాఫియాను కట్టడి చేయండి

-అక్రమ బెల్ట్ షాపులు, డ్రగ్ వ్యసనాలపై బీజేపీ ఆందోళన

-గంజాయి మత్తులో నేరాలకు పాల్పడుతున్న యువత

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 11:

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజురోజుకూ పెరుగుతున్న గంజాయి, డ్రగ్స్ విక్రయాలు మరియు అక్రమ బెల్ట్ షాపులపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నేతలు వినతిపత్రం సమర్పించారు. నిజాంపేట మున్సిపల్ అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో బాచుపల్లి పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ శ్రీనివాస్ గారికి ఈ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, "నిజాంపేట మున్సిపల్



పరిధిలోని అనేక కాలనీల్లో సాయంత్రం తరువాత అక్రమ బెల్ట్ షాపులు వెలసి మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో వీటితో పాటు గంజాయి, డ్రగ్స్ వ్యాపారం కూడా విస్తరిస్తోంది. ఈ మత్తు పదార్థాలకు బానిసలైన యువకులు వివిధ నేరాలకు పాల్పడుతున్నారు. జగద్గిరిగుట్టలో ఇటీవల జరిగిన హత్యలు కూడా ఇందుకు నిదర్శనం," అని ఆవేదన వ్యక్తం చేశారు. "గంజాయి, డ్రగ్స్ అనే ఈ విష సంస్కృతి యువతను భవిష్యత్తు లేని దారిలో నడిపిస్తోంది. నిజాంపేట మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో అక్రమంగా అమ్ముతున్న బెల్ట్ షాపులు, డ్రగ్ పాయింట్లను గుర్తించి వెంటనే మూసివేయాలని, వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం," అని ఆయన స్పష్టం చేశారు. స్పందించిన ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ విభాగం తరఫున పెట్రోలింగ్‌ను బలోపేతం చేస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ సచిన్, సెక్రటరీ సురేష్, అమరేందర్, త్రినాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో వేములవాడ విద్యార్థుల ప్రతిభ

-ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ సాధించిన ఉప్పుల పవన్ రాజ్

వేములవాడ, నవంబర్, 11, తెలంగాణ పత్రిక.

జాతీయ కరాటే పోటీలలో వేములవాడ పట్టణానికి చెందిన ఒకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచడంతోపాటు జూనియర్ ఓపెన్ కుమ్మితే విభాగంలో ఉప్పుల పవన్ రాజ్ గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించారు. ఇటీవలే కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సి ఎస్ కె ఐ ఫౌండర్ ఈ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఒకి న వా స్పోర్ట్స్




కరాటే అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ పేర్కొన్నారు., కుమితే విభాగాలలో నాంపల్లి రిశ్విన్ బంగారం, బొడిగె క్రాంతి కుమార్ బి. భవ్యష్, సరస్వతి, సిహెచ్ సూర్య జయచంద్ర , ఎల్. రానా విరాట్, వెండి పతకాలు, సిద్ధు,బి.దీవెర్ష్ జి. విగ్నయ్య, జి. వేదనశ్రీ, పి. కార్తీక్, ఎన్. సన్మయ కు కాంస్య పతకాలు సాధించారు. వీరిని ఒ కిన వా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె. వసంత్ కుమార్, కుమార్ , సీనియర్ మాస్టర్లు మొండయ్య, సంపత్ కుమార్, సురభి వేణుగోపాల్, రాజిరెడ్డి, లింగయ్య, లింగయ్య టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇప్ప శ్రీనివాస్, వేములవాడ ఇన్స్ట్రక్టర్స్ కనకరపు రాజశేఖర్, ఎం. తిరుపతి, లోలోపు రాజు, తదితరులు అభినందించారు.

# 'గాంధారి-యాచారం బస్సు సౌకర్యం కాలేనా'

-బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామస్తుల ఎదురుచూపులు.

సదాశివనగర్, నవంబర్11,(తెలంగాణ పత్రిక)

ప్రస్తుతం కాలం మారింది,ప్రజల అవసరాలు మారాయి.రోజురోజుకు ప్రజల అవసరాలు పెరిగిపోతున్నాయి.కాలం అనుగుణంగా ప్రయాణంలో రోడ్డు మార్గాలు అందుబాటులో వచ్చిన,గమ్యాన్ని చేరుకోవడానికి ప్రజలు త్వరితగతిన ఆసక్తిని కనబరుస్తుంటే,నిజామాబాద్ నుంచి మంచిప్ప,అమ్రాబాద్,ఎల్లమ్మకుంట,యాచారం,ఉత్తునూర్,బూర్గుల్,గాంధారి బస్సు సౌకర్యం లేక కాలినడకన ప్రయాణికులు ఇంటికి చేరుకునే పరిస్థితి నెలకొన్నది.నిజామాబాద్ నుండి గాంధారి వెళ్లే మార్గంలో గతంలో బస్సు మూడు మండలాలకు మధ్యలో నడిచేది. కామారెడ్డి నుండి నిజామాబాద్ జిల్లా మధ్య తక్కువ దూరం ఉండటంతో ప్రయాణికులు ఎక్కువగా ప్రయాణం చేస్తుంటారు. గత రెండు మూడు సంవత్సరాల నుంచి ప్రజలు ఎదురుచూపులు తప్ప నేటి వరకు ఏ



అధికారులు గానీ,రాజకీయ నాయకులు గానీ,ఇప్పటివరకు ఈ గ్రామానికి బస్ సౌకర్యం కల్పించలేదు.ఎన్నికల వేళ బస్సు లను పంపిస్తామని అంటారే తప్ప,దాని ఊసు ఎత్తరు,ఆ విషయం పై అటువైపు కూడా కన్నెత్తి కూడా చూడరు.గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అధికారులకు గాని,రాజకీయ నాయకులకు గాని కలిసి విన్నపించిన,చొరవ తీసుకునే నాయకులు ఇంతవరకు జాడలేదని ఆయా మండలంలోని గ్రామాల,తాండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం ప్రజలు ప్రయాణికులు ఏదైనా పనికి వెళ్లాలంటే కాలినడకన వెళ్లాలి,లేదంటే ఎవరైనా ద్విచక్రవాహనాల వాళ్ళకు లిఫ్ట్ ఇస్తే గాని,ఆయా మండలానికి చేరుకోలేని పరిస్థితి.నిజామాబాద్ నుండి చద్మల్ బస్సు మాత్రమే వెళుతుంది. గ్రామాల్లో ఆటోలు ఉన్న సరి అయిన టైంకు అందుబాటులో ఉండవు,కిరాయిల కోసమే వెళ్తుంటారని మూడు మండలాలకు బస్సుల రాకపోకల కొరకు నూతన బస్సు ఏర్పాటు చేయాలని ఆయా మండలాల గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మా తాండలకు బస్సు ఏర్పాటు చేయండి:లతరమేష్ మాజీ సర్పంచ్.మా తండా నుంచి నిజామాబాద్-గాంధారి బస్సు సౌకర్యం కల్పించాలని చాలాసార్లు వినతి లెటర్లు ఇచ్చామని,ప్రజా ప్రతినిధులను కూడా కలిశామని ఇంతవరకు బస్సులు వేయలేదని తెలిపారు. బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి: నిజామాబాద్ నుంచి గాంధారికి అనునిత్యం ప్రజలు ప్రయాణం చేస్తారు.ప్రజల సౌకర్యం కొరకు బస్సు సేవను పునరుద్ధించాలి.

# విద్యార్థి ఉద్యమాల దిక్సూచి కామ్రేడ్ దుస్సా చేరాలు

-విద్యార్థి అమరవీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి

-శాస్త్రీయ విద్య సాధన కోసం పోరాడుదాం

-పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు

నల్లబెల్లి నవంబర్ 11 తెలంగాణ పత్రిక

విప్లవ విద్యార్థి ఉద్యమంలో తమ అమూల్యమైన ప్రాణాలు త్యాగం చేసిన విప్లవ విద్యార్థి వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని, ప్రస్తుతం దేశంలో ,రాష్ట్రంలో కొనసాగుతున్న విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచిలా కామ్రేడ్ దుస్సా చేరాలు నిలిచాడని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు అన్నారు.మంగళవారం నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో నవంబర్ 5 నుండి 11 వరకు విప్లవ విద్యార్థి అమరవీరుల స్మారక వారోత్సవాల్లో భాగంగా "కామ్రేడ్ దుస్సా చేరాలు స్తూపంపై బిగిపిడికి జెండాను ఎగురవేసి ఘనంగా నివాళులు




అర్పించటం జరిగింది". ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య రంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి పూర్తిగా వ్యాపారమయం చేశారని మండిపడ్డారు. దేశంలోని పేదలకు ఉచితంగా నాణ్యమైన సమాన విద్యను అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యారంగాన్ని కాషాయీకరిస్తూ విద్యార్థుల మెదల్లలో అందత్వంతో కూడిన మూఢనమ్మకాలు,కుల, మత విద్వేష విష బీజాలు నాటుతూ భావి భారత పౌరు లను కుల, మతోన్మాదులుగా మార్చే కుట్రలకు పాల్పడుతున్నదని తీవ్రంగా ఆక్షేపించారు. దేశంలో కుల,మత విద్వేషాల పట్ల, దేవాలయాల అభివృద్ధి పట్ల ఉన్న శ్రద్ధ విద్యాసంస్థల అభివృద్ధి పట్ల లేదని మండిపడ్డారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా దళిత, గిరిజన, బడుగు, బలహీన, ముస్లిం, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఇవ్వవలసిన స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు నేటికీ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని అన్నారు. నేటి విద్యార్థులంతా విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్ జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్, జిల్లా నాయకులు వి.కావ్య, పి.అనూష, గణేష్, సాధన, డివిజన్ నాయకులు సురేష్, శ్యామ్, రాకేష్, శ్వేత, సంధ్య, చరణ్ ,కళ్యాణ్, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి శ్రీ లక్ష్మీ గణపతి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

వరంగల్ జిల్లా నవంబర్ 11 తెలంగాణ పత్రిక

ఎల్లుర్ రంగంపేట శ్రీ లక్ష్మి గణపతి పరపతి సంఘం సభ్యుడు రెడ్డబోయిన స్వామి కుటుంబాన్ని మంగళవారం రోజు సంఘం కమిటీ సభ్యులు పరామర్శించి వారి కుటుంబానికి 30,000/-రూ ఆర్థిక సహాయం అందించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మండల రాజు శాశ్వత కమిటీ సభ్యుడు బందెల మల్లయ్య కమిటీ సభ్యులు బోనాల శ్రీనివాస్ రావుల సాధానందం గారు గడ్డం రవి మండల లింగమూర్తి సంఘం సభ్యుడు బందెల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ప్రతి విద్యార్థి సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ.**

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 11 ( తెలంగాణ పత్రిక )

ప్రతి విద్యార్థి సబ్జెక్ట్ నాలెడ్జ్ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా అమలు పై కేజీబీవి , ఆదర్శ పాఠశాలలు, టి.ఆర్.ఐ.ఈ.ఎస్ హెడ్ మాస్టర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కేజీబీవి, ఆదర్శ పాఠశాలలో 100 శాతం విద్యార్థులకు హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా



నమోదు చేయాలని అన్నారు. ఉపాధ్యాయులకు మంజూరు చేసే సెలవుల వివరాలు కూడా ఆన్ లైన్ లో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఖాన్ అకాడమీ కోర్సును జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవి, ఆదర్శ పాఠశాలలో 6 నుంచి ఇంటర్ వరకు అమలు చేస్తున్నామని అన్నారు. జేఈఈ, నీట్ పరీక్షలకు సన్నద్ధమయ్యే 9 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థులకు ఫిజిక్స్ వాలా యాప్ అమలు చేయడం జరుగుతుందన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఉన్నత తరగతి చదివే పిల్లలందరూ 100 శాతం ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కోర్సులలో రిజిస్టర్ అవుతూ కోర్సు పూర్తి చేయాలని, పిల్లలకు సంపూర్ణంగా సబ్జెక్టు పరిజ్ఞానం అందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి వారం ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కోర్సు టైం టేబుల్ ఫిక్స్ చేయాలని అన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని, ప్రతి ఒక్కరూ రెగ్యులర్ లాగిన్ అవుతూ కోర్సు చేసేలా చూడాలన్నారు.కోర్సులు సంపూర్ణంగా చేసేలా అవసరమైన మేర నెట్ కనెక్షన్ అందుబాటులో పెట్టాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య సేవగా భగవత్ భాగవత సేవ ...కుగ్రామాల్లో ఆలయల్లో పూజలు జరుపుకోవాలి

**- శ్రీ బచ్చు. రాధాకృష్ణ పిలుపు**

నర్సంపేట నవంబర్ 11 తెలంగాణ పత్రిక

నర్సంపేట మండలం రూరల్ వికాస తరంగిణి కార్యవర్గ కార్యకర్తలు సమావేశం హెూటల్ హరిత సర్కిల్, హనంకొండ, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి మంగళశాసనాలతో కార్యకర్తలు సమావేశం వికాస తరంగిణి కార్యాలయంలో జరిగింది, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బచ్చు. రాధాకృష్ణ హాజరై వారి పర్యవేక్షణలో దూప దీప నైవేద్య ఆలయాల సందర్శన రెండవ రివ్వు సమావేశం జరిగింది 138 ఆలయాల సందర్శన టార్గెట్ ప్రస్తుతం 65 పైగా ఆలయాలు సందర్శించి వాటి రిపోర్ట్ ఫార్మాట్ రూపంలో ఫొటోస్, వీడియోస్ కార్యాలయానికి అందించడం జరిగిందని, ఈ సందర్బంగా మాట్లాడుతూ గ్రామాలలోని ఆలయ మందిరాల దర్శనం అక్కడి దూప దీప నైవేద్యం స్థితిగతులు ధర్మకర్తలతో భక్తులతో అర్చకులతో అక్కడి ఆర్థిక నిత్య పూజలు ఆరాధన ఉత్సవాలు పర్యవేక్షణలో నర్సంపేట వికాస తరంగిణి ఇప్పటికే 12 ఆలయాలు సదర్శించడం అక్కడి ప్రజలు భక్తుల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేయడం



జరిగిందని గుంటూరు పల్లె శ్రీరామాలయంలో భజన బృందలు ఉన్నాయని కార్యదర్శి దాస్యం.రంగనాధస్వామి సమావేశంలో వివరించారు, ఇట్టి కార్యక్రమములో శ్రీ రాధాకృష్ణ మాట్లాడుతూ స్వామి వారి మహాసంకల్పం గ్రామీన ప్రాంత ఆలయాల్లో రెడవ సారి దర్శించి అక్కడ సతషంగ్ సత్సంగ్ దార్మిక కార్యక్రమాలు భక్తి కోలాటాలు ఏర్పాటు చేసి నిత్య ఆరాధన జరిపీయాలనీ చెప్పారు, నర్సంపేట కార్యకర్త మల్యాల వినయ్ గారు మాట్లాడుతు మహేశ్వర గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయం చాలా పురాతన శిదిలావస్థలో ఉన్న సందర్బం గ్రహించి స్వయంగా మరియు దాతల సహకారం తో నిత్య అరాధన గోపురానికి నూతన అలంకరణ సహకారం అవసరముంది అవి చేస్తున్నామని చెప్పారు, సీనియర్ మహిలా కార్యకర్త తనూజ మాట్లాడుతు ఆలయ సందర్శనలో ఎన్నో అనుభవాలు చూశామని భగవంతుడికి భక్తుడి మధ్య సారధి అర్చక పురోహితుడు అని అతని శ్రమ భక్తుల కోరికలు దైవనికి మంత్రాలతో చెప్పడం తద్వారా ప్రజల క్షేమం కోసం పాటుపడేవారు పురోహితులు అలాంటి పురోహితుడని అతని స్థితి గతి కూడా గ్రామస్థులు ఆలోచించాలని మనము నిత్యం ఎన్నో రకాల ఖర్చులు చేస్తున్నాం మన గ్రామం ఆలయం కోసం మనకోసం శాంతి కోసం సౌభాగ్యం కోసం సిరిసంపదలకోసం అర్చక స్వామి పాత్ర ముఖ్యమైనది అని వారిని వారి కుటుంబాన్ని ముక్యంగా కాపాడుకుంటే ఆలయం గర్భాలయంలో ఉన్న స్వామి మూల విరాట్టు ప్రసన్నుడావుతాడని చెప్పారు ఆనంతరం చివరగా కార్యకర్తలతో శ్రీ రాధాకృష్ణ ఆచార్య సేవ భగవత్ బాగవత సేవ బ్యానర్ ని ప్రారంభించారు, ఇట్టి కార్యక్రమం లో వివిధ ప్రాంతాలవారు నర్సంపేట విటి కార్యకర్తలు మల్యాల.వినయ్, కోట.శ్రీనివాస్, ఎర్రబోయిన.రాజశేఖర్, విటి వరంగల్ హనంకొండ శాఖ ప్రతినిధులు పెద్దలు పాల్గొని వారి సూచన సలహాలతో కార్యక్రమం సుసంపన్నం చేశారు.

# పారిశుద్ధ్య, వీధి కుక్కల నివారణ చర్యలు చేపట్టాలి

మణుగూరు, నవంబర్ 11,తెలంగాణ పత్రిక:

గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం, దోమల నియంత్రణ, వీధి కుక్కల నివారణపై తక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ఎంపీడీవో టి. శ్రీనివాస్ కి కమిషనర్ ప్రసాద్ లకు సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని పంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలో చెత్తా చెదారం పేరుకుపోయి, డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో మురుగునీరు చేరడం తో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా పట్టణం లోని పలు వీధులలో వీధి కుక్కల సమస్య తీవ్రతరంగా మారిందని, ఈ నేపథ్యంలో స్థానిక



ప్రజలు, చిన్నపిల్లలు బయటికి రావాలంటేనే బెంబేలెత్తుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కొన్ని వీధి కుక్కలు రాబీస్ సోకి పిల్లలను కరుస్తున్నాయని అన్నారు. మటన్, చికెన్ మార్కెట్ల వద్ద వ్యర్థాలు బహిర్గతంగా పడేయడంతో కుక్కలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ



సమస్యలపై అధికారులు తక్షణ చర్యలుతీసుకోవాలని విజ్ఞప్తి మేరకు, మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ సానుకూలంగా స్పందించి, తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కర్నే రవి తెలిపారు.

# శాస్త్ర విద్యా సాధన కోసం పోరాటాలు నిర్వహించాలి

**-పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబరు 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల 18వ పి డి ఎస్ యు మహాసభను మండల నాయకుడు ఇడంపాక యోగేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన, పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ... పి డి ఎస్ యు విద్యార్థి సంఘం సమాజంలో గుర్తింపును కలిగి దేశంలో సమ సమాజం రావాలని పోరాడుతుందని, ఇటువంటి విద్యార్థి సంఘం నిరంతరం విద్యార్థుల పక్షాన ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందని



కొనియాడారు. నేడు దేశంలో రాష్ట్రంలో పాలకవర్గ పార్టీలు విద్యా రంగాన్ని విస్మరిస్తున్నాయని, అందులో భాగంగానే తక్కువ నిధులు కేటాయిస్తూ ప్రాథమిక విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ఉన్నత విద్యను గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజు రోజుకు ప్రైవేటు సంస్థలు పుట్టగొడుగులవలె పుట్టుకొస్తున్నాయనీ, మరో ప్రక్కన ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని తెలిపారు. విద్యా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల పక్షాన పిడిఎస్యు విద్యార్థి సంఘం బలమైన సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన పి డి ఎస్ యు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడిగా ఇడంపాక యోగేశ్వర్, ఉపాధ్యక్షుడిగా జస్వంత్, కార్యదర్శిగా సంపంగి చరణ్, సహాయ కార్యదర్శిగా ఎండి. సమీర్, కోశాధికారిగా ఆంగోత్ సంజీవ్ తో పాటు, ఏడుగురు కార్యవర్గ సభ్యులతో మొత్తం 13 మందితో కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు మాట్లాడారు..ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల హాస్టల్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలుకుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

**-ఎంపీడీవో ప్రవీణ్ కుమార్**

కామారెడ్డి, నవంబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు ,ఉపాధి హామీ సిబ్బంది, ఇంద్ర క్రాంతి పథకం సిబ్బంది, గ్రామపంచాయతీ కారోబార్ లతో ప్రత్యేక అధికారి ఎంపీడీవో ఆధ్వర్యంలో ఏఈ హౌసింగ్ తో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల విషయమై త్వరిత గతిన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది మరియు ఉపాధి హామీ పథకంలో ఎక్కడైతే ఇసుక దిబ్బలు వరి పొలంలో పెట్టినవో వాటిని తొలగించుటకు తగు అంచనాలు వేసి ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించుటకు కోరడమైనది ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వారికి నిరుపేదలైన వారికి ఆర్థిక ఇబ్బందులు ఆర్థికంగా సహాయం కొరకు ఐకెపి ద్వారా ఋణాలు ఇప్పించుటకు ఏపీఎం కి సూచనలు ఇవ్వడమైనది గ్రామ పంచాయతీలలో ఇంటి పన్ను విషయమై 100% వసూలు చేయుటకు సంబంధిత పంచాయతీ కార్యదర్శిలకు మరియు కారోబలులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఎక్కడ కూడా నీటి సమస్య లేకుండా పరిశుద్ధ సమస్య లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఇట్టి సమావేశంలో సమీక్షించి సూచించడం జరిగింది ఇట్టి సమావేశంలో ప్రత్యేక అధికారి ఎంపిడిఓ గా ఏఇ హౌసింగ్ అందరూ పంచాయతీ కార్యదర్శులు ఏపిఎం ఏపీవో సంబంధించిన సిబ్బంది హాజరైనారు.



# జూబ్లీహిల్స్ ఎన్నికల రోజున పోలింగ్ బూత్ ల వద్ద ప్రచార సరలిని పరిశీలిస్తున్న

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హైదరాబాద్:- జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం-కొత్వాల జూబ్లీహిల్స్ ఎన్నికల రోజు మంగళవారం,బోరబండ డివిజన్, పరిధిలోని,46,47,48,49,50, పోలింగ్ బూత్ ల వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రచార సరలి ని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి పరిశీలించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు తగు సూచనలు చేశారు ఓటింగ్ సరళిని బట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,నవీన్ యాదవ్, విజయం తథ్యం అని,కొత్వాల,అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్,రిటైర్డ్ ఏడీఈ వై వెంకటేశ్వరరావు,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు రాజకీయంగా ఎదగడం

# ఏ రాజకీయ పార్టీకి ఇష్టం లేదు

**-బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు చిరంజీవులు**



కామారెడ్డి , నవంబర్ 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బీసీలు రాజకీయంగా ఎదగడం ఏ పార్టీకి ఇష్టం లేదని 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు అన్నారు. పలు కులసంఘాల ప్రతినిధులతో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్డు భవనాల అతిథి గృహం లో మంగళవారం బీసీ ఆక్రోశ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. సభ విజయవంతం కోసం ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ ఛైర్మన్గా మార్కంటి భూమన్న, వైస్ ఛైర్మన్లుగా క్యాతం సిద్దిరాములు, విఠల్ ముదిరాజ్, బాలార్జున్ గౌడ్లు ఎన్నిక కాగా30 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం బీసీ ఆక్రోశ సభ పోస్టర్లను ఆవిష్కరించారు.

## పోగొట్టుకున్న ఫోన్ ఎస్సై సునీల్ యజమానికి అప్పగింత

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 11.



కోటగిరి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామానికి చెందిన మల్లెపూల ఆనంద్ అనే వ్యక్తి సెల్ ఫోన్ పోగొట్టుకోవడం జరిగింది. పోగొట్టుకున్న ఫోన్ యజమాని కోటగిరి పోలీస్ స్టేషన్ నందు దరఖాస్తు ఇవ్వగా కోటగిరి ఎస్సై సునీల్ సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ గుర్తించి ఫోన్ యజమాని మల్లెపూల ఆనంద్ ఫోన్ అప్పజెప్పడం జరిగింది.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం...

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- నవంబర్ 11:-



నేరదిగొండ మండలంలోని ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది..స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ వైపు నుండి అదిలాబాద్ వైపు వెళుతున్న లారీని బెంగళూరు నుండి నాగపూర్ వైపు కుటుంబ సభ్యులతో కలిసి వెళుతున్న కారు అదుపుతప్పి లారీ వెనుక నుండి బలంగా ఢీకొనడంతో కారు పెద్ద మొత్తంలో నుజ్జు నుజ్జు కావడం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులు సుదర్శన్, మధు ,మనిషా స్వల్ప గాయాలతో బయటపడడంతో బయటపడ్డారు. ప్రమాదం ను చూసిన ప్రయాణికులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. గాయపడ్డ వారిని వెంటనే హైవే అంబులెన్స్ సిబ్బంది స్వామి, నరేందర్,స్పందించి నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు.

## మైనారిటీ గురుకుల కళాశాలను సందర్శించిన జిల్లా మైనారిటీ అధికారి

కామారెడ్డి, నవంబర్ 11, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మైనారిటీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల కళాశాలను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జయరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వంటగది, భోజనశాలను పరిశీలించి, ఆహార నాణ్యతను, పరిశుభ్రతను పరిశీలించారు. హాస్టల్లో విద్యార్థినులతో మాట్లాడి వారి వసతులపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి భోజనం చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. గురుకుల నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన అధికారి, మంచి సేవలు కొనసాగించాలని సిబ్బందిని సూచించారు.

## గూడూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక సందర్శన

-మహబూబాబాద్ ఎస్డిపిఓ తిరుపతిరావు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, ఎస్డీపీవో మహబూబాబాద్ ఎన్. తిరుపతి రావు గూడూరు పోలీస్ స్టేషన్‌ను అకస్మాత్తుగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసు వివరాలు, రిజిస్టర్లు తదితరాలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడి వారి విధులు, దర్యాప్తు పద్ధతులు, నేరాల నివారణ చర్యలపై సూచనలు ఇచ్చారు. తనిఖీ కార్యక్రమంలో గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. సూర్యప్రకాశ్, గూడూరు సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్డీపీవో మహబూబాబాద్ సిబ్బంది క్రమశిక్షణ, విధి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసి, ప్రజలతో మరింత సత్సంబంధాలు నెలకొల్పి, నేరాల నివారణలో చురుకైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోఓటు వేసిన హైడ్రా కమిషనర్

-హక్కు వినియోగించుకోవడం మన అందరి బాధ్యత...



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 11:

జూబ్లీహిల్స్ శాసన సభ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఓటు హక్కువినియోగించు కున్నారు.మధుర నగర్ లోని శ్రీనిధి విశ్వ భారతి హై స్కూల్ లోని పోలింగ్ బూత్ 132 లో కుటుంబ సమేతంగా వచ్చి ఓటు వేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించు కోవడంమన అందరి బాధ్యత అని అన్నారు.ఓటును సద్వినియోగం చేసుకోవాలి,వృధా చేసుకో వద్దు అని సూచించారు. యువత కూడా ఓటు వేసిన తర్వాత మిగతా పనులు చూడాలన్నారు.ఓటు హక్కునువినియోగించు కోవడాన్ని నిర్లక్ష్యం చేయరాదని సూచించారు.

## రామచంద్రాపురంలో ఓయో రూంలో యువకుడు ఆత్మహత్య

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 11 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడ కమాన్ సమీపంలో ఉన్న లావీ షోక్ ఓయో రూంలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం, అఖిల్ (30) అనే యువకుడు నవంబర్ 10న ఆ రూంలోకి చేరాడు. ఈ రోజు తన తండ్రి సంగీత్ రావుకు ఫోన్ చేసి “తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని” తెలిపాడు. క్రికెట్ బెట్టింగ్‌లో మోసపోయి, తీవ్ర అప్పుల బాధతో ఉన్నట్లు అఖిల్ చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం రూంలోని ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రామచంద్రాపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడు రామచంద్రాపురం సాయి నగర్కు చెందినవాడిగా గుర్తించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష.

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 11.



నిజామాబాద్ జిల్లా బోధన్ కోర్టు నందు సెకండ్ క్లాస్ జ్యూడిసియల్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు నాందేడ్ జిల్లా నాయిగావ్ గ్రామానికి చెందిన పవర్ దానజీ శంకర్ తండ్రి శంకర్ అనే వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడడంతో అతనికి బోధన్ కోర్టు నందు హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి రెండు రోజులు జైల్ శిక్ష విధిస్తూ 2000 రూపాయలు జరిమానా విధించారని కోటగిరి ఎస్సై డి. సునీల్ తెలిపారు.

# ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి

-పత్రిక ద్వారా ఆయన తన భావాలను, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు.

-హిందూ మతం-ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించాడు

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) నవంబర్ 11

హుజూర్ నగర్ పట్టణంలోని సూర్యాపేట జిల్లా టీజేఏ ప్రెస్ క్లబ్ నందు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి వేడుకలను టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు షేక్ సైదా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు “మొహియుద్దీన్ అహ్మద్” ఆయన అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడు.'అబుల్ కలాం' అనేది బిరుదు,'ఆజాద్' కలంపేరు. మక్కానగరంలో 1888 నవంబరు 11 న జన్మించాడు. అతని వంశస్థులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం) కు చెందిన వారు.ఆజాద్ ముస్లిం పండితులు, లేదా మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు.అతని విద్య ఇంట్లోనే సాగింది.మొదట తండ్రి,పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ నేర్చుకున్నాడు. తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం అభ్యసించాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు.ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు.అతను దివ్య ఖురాన్ పై భాష్యం వ్రాసాడు.



16 సంవత్సరాల వయసులో లిసానస్ సిదిక్ (సత్యవాణి) అనే పత్రికను స్థాపించి శాంతి మరియు మత సామరస్యం గురించి సందేశాలను ప్రచారం చేయడం కోసం పత్రిక ద్వారా ఆయన తన భావాలను, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. 1912 లో ఉర్దూలో 'అల్ హిలాల్' అనే వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. అల్ హిలాల్ మోర్లే-మింటో సంస్కరణల ఫలితంగా రెండు వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతం-ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. 'అల్ హిలాల్' అతివాద భావనల ఒక విప్లవాత్మక ధ్వనిగా మారింది. ప్రభుత్వం వేర్పాటువాద భావనల ప్రచారకునిగా “అల్-హిలాల్”ను భావిస్తుంది. ప్రభుత్వం దానిని 1914 లో నిషేధించింది.హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను “అల్ బలఘ్” ప్రారంభించారు.1916 లో ప్రభుత్వం ఈ పత్రికను కూడా నిషేధించారు.గాంధీజీ ప్రారంభించిన “సహాయ నిరాకరణ” ఉద్యమం ను సమర్ధించి 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరాడు.ఇతడు ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడు గా (1923) ఎన్నికయ్యాడు.గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930లో అరెస్టు అయ్యాడు. ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు.1942 నుండి 1946 మధ్యకాలంలో, బ్రిటిష్ ప్రభుత్వం చేత మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ కోటలో ఖైదులో ఉన్నప్పుడు “గుబార్-ఎ-ఖాతిర్” పుస్తకం అత్యంత ముఖ్యమైన రచనలలో ఒకటి ఇది ఉర్దూ సాహిత్యంలో ఒక విలువైన రచన అని చెప్పవచ్చు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన వ్యక్తిగత అనుభవాలు. భారతదేశ విభజన వెనుక ఉన్న రాజకీయ కారణాలను మతపరమైన కారణాల కంటే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ఆజాద్ దృక్కోణం నుండి స్వాతంత్ర్యం మరియు స్వేచ్ఛపై ఆయన ఆలోచనలతో ఆత్మకథాత్మక పుస్తకం “ఇండియా విన్స్ ఫ్రీడమ్” ఈ పుస్తకం భారత స్వాతంత్ర్య ఉద్యమం, ముఖ్యంగా విభజన సమయంలో జరిగిన సంఘటనల గురించి వివరిస్తుంది. ఇది మౌలానా ఆజాద్ వ్యక్తిగత అనుభవాలు మరియు స్వాతంత్ర్యం, రాజకీయాలపై ఆయన అభిప్రాయాలను తెలియజేస్తుంది.1947 ఆగష్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి గా బాధ్యతలు చేపట్టి 1958 జనవరి 22 వరకు కొనసాగారు. ఫిబ్రవరి 22న 69 సంవత్సరాల వయసులో ఆయన మరణించడం జరిగింది.ఆయన మరణానంతరం,1992లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న లభించింది.కవిగా పాత్రికేయునిగా స్వాతంత్ర సమరయోధుడిగా,కేంద్ర విద్యా మంత్రిగా ఆయన చేసిన సేవలకు పురస్కరించు కొని జయంతిని ప్రతి సంవత్సరం నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవం జరుపుకుంటామన్నారు. అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో టీజేఏ కమిటీ సభ్యులు కొత్తపల్లి మధుసూదన్, కొల్లోజు నాగేంద్ర చారి, భయ్యారపు రవీంద్ర, భీమపంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# విద్య ద్వారానే జ్ఞానం లభిస్తుంది

-జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 11

అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. హిందీ, అరబిక్, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్



పండితుడని,11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని అదనపు కలెక్టర్ బీ.ఎస్ లత పేర్కొన్నారు. పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు. వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ శాఖ అధికారి చిత్రూ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం








-ప్రభుత్వ నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వ్యక్తుల సమాచారం అందించండి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

-జిల్లా పోలీసులు చేపట్టిన “చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం” కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 11 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా మంగళవారం సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో సుజాతనగర్ సెంటర్ నుండి లక్ష్మిదేవిపల్లి,ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు భారీ బైకు ర్యాలీని నిర్వహించడం జరిగింది.ముందుగా ఈ ర్యాలీని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ చైతన్యం అనే కార్యక్రమం ద్వారా నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన యువత పడకుండా,వారికి అవగాహన కల్పించడం,గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం నిరంతర తనిఖీలు చేపట్టడం వంటి కార్యక్రమాలను జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు.మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని అన్నారు.ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ,విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని,అవసరమైతే పీడియాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఎస్పీ జెండాను ఊపి బైకు ర్యాలీని ప్రారంభించారు.1000 మందికి పైగా ఈ ర్యాలీలో స్థానికులు,ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి,సుజాతనగర్ ఎస్సై రమాదేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా యువజన ఉత్సవాలు.. జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్ రెడ్డి

(తెలంగాణ పత్రిక నవంబర్ 11 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి అన్నారు. 29 వ జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలను 850 మంది యువ కళాకారులతో జిల్లా స్థాయి కళాకారుల ఎంపికలను విజయవంతంగా నిర్వహించినట్లు యువజన, క్రీడల అధికారి అన్నారు. స్వామీ వివేకానంద చిత్రపటానికి పూల మాలలతో అలంకరించి, జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించారు. జానపద నృత్యం గ్రూప్ ఫోక్ డ్యాన్స్, జానపద గేయాలు గ్రూప్ ఫోక్




సాంగ్, వ్యాస రచన, పోస్టర్ తయారీ, ప్రకృత్య పోటీలు, కవిత్వం, ఇన్నోవేషన్ మొదలగు అంశాలలో ప్రదర్శనలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆర్. ఉదయ్ కుమార్, న్యాయ



నిర్ణేతలు విచ్చేసిన జాన్, మాలతీ నాయుడు , ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ లెక్చరర్లు కే. రవికుమార్, ఐ. కిరణ్ కుమార్, కే. మధు, బి. శ్రీనివాస్, జి. వీరన్న, యువజన సంఘాల సమితి అధ్యక్షులు ఉమాశంకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మామిడి మొక్కలు నాటిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం

-అశ్వరావుపేట ను సందర్శించిన మానిటరింగ్ ఆఫీసర్

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 11, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గంలో మండల కేంద్రమైన అశ్వరావుపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ0, సందర్శించిన డి సి ఓ భద్రాద్రి కొత్తగూడెం వారు సంఘ ఆవరణ నందు



మామిడి మొక్కలు నాటడం జరిగింది, ఈ కార్యక్రమంలో , అసిస్టెంట్ రిజిస్ట్రార్ మరియు మానిటరింగ్ ఆఫీసర్ రాజశేఖర రెడ్డి , డి సి సి బి మేనేజర్ అనూష , సీనియర్ ఇన్స్పెక్టర్ సోమయ్య మరియు సంఘ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనారు.

# బోధన్ లో న్యాయ సేవా సంస్థ దినోత్సవం

తెలంగాణ పత్రిక బోధన్. నవంబర్ 11.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ ఇందూర్ మోడల్ హైస్కూల్లో న్యాయ సేవ సమస్త దినోత్సవం సందర్భంగా. న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బోధన్ మొదటి శ్రేణి సాయి శివ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ మైనర్ బాలులకు బాలికలకు లైసెన్సులు లేకుండా వాహనాలు నడపకూడదు అని. ఫోక్సా చట్టంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. గురువులను గౌరవించడం విద్యార్థి లక్షణమని ప్రతి




విద్యార్థిలో ప్రత్యేక నైపుణ్యత ఉండాలని మార్కులు మాత్రమే ముఖ్యం కాదని సమాజంపై అవగాహనతో ముందుకు సాగాలని ప్రధాన కోడల వద్ద బిక్షాటన చేసే వారిని సమాచార కేంద్రాలకు తరలించాలని ఇది సమాజసేవ అవుతుంది ఈ కార్యక్రమానికి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్. జి శ్యామ్ రావు డాక్టర్. పి. సమ్మయ్య. బొగ్గుల రవీందర్ న్యాయ సేవ సంస్థ సభ్యులు. సిహెచ్ హనుమంతరావు. కళ్యాణి. అజయ్ కుమార్ బోధన్ టౌన్ ఎస్సై భాస్కరాచారి ఇందూరు మోడల్ కరస్పాండెంట్ కోడలి కిషోర్ కుమార్ ప్రధానోపాధ్యాయులు రామారావు పి ఎల్ వి. పద్మ సింగ్. అధికారులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెయిన్‌బో మెడోస్ కాలనీలో ప్రభుత్వ భూములపై ఇండ్ల అవకతవకలు

- ఏడి సర్వేలో బహిర్గతం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 11 తెలంగాణ పత్రిక

పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ మండలం కిష్టారెడ్డిపేట్ గ్రామ పరిధిలో ఉన్న రెయిన్‌బో మెడోస్ కాలనీలో ప్రభుత్వ భూములపై కట్టిన ఇండ్ల అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల ఈ అక్రమాలపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో, కలెక్టర్ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా సర్వే శాఖ ఉన్నతాధికారులు ఏడి సర్వే నిర్వహించారు. సర్వేలో ప్రభుత్వం సర్వే నంబర్లు 198, 204, 208, 210లకు చెందిన భూములపై సుమారు 40కు పైగా ఇండ్లు అక్రమంగా నిర్మించి అమ్మినట్లు తేలింది. దెవలపర్లు ప్రజలకు ఇది హెచ్ఎండీఏ లేఅవుట్ అని చెప్పి మోసం చేసినట్లు బాధితులు వాపోయారు. చాలామంది తెలియక ఇండ్లు కొనుగోలు చేసి ఇప్పుడు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. భారతీయ జనతా పార్టీ



అమీన్పూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, "రెయిన్‌బో మెడోస్ దెవలపర్లు వెంకట నరసింహ, నాగేశ్వరరావు, ప్రసాద్ తక్షణం ముందుకు వచ్చి మోసపోయిన కొనుగోలుదారులకు న్యాయం చేయాలి. ప్రభుత్వం కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలి. లేకపోతే బీజేపీ ప్రజలతో కలిసి దెవలపర్లపై ఉద్యమం చేపట్టి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుంది," అని హెచ్చరించారు. కిష్టారెడ్డిపేట్ గ్రామ రైతులు కూడా భూములు



ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు వారికి ఇండ్లు ఇవ్వలేదని వాపోయారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి సహకారంతో రైతులకు అండగా ఉంటామని ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అంజిరెడ్డి, దొంతి అశోక్, దొంతి దాసు, దొంతి శివ, దొంతి వెంకట్, కాలనీ అధ్యక్షుడు జీవన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వేణు, జనరల్ సెక్రటరీ జె.పీ., జాయింట్ సెక్రటరీ శ్రీధర్, ట్రెజరర్ రామకృష్ణ, దెవలపర్ వెంకట నరసింహతో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యక్తి పై దాడి చేసిన ఇద్దరు తాగు బోతులను అరెస్టు పోలీసులు...

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 11:

మద్యం మత్తులో ఓ వ్యక్తి పై దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను బోయిన్ పల్లి పోలీసులు అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.ఈనెల 5న రాత్రి 10 గంటల సమయంలో సికింద్రాబాద్ తాడ్బండ్ కు చెందిన ఆర్.జీ.విక్రమ్(45) బోయిన్ పల్లి సత్యా వైన్స్ సమీపంలో ఎవరి కోసమో వేచి ఉన్నాడు.అదే సమయంలో అక్కడకు తాగిన మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అతని వద్దకు వచ్చి గొడవకు దిగారు. వారి మధ్య మాటామాటా పెరిగి ఈ ఇద్దరు విక్రమ్ పై దాడికి పాల్పడ్డాడు.దీంతో బాధితుడు బోయిన్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టిన పోలీసులు దాడికి పాల్పడిన ఇద్దరు బోయిన్ పల్లి బాపూజీ నగర్ కు చెందిన ప్రైవేటు ఉద్యోగులు ఈ. నందకుమార్(21), ఏ.క్రాంతి(23)గా గుర్తించారు.వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా 14వ స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలతో వారికి మూడు రోజుల జైలుశిక్ష విధించారని పోలీసులు తెలిపారు. కాగా మద్యం మత్తులో బహిరంగంగా ఇబ్బంది పెట్టే లేదా హింసాత్మక ప్రవర్తనకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరారు.ఇటువంటి సంఘటనలను వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని బోయిన్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ సూచించారు..

# బి.ఎస్.పి సీనియర్ నాయకులు వద్దిగల్ల బాబును పరామర్శించిన రాష్ట అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్



రంగారెడ్డి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక ):-

శస్త్ర చికిత్స చేసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు వద్దిగల్ల బాబు ని పరామర్శించడానికి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు లోని వారి స్వగృహానికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ వచ్చి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.ఆయన వెంట పార్టీ నాయకులు గుండెల ధర్మేంధర్,గ్యార జగన్,పల్లాటి రాములు,దొడ్డి శ్రీనివాస్,కంబాల పల్లి శాంత,వంగాల కృష్ణ ప్రసాద్,మున్సిపాలిటీ నాయకులు పట్నం రమేష్ కురుమ,లపంగి రాజు,రంజిత్ కుమార్,రవి కుమార్,శీలం అంగద్ కుమార్,భూతం రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ 101 వరి వంగడంపై రైతులలో విశేష ఆసక్తి




వెల్గటూర్,నవంబర్.11.తెలంగాణ పత్రిక.

వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో ఇండస్ వ్యాలీ ఆగ్రో సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఇండస్ 101 వరి వంగడంపై ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ పాల్గొని, రైతులకు ఇండస్ 101 వంగడపు విశేషాలను వివరించారు.గ్రామానికి చెందిన రైతులు జక్కుల అంజయ్య మరియు ముచర్ల రవి వారి వ్యవసాయ క్షేత్రంలో ఈ ప్రదర్శన జరిగింది.ఇండస్ 101 వంగడం అధిక దిగుబడులు ఇచ్చే లక్షణాలతో పాటు చీడపీడలకు తట్టుకునే శక్తి కలిగి ఉందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.ఇండస్ వ్యాలీ వారి 101 వంగడం ద్వారా రైతులు మంచి ఫలితాలు సాధించవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డీలర్ కృష్ణ సాయి వెల్గటూర్ వినయ్ పాల్గొన్నారు. గ్రామంలోని భారీ సంఖ్యలో రైతులు హాజరై ప్రదర్శనను వీక్షించారు.

# జమ్మికుంట మైనారిటీ స్కూల్లో ఘనంగా మైనారిటీ వెల్ఫేర్ డే కార్యక్రమం..




హుజురాబాద్ నవంబర్ 11 (తెలంగాణ పత్రిక)

మైనారిటీ వెల్ఫేర్ డే నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా జమ్మికుంట కు చెందిన తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ 1 పాఠశాలలో మంగళవారం రోజున మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, జన్మదినం రోజును పురస్కరించుకొని నవంబర్ 11న నేషనల్ ఎడ్యుకేషనల్ డే ను ఘనంగా ప్రిన్సిపల్ నాధియా ఫర్నాజ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య కళలతో ఆటపాటలతో పలువురిని ఆలకించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో జిల్లా మరియు రాష్ట్రంలో పథకాలు సాధించిన విద్యార్థులకు విద్యలో మండల టాపర్లకు జిల్లా టాపర్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మైనారిటీ నాయకులు, జమ్మికుంట ఖురేషి మజీద్ అధ్యక్షులు ఎండి జాకీర్, ముఫ్తి మాసూం సహాబ్, ఎండి చాంద్, జయభారతి స్కూల్ కరస్పాండెంట్ ప్రతాప్ రెడ్డి,లతోపాటు ఉపాధ్యాయురాల్లు విద్యార్థుల తల్లిదండ్రులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

-గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల వి6 రిపోర్టర్ యాకూబ్ పాషా కుమారుడు సోహెల్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి గృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢసానుభూతి తెలియజేసిన గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టా వెంకన్న. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ లు. వారితో పాటుగా గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చాంద్ పాషా, కుంచపు సాంబయ్య, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లేపు నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు షాజహాన్, చప్పట్ల రాము, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 16న కొత్తగూడెంలో మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

-కొత్తగూడెం నియోజికవర్గ శాసనసభసభ్యులు, శ్రీ కూనంనేని సాంబశివరావు సారధ్యంలో

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 11 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారి సౌజన్యంతో,నవంబర్ 16న, కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ నందు మెగా జాబ్ మేళా,65కు పైగా ప్రముఖ కంపెనీలతో, నిరుద్యోగుల కోసం మెగా జాబ్ మేళా, నిరుద్యోగ యువతి యువకులంతా ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. తక్షణమే కింద ఉన్న చిత్రంలోని క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోండి.

